శ్రీ

ఆంధ్రసాహిత్యపరిషత్పత్రిక

Journal of the Telugu Academy

సంవత్సరమునకు చందా మూఁడు రూపాయలు



దేశభాషలందుఁ దెలుఁగు లెస్స.

సంపుటము	విలంబి	సంచిక
౪౮	చైత్రాషాఢ శ్రావణ భాద్రపదములు	౧-౩

విషయసూచిక

శారదాస్తుతిః

"శ్రీ శివచరణము"

శారదాయాః పదం నిత్యం, హృదయే విమలే సదా
కృత్వా తాం సదయాం దేవీం, భూయో భూయో నమామ్యహమ్.

యా దేవీ భువనత్రయైకజననీ
నిర్వాణసంధాయినీ
యా మాతా నతతాశ్రితాళిసదయా
పుష్ణాతి తాన్ సర్వదా
యా వాణీ విబుధైః బుద్ధికుహరే
సంభాసమానా భృశమ్
సా ఒస్మాన్నవతు విశుద్ధతత్వశుభగా
శ్రీశారదా పార్వతీ.

ధ్యాయన్తః పదపంకజం తవ శివే!
జ్యోతిర్మయం నిర్మలమ్
నిత్యానందదమోక్షదం పరశివే!
సచ్చిన్మయం జ్ఞానదమ్
సత్సారస్వతమార్గదర్శనచణం
వేదాంతవేద్యం సదా
ధన్యాస్తే మృతిజన్మదుఃఖరహితాః
శ్రీశారదే! భారతి!

బాలార్కద్యుతిభాసమానరుచిభి
స్సందీప్యమానాం స్వయమ్
సద్భక్తాళిమునీంద్రదివ్యహృదయే
ధ్యానైకగమ్యాం భృశమ్

కర్పూరాదిసమస్తవస్తుధవళం
వర్ణం పరం బిభ్రతీమ్
బ్రహ్మేశాసనురాదిభి ర్మునివరై
స్సంసేవ్యమానాం భజే.

భజత మనసి యూయం శారదాపాదపద్మమ్
అఖిల మమలతత్త్వం యోగినా మప్యగమ్యమ్
నిఖిలవిబుధచిత్తే విద్యుదాభం నిరస్తమ్
విశమయతు భవాగ్నిం భారతీ తత్త్వవృష్ట్యా.

సంసారార్ణవమగ్నదీనజనతా
పాపౌఘవిధ్వంసినీం
దారిద్ర్యాదిసమస్తదుఃఖనిచయై
స్సంతప్యమానాన్ జనాన్
తత్పాదాశ్రితభక్తిసేవనబలాత్
సంరక్షయన్తీం భృశమ్
తాం దేవీం గిరిజాం రమాం భగవతీం
శ్రీశారదాం సంభజే.

సా వాణీ వశగా ఽస్తి మే పరగురో
స్సంసేవయా సన్తతమ్
కిం నో సిద్ధ్యతి సర్వలోకజననీం
సర్వేశ్వరీం ధ్యాయతామ్
హే! మర్త్యా! స్సతతం వదామి బహుధా
యత్సౌఖ్యదం చాస్తి వః
తాం వాణీం నితరాం భజన్తు విబుధా
స్సచ్ఛ్రేయసే భూయసే.

గీర్వాణదేవీపదపద్మయుగ్మే సమర్పితా ఽద్యాస్తుతిరత్నమాలా
సంత స్స్వకంఠే హృదయే చ కృత్వా శ్రీశారదానుగ్రహ తత్త్వభాజః

శృంగారశాకుంతల విమర్శనము

"గాండీవి"

శ్రీనాథయుగమునందలి సుప్రసిద్ధకవులలోఁ బిల్లలమఱ్ఱి పినవీరభద్రుఁ డొకఁడు. ఇతనికృతులలో శృంగారశాకుంతల జైమినిభారతములు నేఁ డుపలబ్ధములు. జైమినిభారతప్రసంగము శాకుంతలమున లేమిం జేసి యది తదనంతరప్రబంధమే యని నిర్ణయింపనగును. శృంగారశాకుంతలనిర్మాణవిధాన మీక్రిందియవతారికలోనిపద్యమువలనవిస్పష్టమగుచున్నది.

గీ॥ భారతప్రోక్తకథ మూలకారణముగఁ
గాళిదాసుని నాటకక్రమము గొంత
తావకోక్తికి నభినవశ్రీ వహింపఁ
గూర్పఁ గృతి సేయు నాకు శాకుంతలంబు.

ఈకృతిపతియభీష్ట మెట్లు నెరవేర్పఁబడినదో సంక్షేపముగా వివరించుట ప్రథమకర్తవ్యము.

1. అభిజ్ఞానశాకుంతలకథానుసరణాదికము.

లతాతరుసేచనావసరమున దుష్యంతుఁడు తుమ్మెదనెపముతో నాశ్రమమునఁ బ్రవేశించుట, కణ్వుఁడు సోమతీర్థ మేఁగుట, యనసూయాప్రియంవదల సంఘటనానైపుణి, యంగుళీయకప్రదానము, దుర్వాసశ్శాపము మున్నగు రసపాకరమణీయవిషయములు కాళిదాసుని శాకుంతలమునుండి పినవీరన గ్రహించినాఁడు.

కొన్నికథపట్టుల ననుసరించుటలోఁ గొలఁదిమార్పులు మొదలగునవి సైతము లేకపోలేదు. దుష్యంతుఁడు కురంగముపై బాణము ప్రయోగింపఁబోఁగా వైఖానసుఁ డనుముని "రాజన్! ఆశ్రమమృగోఽయం న హన్తవ్యో న హన్తవ్యః" అని యిర్వురుశిష్యులతోఁ బ్రవే

శించి వారింపఁగా, రాజు బాణము ప్రతిసంహృతి యొనర్చినట్లు కాళిదాసు సందర్భపఱుపఁగా స్థలవిశేషముచేఁ గరుణ జనించి దుష్యంతుఁడు సారంగమును సమయింపఁడయ్యె నని పినవీరన రచించినాఁడు. అభిజ్ఞానశాకుంతలమునందువలె శకుంతలాదుష్యంతుల సమాగమమునకు రెండుసార్లు విఘ్నములు వాటిల్లినట్లు చెప్పినను గారణములుమాత్రము వేఱుగా నున్నవి. యజ్ఞరక్షణావశ్యకత కణ్వుఁడు లేకపోవుటచేత నేర్పడె నని "కణ్వస్య మహర్షే రసాన్నిధ్యాత్" అని కాళిదాసు చెప్పించినసమర్థనమును, బుత్రసహిత యైనశకుంతలను రాజసన్నిధిని బ్రవేశపెట్టుపినవీరన యుపేక్షించుట శోచనీయము. రాజు విదూషకునితోఁ దనప్రేమభంగులు వర్ణించి చెప్పిన ట్లభిజ్ఞానశాకుంతలమునందు వలెనే యున్నను "పరిహాసవిజల్పితం సఖే! పరమార్థేన న గృహ్యతాం వచః" అని దుష్యంతుఁడు విదూషకునితో నన్న ట్లున్నయభిజ్ఞానశాకుంతలసమర్థనము పినవీరన పరిత్యజించినాఁడు. విదూషకుఁ డంత దీర్ఘవ్యవధిలో శకుంతలావృత్తాంతము రాజుతో ననకుండుట యస్వాభావిక మనువిషయము శృంగారశాకుంతలమున దుర్వార మగుచున్నది.

విప్రలంభాత్మక మైనయభిజ్ఞానశాకుంతలమునందలి యుత్తరకథాభాగమును బినవీరన యనుసరింపలేదు. ఈయుత్తరకథలోఁ గాళిదాసు కేవలసౌందర్యమోహాబద్ధ మగుశకుంతలాదుష్యంతులకామ మనుతాపరూపతపోబలక్షాళిత మై పవిత్రదాంపత్యముగా రూపొందినవిధమును జిత్రించినాఁడు. ఈమహత్త్వము శృంగారశాకుంతలమున లుప్త మైనది.

2. భారతానుసరణము.

శకుంతలాదుష్యంతుల సమాగమవృత్తాంతమును గణ్వుఁడు తన దివ్యదృష్టిచే నెఱుంగుట, పుత్రసహిత యై శకుంతల రాజసన్నిధి

కేఁగుట భారతానుసరణములు. శకుంతలాదుష్యంతుల సమాగమ వృత్తాంతము నెఱింగిన పిమ్మటఁ గణ్వుఁడు శకుంతలతో మాటాడిన పద్ధతి యనుచితముగా నున్నది. (4-14)

భారతము ననుసరించి పినవీరన యాకాశవాణీసాక్ష్యమును సందర్భపఱచినాఁడు. అంగుళీయకదర్శనమాత్రమున దుష్యంతునిశాపము పరాస్తమగు నని యెఱిఁగినయనసూయాప్రియంవద లుంగరమును వెంటనే చూపింపక యాకాశవాణీసాక్ష్యమును వారే కోరి తెప్పించుట యాపై నంగుళీయకమును రాజుపైఁ బడవేయుట, కేవల మనావశ్యకములు ననుచితములు ననక తీరదు. కాని యిట నొకవిషయము విచారణీయము. లోకపరోక్షమున జరిగినశకుంతలావివాహమును బౌరసమక్షమున సిద్ధమాల మొనర్చి తద్ద్వారమున భరతుని యౌవరాజ్యాభిషేకార్హత స్థాపించుటకై భారతానుసారముగాఁ బినవీరన యాకాశవాణీసాక్ష్యమును బ్రవేశపెట్టినట్లు తోఁచుచున్నది. అంతేకుఁ బూర్వమంతఃపురాంతికమున నేకాంతసౌధమున నున్నదుష్యంతుఁడు (4-100వ) గగనవాణీసాక్ష్యావసరమున నమాత్యులు, బంధువులు, మిత్త్రులు, పౌరులు నున్నసభామధ్యమున నున్నట్లు (4-125, 126, 130, 133 వ) పినవీరన సందర్భపఱచుటంబట్టి యీనిగూఢాశయమే యతనికిఁ గలదని స్పష్టమగుచున్నది. ఉంగరమును దొలుతఁ జూపించినచో జ్ఞాపకము వచ్చియుఁ దా నెఱుఁగ నని పినవీరనదుష్యంతుఁడు భారతదుష్యంతుని మార్గమునే పట్టవలసియుండును గాని యంతకంటె ధారాళముగాఁ దనవివాహవృత్తాంతము నంగీకరించి పౌరామోదము బడయఁగలశక్తియుక్తులు లే వని తలంపనగును. కావున నంగుళీయక ముండియుఁ బినవీరన యగతికముగా నెట్లో యాకాశవాణీసాక్ష్యమును సందర్భపఱిచె నని సమాధానపడవలసి యున్నది.

మొత్తముపై శృంగారశాకుంతలకథావికాసము నాటకానుకారి

యనియుఁ గథాపరిణామము భారతానుసారి యనియు వ్యపదేశింప వచ్చును.

3. స్వకపోలకల్పనములు.

హస్తినాపురవర్ణనము, నాఖేటఖేలనము, రాత్రిసంహారనము మున్నగునవి స్వకపోలకల్పితములు.

పురవర్ణనలో "అమరావతియుతుం బోలె శతమఖపవిత్రాయమానంబును, నలకాపురంబునుం బోలె బుణ్యజనాకీర్ణంబును" ఇత్యాది వచనభాగము కలదు. కవిత్రియమువారును నాచనసోమనాథశ్రీనాథాదులును నిట్టిశ్లేషలు వాడియున్నారు. కాదంబరి ప్రీతికిఁ బుట్టినిల్లు. ఇట్టి శ్లేషలు మేడిపండ్లవంటివని యాధునిక విమర్శకుల యభిప్రాయము.

పినవీరన వేటవర్ణనమునకు నుత్తరహరివంశములోని మృగయావర్ణనమే మార్గదర్శక మనియుఁ, బినవీరనవేటవర్ణనమే పసుచరిత్రకాధార మయ్యె ననియు నిర్ణయింపనొప్పును. వేట కేఁగునప్పుడు విదూషకునిచే "పంబిపెండ్లికి నగుశకునంబు లయ్యె" (1-132) నని యనిపించుట భావిసూచకమై యింపు నింపుచున్నది. "గవయ వరాహదంతి రురు కాసరపంక్తులఁ గూల నేయుచున్" (2-16) అను సీసపద్యపాదమునందు గవయవరాహదంతులపిమ్మట 'రురు' శబ్దమును జేర్చుట చింత్యము.

భారతమున శకుంతలాజన్మవృత్తాంతము శకుంతలచే దుష్యంతునకుఁ జెప్పించుటలో ననౌచిత్య మేర్పడినది.

శ్లో. అభివాద్య తతః సా తం ప్రాక్రీడ దృషిసన్నిధౌ
అపోవాహ చ వాసోఽస్యా మారుతః శశిసన్నిభమ్ (1-66-3)

శ్లో. సాగచ్ఛ త్త్వరితా భూమిం వాస స్తదవలిజ్ఞతే
ఉత్స్మయన్తీవ సంప్రీడం మారుతం వరవర్ణినీ (1-66-4)

శ్లో॥ గృధ్రాం వాససి సంభ్రాన్తాం మేనకాం మునిసత్తమః
అపశ్యద్వివసనాం తాం తు రూపౌదార్యవతీం తదా. (1-66)

పై యనౌచిత్యము నన్నయ భారతభాగమునందును బరిహరింపఁ బడలేదు. (ఆది 4-42) అభిజ్ఞానశాకుంతలమున నీవృత్తాంత మనసూయచే సతిమృదువుగాఁ జెప్పింపఁబడినది. "తతో వసన్తోదారసమయే తస్యా ఉన్మాదయిత్రీకం రూపం ప్రేక్ష్య" అని యనసూయ యుక్తిలో లజ్జచే విరమించుట "పరస్తా దవగమ్యత ఏవ సర్వథా అప్సరస్సంభవైషా" అని దుష్యంతుఁ డనుట యెంత యౌచితీమంతమో వేఱ చెప్పనేల?

పినవీరన భారతమును నభిజ్ఞానశాకుంతలమును ననుసరింపక యీ కథ నొకవటునిచే విస్తారముగాఁ జెప్పించెను. ఇది శిరోవేదనము బాపుటకు శిరశ్ఛేదనము చేసిన ట్లున్నది.

4. ఆంధ్రీకరణవిధానము.

అభిజ్ఞానశాకుంతలమునందలి శ్లోకములతోపాటు కుమారసంభవాదులలోని శ్లోకములను గూడఁ బినవీరన యెడనెడ నాంధ్రీకరించినాఁడు. యుగకర్త యగుశ్రీనాథుని స్వతంత్రాస్వతంత్రానువాదపద్ధతియే పినవీరనచే ననుసరింపబడినది.

గ్రీవాభంగాభిరామం ముహు రనుపతతి స్యందనే బద్ధదృష్టిః
పశ్చార్ధేన ప్రవిష్టః శరపతనభయా ద్భూయసా పూర్వకాయమ్
దర్భై రర్ధావలీఢైః శ్రమవివృతముఖభ్రంశిభిః కీర్ణవర్త్మా
పశ్యోదగ్రప్లుతత్వా ద్వియతి బహుతరం స్తోక ముర్వ్యాం
ప్రయాతి (1-7)

చ. విలు గొని వెంటవెంటఁ బృథివీపతి రా శరపాతభీతిఁ బా
మలఁగి మలంగి కన్గొనుచు మార్గముకేఁగిపకు నడ్డగించుచుఁ
నిలుచుచుఁ గొంతగొంత గమనించుచు నర్ధము మేసి మేసి ద
ర్భలు వివృతాన్యపార్శ్వముల రాలఁగ మింటికిఁ జౌకళించుచున్
(2-19)

ఈరీతి నాంధ్రీకరణము హృద్యముగ నున్నను గొన్ని లోపములుసైతము లేకపోలేదు. అట్టివానిని దిఙ్మాత్రముగా నిటఁ జూపుచున్నాఁడను.

శ్లో. సీవారాః శుకగర్భకోటరముఖభ్రష్టా స్తరూణా మధః
ప్రస్నిగ్ధాః క్వచి దిఙ్గునీఫలభిదః సూచ్యన్త ఏవోపలాః
విశ్వాసోపగమా దభిన్నగతయః శబ్దం సహన్తే మృగా
స్తోయాధారపథా శ్చ వల్కలశిఖానిష్యన్ద రేఖాఙ్కితాః.
(1-14)

సీ. శుకగర్భకోటరచ్యుతములై నివ్వరి
ప్రాల్క్రిందఁ జెదరిన పాదపములు
గీ॥ కలిగి, యన్యోన్యమైత్రి నక్కడఁ జరించు
పులులకూనలు జింకపిల్లలు మృగేంద్ర
పోతకంబులు నాలక్రేపులును గదుపు
గట్టికొని కూడి యాడ నక్కజముఁ జెంది. (2-48)

శ్లోకమును సీసములో నాంధ్రీకరించుటలో నెత్తుగీతి పూరింపవలసివచ్చినది. నూతనభావకల్పనము చేయఁజాలక యేతత్పూర్వము భారతానుయాయియై రచించిన పద్యమునందలి భావమునే యిట మరలఁ జెప్పినాఁడు(2-45) ఈఎత్తుగీతిపద్యపూరణమునందలి కక్కుఱితికి నిదర్శనము

శ్లో. శాంత మిద మాశ్రమపదం స్ఫురతి చ బాహుః కుతః
ఫల మిహాస్య
అథవా భవితవ్యానాం ద్వారాణి భవన్తి సర్వత్ర (1-16)

ఈశ్లోకాంధ్రీకరణమున "తపోవన మిచ్చట దీనికిఁ ఫలం బౌనర మనోజ్ఞమూర్తి యగునతివలిఁ గౌఁగిలిఁ జేర్పఁగావలెన్" (2-50) అని భుజ మదరుటకుఁ జెప్పఁబడినఫల మనుచితముగా నున్నది. భుజస్ఫురణము కేవలకాంతాపరిరంభమాత్రఫలకమా? ఏమి నిర్ణయము.

అస్మాన్ సాధు విచింత్య సంయమధనా నుచ్చైః కులం చాత్మన
స్త్వయ్యస్యాః కథమ ప్యబాన్ధవకృతా స్నేహప్రవృత్తించ తామ్
సామాన్యప్రతిపత్తిపూర్వక మిదం దారేషు దృశ్యా త్వయా
భాగ్యాయత్త మతః పరం న ఖలు తద్వాచ్యం వధూబంధుభిః (1-17)

సీ॥ మహనీయసంయమంబ మహాధనంబుగా
మతియించి వర్తించుమమ్ముఁ దలఁచి

గీ॥ మిక్కిలిగ మన్ననయుఁ జేసి మెలఁగవలదు
తక్కువయుఁ జేయవలవ దంతఃపురంబు
సతులలోపల సరియుగా సరవితోడ
నీశకుంతల భూకాంత! యేలు మనియె॥ (4-112)

ఇచ్చట నుదాహృతములు కానిసీసపాదములు మూఁడు స్వతం
త్రములు. శ్లోకభావములు పరిత్యక్తములు. "భాగ్యాయత్త మతఃపరం
న ఖలు తద్వాచ్యం వధూబంధుభిః" అనుప్రాణభూత మగుశ్లోకపాద
ముపేక్షింపఁబడినది. మూలమునందలి రమణీయత యీ పరిత్యాగ
ముతోఁ బూర్తిగా విధ్వస్తమైనదని చెప్పవచ్చును.

కుమారసంభవ, విక్రమోర్వశీయరఘువంశనైషధముల నుండి
యనువదింపఁబడినపద్యములు వసుచరిత్రవిమర్శనమున నుదాహరింపఁ
బడినవి. (1-91; 2-101; 2-186; 4-60) అందు లేనిదిమాత్ర మొకటి
యిటఁ జూపుదును.

శ్లో॥ యం సర్వశైలాః పరికల్ప్య వత్సం
మేరౌ స్థితే దోగ్ధరి దోహదక్షే
భాస్వన్తి రత్నాని మహౌషధీశ్చ
పృథూపదిష్టాం దుదుహు ర్ధరిత్రీమ్. (కుమార 1-2

గీ॥ భూధరములెల్లఁ దను వత్సములుగ నొనర్పఁ
బృథునృపాలోపదిష్టమై ప్రియము మీఱ
నఖిలరత్నౌషధులను జన్నవిసి పిదికె
నమరశైలంబు దోగ్ధగా నవనిసురభి. (2-103)

'చన్నవిసి పిదికె'ననుదానిని బినవీరన "అఖిలధేనువులుఁ జన్నవిసి పిదికె"నని జైమినిభారతమునఁ గూడఁ బ్రయోగించినాడు.

(జైమిని 6-9)

5. పినవీరభద్రుని శైవభక్తి.

పినవీరన శాకుంతలజైమినిభారతములందుఁ బ్రథమమున విష్ణుస్తుతిని జేసి తదనంతరము శివుని బ్రహ్మను వినాయకుని వరుసగా స్తుతించినాఁడు. ఈక్రమము శ్రీనాథునిశృంగారనైషధక్రమమునకు సరిపోవుచున్నది. శ్రీనాథునికివలెనే పినవీరనకును "తథాపి భక్తి స్తరుణేందుశేఖరే" అన్నట్లు శివభక్తియే యధికము. సోమతీర్థమునఁ గణ్వునిచే నెనిమిదిపద్యములలో నీశ్వరస్తుతి చేయించుట (4-3-10 ప) విదూషకుఁడు రాజుతో వినాయకుని గొల్వ మఱచితి మనుట (2-9) కణ్వుని సందేశము వినఁగానే దుష్యంతుఁడు "తొలుత హర హర హరయంచుఁ బలికి పలికి" పిమ్మట సంభాషించుట (4-113) వీనిఁ గవియీశ్వరభక్తిని సూచించుచున్నది. జైమినిభారతమునందలి "అంటితి నమశ్శివాయ పాపాత్మురాలి" (4-71) ననునది యమబాలకమేని నదియును నీతనిశివభక్తికి నిదర్శన మగును. ఇట్టిపట్టులందు నీమమున నెల్లున్నను నామమున వైష్ణవుఁడైనచో విష్వక్సేనపూజ చేయించుటయు, దుష్యంతునిచే నారాయణస్మరణము చేయించుటయు జరిగియుండెడిది.

ఆకాశవాణిసాక్ష్యానంతరము దుష్యంతుఁడు "కర్మమాహేశ్వరాగ్రిం బెక్కి పఠీనను, గెడయునే యమ్మహాకిల్బిషంబు" అని వాపోవుట పినవీరనశైవభక్తికిఁ బ్రబలాధారము కానోవును. కర్మమాహేశ్వర మను

నది శ్రీశైలముపైఁ గలకొండకొమ్ము. అక్కడనుండి నేల కుఱికి ప్రాణత్యాగముచేసినచోఁ గిల్బిషములు నశించి పుణ్యలోకము ప్రాప్తించు నని శైవులవిశ్వాసము.

"ఆకర్మారి నడుమను నవఘనుల ధవపరిత్యక్తమానసుల"

"కర్మారీశ్వరమున నడుమనుపుణ్యులఁజూచి యొగి నుతింపుచును"

"పడియెడు దేహంబుఁ బడిన దేహంబు
నడిమి దేహంబు లెన్నంగఁ బెక్కడు
చుండె నద్దినముల నడుగక యునిన
వెండి తీర్థాదుల వివరింపఁ దరమె ?"

(పండితా. పర్వత 411-412 పు.)

ఈపండితారాధ్యచరిత్రమందలి కర్మహారేశ్వరాగ్రమే పినవీరనచే నుద్దేశింపఁబడినది. సందర్భవశమునఁ దిక్కనాదులను గూర్చి కొలఁదిగా వ్రాయఁబడుచున్నది. శాంతిపర్వములో వ్యాసభారతమున"మరుప్రపాతం పతేయం" (శాంతి 34-16) అని యుండఁగాఁ దిక్కన "కనుమారి యుఱుకంగ" అని తెలిఁగించినాఁడు. (శాంతి 1-307)

శ్లో॥ యువాం విహాయ దూస్యే వా పతేయం వా శిలాతలమ్
పిబేయం వా విషం ఘోరం పతేయం వా మహార్ణవే.

(హరి 108-18.)

ఈహరివంశశ్లోకమునందలి"పతేయం వా శిలాతలమ్"అనుదానిని నాచనసోమనాథుఁడు "కనుమ్రాఁ బడఁ బోనంగు" అని తిక్కనరీతినే యాంధ్రీకరించినాఁడు. 'కర్మారి'యే తెలుఁగునఁ గనుమారి యైన దని శ్రీవేటూరి ప్రభాకరశాస్త్రిగారు 'కనుమారి'చర్చలో వ్రాసియున్నారు. (తెలుఁగుమెఱుఁగులు) ఈసందర్భమునుబట్టి తిక్కనసోమనలభక్తి శైవ

మునైవు మొగ్గు చూపుచున్నదా? యని యాలోచింపవలసియున్నది. ఇది వీరశైవప్రభావము వారిపైఁ గలదనుటకు సాధకము కావచ్చును. "సహృదయాః ప్రమాణమ్."

గౌరన హరిశ్చంద్రోపాఖ్యానమునఁ గాలకౌశికునకు "దళమైన పట్టెవర్ధనములు (వ్రేళ్ళ నునిచినదర్భలు నుదుటిపై బొరుసు" అని పట్టె వర్ధనములు బెట్టుట శైవభక్తివలననే యని చెప్పవచ్చును. తెనాలి రామకృష్ణుఁడు "మొత్తో యునంగ లింగంబుఁ గట్టు జంగ మన నంగ నలఁ గూర్పఁజనదు కాక" అని యయుతునిచే ననిపించుట యతనినడు మంత్రివువైష్ణవప్రభావము కావచ్చును.

పినవీరన భారతీతీర్థయతిసార్వభౌముని శిష్యుఁడనుటకు గ్రంథస్థ నిదర్శనములు కలవు. (శృ. శా. 1-8,22. జైమిని, శృ. శా. ఆశ్వా సాంతగద్యములు.) ఇతనిభక్తి శైవముదిక్కుననే మ్ములఁ జూపుచున్న దని నిర్ణయింపఁదగును.

6. అనుసృతులు.

ఆశ్రమమున జంతువు లన్యోన్యవైరము లుడిగి యుండె నను నన్నయగారిపద్యము (ఆది 4-22) ననుసరించి పినవీరన యొకపద్యమును (శృ. శా. 2-45) రచించినాఁడు. కాని జంతువులయన్యోన్యస్నేహమును సూచించు నట్లున్న నన్నయపద్యపాదసంవిధానము శాకుంతలపద్య మున లేదు. శాకుంతలమునందలి 2-37, 4-72, 4-146 పద్యములు నన్నయపద్యముల కనుకరణములుగాఁ జూపట్టుచున్నవి. (ఆది 1-100, 3-169, 4-89) 'అపూరుండు జఘన్యాత్మజుం డయ్యెను' (శృ. శా. 4-35.) అనునది "పూరుక జఘన్యాత్మజుక" (ఆది 3-149) అనుదాని కనుసరణమే యనవచ్చును. తిక్కనసోమయాజుల ననుసరించినపట్టు లును గలవు.

క. పెనుమి త్రాడి పల్లం బిడి
యునికిం డఁగ..........తమముపర్వ...'' (వి శా 2-32

క. పాటిగ మిఱుపల్లం బే
ర్పా టేమియు లేక కావఁబడె... (శృ. శా. 3-15

సీ. జడలు కంపలు వట్టి జరుగనీ కున్నచో
విడిపింప శిష్యుల వెదకువారు (ఉ. హ. 1-102

సీ. జడ లూడి యాహుళకై పడిఁ జిక్కుచీరుగా
నవనిపైఁ బడి పొరలాడువారు (శృ. శా. 3-106

యుఁగ కర్త యైనశ్రీనాథునిపరిభావము శృంగారశాకుంతలము
నామూలచూడముగాఁ గన్పట్టెడి.

సీ. కాలకంఠకఠోరకంఠహుంకారంబు
చెవులు సోకని నాఁటిచిత్తభవుఁడు (శృ. నై.1-35

సీ. గౌతమమునినాథుచేత నొప్పరిమేను
వికృతి నొందనినాఁడు వేల్పుతేఁడు (శృ. శా. 1-39

సీ. విరహిణీవధమహాదురితపంకకళంక
కలుషితాత్మకుఁ డైనఖలుఁడు వీఁడె (శృ. నై 2-12

సీ. తనరశ్మి నొల్లక తగువారిలో మను
తెమ్ములఁ జెఱచుపాతకుఁడు వీఁడె (శృ. శా. 3-181

(ఇట మాత్రము, "వారి తమ్ములు" అనునవి శ్లేషింపఁబడినవి.)

'ఇసుక చల్లిన రాలని' (కాశీ. 1-93

'ఇసుము జల్లించి చల్లిన రాలని' (శృ. శా. 2-13

గీ. కారణంబులు సద్బోధకములు గాఁగ (కాశీ. పీఠిక 1

గీ, కారణంబులు తగుబోధకములు గాఁగ (శృ. శా. 1-62

శ్రీనాథునిసమాసములను బిసవీరన యథాతథముగా గ్రహించి
టయుఁ గలదు.

సీ. బలవదభ్యున్నతప్రాకారపరివేష
గండూషితాజాండమండలంబు (భీమ. 1-4

సీ. పద్మరాగోపలప్రాకారరుచిజాల
గండూషితాజాండమండలంబు (శృ. శా. 1-6

పవనపేంఖోల్లసత్ప్రక్రియా
పనరోదంచితసారసౌరభరసవ్యాలోలరోలంబముల్
(హర. పీఠిక 22

మ. పవమానప్రేంఖణప్రక్రియా
పనరోదంచితసారసౌరభరసవ్యాలోలరోలంబముల్
(శృ. శా. 3-19

సదసత్సంశయగోచరోదరి (శృ. నై. 2-2

సదసత్సంశయగోచరోదరి (శృ. శా. 2-17

కుటిలకుండలిరాజకుండలుండు (భీమ. 2-2

కుటిలకుండలిరాజకుండలుండు (శృ. శా. 1-8

శ్రీనాథుని భావములనుసైతము పినవీరన కొన్నిచోట్ల గ్రహి
చినాఁడు.

గీ. ప్రబలమైన యంధకారంబు బలిసి యుండఁ
దారకంబులు కాంతి నెంతయును బెరసె
నీలిపుట్టంబుఁ బఱపి పై నిలిపినట్టి
వలుదముక్తాఫలముల తావళము లట్లు. (భీమ. 2-3

ఉ. నీలిపటంబుమీఁద విపణిన్ బచరించినముత్తియంబులం
బోలె వెలింగె నంతట నభోవలయంబునఁ దారకావళుల్.
(శృ. శా. 3-15

శృంగారశాకుంతలమునందలి కొన్ని సందర్భములు శ్రీనాథు
రచనానుస్మృతినే చాటుచున్నవి. నలుఁడు దమయంతికిఁ నేత్రవిషయ

భావంబు భజించునప్పుడు "జవనిక వాయుంగట్టిన బహురూపి తెఱంగున" (శృ. నై. 4-2)అని శ్రీనాథుఁడు స్వతంత్రముగా నిల్పినవాక్యము దుష్యంతుఁడు శకుంతలాదులకుఁ గన్పట్టునవసరమునఁ బినవీరన యథాతథముగా గ్రహించినాఁడు. ఇట్లే "చంద్రుండో, యుపేంద్రుడో, కంతుండో, జయంతుండో" (శృ. నై. 4-2) అను సమూహాత్మక వాక్యము ననుసరించి పినవీరన తనప్రబంధమున "జయంతుండో కంతుండో నలకూబరుండో" (శృ. శా.) అని నిల్పినాఁడు. "సంభ్రమంబును భయంబును లజ్జయు మానంబునం బెనఁగొనంగ" (శృ. నై. 4-2) అని నైషధమున నుండఁగా "అద్భుతంబును భయంబును మానంబునం బెనంగ" అని పినవీరనయు రచించినాఁడు. ("నైకరసాః" హర్ష నై. 8-7)

ఈయనుసరణప్రవాహమునఁ బడి పినవీరన యనౌచిత్యములకు లోనగుటయుఁ గలదు. కాశీఖండమున బృహస్పతి లోపాముద్రకుఁ బతివ్రతాధర్మములు చెప్పిన ట్లున్నభాగము శ్రీనాథుఁ డాంధ్రీకరించి యున్నాఁడు.

శ్లో. హారిద్రా కుంకుమం చైవ సిందూరం కజ్జలం తథా
కూర్పాసకం చ తాంబూలం మాంగళ్యాభరణం శుభమ్.
(4-24)

శ్లో. కేశసంస్కారకబరీకరకర్ణాదిభూషణమ్
భర్తురాయుష్య మిచ్ఛంతీ దూరయే న్న పతివ్రతా. (4-25)

ఇట్టిశ్లోకములయాంధ్రీకరణములు శ్రీనాథపినవీరనలలోఁ గలవు. (కాశీ. 2-73. శృ. శా. 4-78.) ఈసందర్భమునఁ బినవీరన శ్రీనాథుని కాశీఖండమునే కాక సంస్కృతకాశీఖండమును సైత మనుసరింప లోఁగి నట్లు తోఁచుచున్నది.

శ్లో. వ్రతోపవాసనియమం పతి ముల్లంఘ్య నాచరేత్
ఆయుష్యం హరతే భర్తు ర్మృతా నిరయ మృచ్ఛతి. (4-35)

"వ్రతములు దేవతార్చనలు కాంతుఁడు సమ్మతింపక చేసి యెంతేని కలుషము" (శృ. శా. 4-76) "కార్యార్థం ప్రోషితే క్వాపి సర్వమండనవర్జితా" (4-10) అనుదాని నాధారముగాఁ గొని "తెఱవకు వల్లభుండు పరదేశము వోయిన వన్నె మాని" (శృ. శా. 4-91) ఇత్యాదిపద్యము రచింపఁబడినది. ఇది శ్రీనాథునాంధ్రీకరణమున లేమిం జేసి సంస్కృతకాశీఖండమునుండి గ్రహింపఁబడినట్లు తెలియుచున్నది.

"హాస్యం పరగృహే యానం త్యజే త్ప్రోషితభర్తృకా" (కాశీఖండవ్యాఖ్యనుండి) అనుదానిని విలోకించి కాఁబోలు "హాస్యకథలందు గీతవాద్యములయందుఁ బ్రీతి నెఱపుట మగనాలికీతి కాదు." అని జీవద్భర్తృకల కెల్ల నిషేధము చెప్పినాఁడు.

పినవీరన యీసందర్భమున శకుంతలకుఁ జెప్పించినకొన్నినీతులు మహారాజ్ఞిగా వర్తింపఁబోవు శకుంతలయెడ ననావశ్యకములు ననుచితములు నై యున్నవి. సంస్కృతకాశీఖండము పురాణ మగుటచేఁ బతివ్రతాధర్మములు లోపాముద్రకుఁ జెప్పించినఘట్టము సహింపక తీరదు. ఆంధ్రీకరణ మగుటచే శ్రీనాథు నాక్షేపించుట సరికా దనవచ్చును. కాని పినవీరన మితిమీఱినయనుకరణపరత్వముచే నుచితానుచితములను గమనింపకపోవుట శోచనీయము.

శృంగారశాకుంతలపద్యములకు మనువసుచరిత్రలలోఁ గలయనుసృతులు వసుచరిత్రవిమర్శనమున విపులముగాఁ బ్రదర్శింపఁబడియుండుటచేఁ జర్వితచర్వణ మగునను తలంపున నిట నుదహరింపక వదలుచున్నాఁడను.

7. 'ఇసిఱింత' యతిస్థానగతము.

వా, ఱిసఁ గదియుంగఁ బట్టి యుసిఱింతలచూపులఁ దన్నుఁ
జూడఁగా (శృ. శా. 3-52)

నైషధమున శ్రీవేదము వారు (8-61) 'ఇనులింతలు'గా గ్రహించుట సరికాదు. కొండపల్లి వారిముద్రణమున 'ఇసిత్రింతల' యని సరిగానే యున్నది (1952 ముద్రణము.) 1916 లో ముద్రితమైన కాశీఖండమున "ఇసితింతిచూపులు (కాశీ 3-169) అని సముచితపాఠమే యుండఁగా 1953 లో నినూతనముద్రణమున "ఇరియింతిచూపుల" అని యుండుటకుఁ గారణము మృగ్యము. శ్రీనాథునిపదములను గ్రహించుస్వభావము గలపినవీరన "ఇసితింతలచూపుల"నని ప్రయోగించుటం బట్టి శ్రీనాథుఁడు వాడినది "ఇసితింతచూపుల"అనునదే యని నిశ్చయింపవచ్చును. "ఏతెంచితనంబుచేత నిసితింతలు నాఁజెలుఁ జిత్తమిచ్చుడున్" అను నాచనసోమునిపద్యమునందలి యతినిబద్ధస్థలఘటిత మగు "ఇసితింతలు" అను దానినే శ్రీనాథుఁడును గ్రహించి యుండవచ్చును. 'సాహిత్యసమితి'లో నీశబ్దముగూర్చి చర్చింపఁబడియున్నది.

8. ఛందోవిషయములు.

అతిస్వంగిపయిం బ్రియం బొదవి విశ్వామిత్రుఁ డీక్షించుచున్
(శృ. శా. 2-141)

అప్పకవితిమ్మకవులు ప్రమాదవశముననో యేమోవిశ్వామిత్ర శబ్దము నుభయయతులలోఁ జేర్చినారు. ఈపినవీరనప్రయోగప్రామాణ్యమున నీశబ్దమును నిపాతన్యాయమున నుభయయతులలోనిదిగా నంగీకరింపవలసియుండు నని తోఁచుచున్నది.

"త్రిణయనుని... అణిమాది" (శృ. శా. 4-6) త్రిణయనశబ్ద 'ణ'త్వమునుబండితు లంగీకరించుచున్నారు. 'త్రినయన' యనుటలోవి ప్రతిపత్తియే లేదు. (ఉ. హ. 6-231, కుమార 7-82) 'పట్టణ'శబ్దము 'ణ'త్వముతోఁబినవీరన ప్రాసలో వాడినాఁడు. (శృ. శా. 1-81) తిక్కన ప్రయోగాదులు (నిర్వ. 5-79) శ్రీవజ్ఝలవారిచేఁ జూపఁబడెను. (వ్యా. సం.) "పట్టన"అనుతవర్గపంచమాక్షరరూపమునుచరిత్రమునఁబ్రాసస్థలమువం

గలదు. (వసు. 1-76) శ్రీ తేవప్పెరుమాళ్ళయ్యగారి వ్యాఖ్యతోడి వసు చరిత్రమున 'ట'వర్గపంచమాక్షర ముండుట కేవలము ప్రామాదికము. "అణఁచునది దంభ ముజ్జగించునది యార్ష్య" (కాశీ 7-120) అనునది ముద్రణసంస్కర్తృప్రమాదకృతము. "అడఁచునది దంభముజ్జగించెడు నదీర్ష్య" అనురీతిని గల్గిపాఠ ముండియుండును.

శ్రీనాథయుగమునందలి కవులలో శబ్దపాటవమునకు యత్నించిన వారిలోఁ బినవీరన యొకఁడు. ఇది జైమినిభారతమున మంచి నైగనిగ్యము సంపాదించినది. పదునాఱవశతాబ్దపుఁ బ్రబంధములకు దోహద మొనర్చినవారిలో నితఁడొకఁ డనుటకు సందియము లేదు.

★

ఏకశిలానగరతపస్వి

శ్రీవడ్డాది సీతారామాంజనేయకవి

శ్రీకైవల్యపదంబె కోరినతపస్వీ! పోతనామాత్య! రా
మాకారాద్వయనిత్యసత్యపరిపూర్ణానందతత్త్వాత్మకా!
శ్రీకల్యాణగుణాన్వితాంధ్రకవితాసేవాసముత్పన్నహే
వాకా! విశ్వనుతాంధ్రభాగవతకావ్యశ్రీమహోద్దీపికా!

ఆ. వె. రామభృత్య! పోతనామాత్య! సహజపాం
డిత్య! కృషికనుత్యనియతకృత్య!
కృతకభవవిభువనకృతకృత్య! సత్యవ్ర
తైకనిత్య! నీకు నంజలింతు.

శా. కైతల్ గూర్చెదునన్నుఁ జేవసరుల్ గన్గొంచు హాస్యాలతో
నీతోఁ దక్ సరిపోల్చుచుండెదరు మన్మిత్రుల్; వియద్గంగ యా
హా! తూఁగంగలదే సుధార్ణవముతో? సాధించునా సత్త్వమే
పోతన్నా! యిటు లంతె; యేఁకి భవత్పూర్ణత్వ మెవ్వారెఱున్?

ఉ. బమ్మెరపోతరాజ! కవిపట్టపురాజ! కవిత్వతత్త్వసా
రమ్మున మించుపుట్టకవిరాజ! నిరాకృతరాజరాజసా!
బమ్మెరఁ గొల్చుసత్కవనపాటవ మింతయు నింటిపేరు సా
ర్థమ్మొనరించె నీకు; పరి రాఁగలసత్కవి యేఁడి యెయ్యెడన్?

ఉ. భారతి బొమ్మముల్ నినుచుపట్టున నక్కి కరంగి, యొత్తి, యిం
పారఁగ నీవలెన్ దగునమర్చులఁ జేర్పఁగఁజాలి, ఘోరసం
సారదురంతవార్ధులప తరిరామపదాంబుజాతసే
వారతిఁ గాలునమ్మెటలవాటుల నొవ్వనిధీరుఁ డుండునే?

ఉ. హాలికవృత్తి వ్యక్తిగత మైనస్వతంత్రతఁ గాచి, భద్రతన్
గాఁపిలఁగఁ జేసి బానిసతనమ్మును దూలుచునట్టి దాట న
మ్మేలుపథమ్మునే యధిగమించి భవత్కవితాకృపిన్ మహో
ద్వేలతఁ దీర్చి, పిందొవెఁగి, విశ్వముఁ దేర్చితి వన్న! పోతనా!

ఉ. రాజపదాచితిన్ వెలుఁగు రాముని సత్పదపద్మయుగ్మవి
భ్రాజితపోత మూర్తిఁగొని భాసిలి తావకపోతరాజనా
మాజరతామృతత్త్వముల నాంధ్రజగమ్మున నింపి, భారతీ
తేజ మజయ్య మాట నినదింపవె భాగవతప్రణీత వై!

ఉ. వ్యాసుని పూర్ణ తేజమున కాశ్రయ మైనకవిశ్రయ మ్మటుల్
కేసనలక్కమాతనయ! కేవల మార్యులె యాంధ్రు లన్నయు
ద్భాసితసత్యసత్యమును భాగవతమ్ముఁ దెలుంగుబాసలో
వ్రాసి నిరూఢిచేసి యభివంద్యుఁడ వైతివి తెల్గుజాతికిన్.

ఉ. ఈఁగను వ్రాల్పఁ బుద్ధిఁ గొని యేసినలాగునఁ గూఁదిమంచిని
ద్యాగురుమూర్తి, తిమ్మకవితెల్లజుఁ డత్తివిమర్శకవ్రజో
ద్యోగము శాస్త్రశస్త్రఫుఁబ్రయోగమునన్ నఱుమాడి నీకవి
త్వాగమతత్త్వనిస్తులమహత్త్వము నిల్పెఁడె? యెంతధన్యుఁడో!

శా. శ్రీనాథుం డెటు నీకు బావ యగునో చెప్పంగఁ దార్కాణ మెం
దేనిన్ లేమిని నిద్ది దబ్బర యటం చెవ్వాఁడొ వ్రాక్రువ్వఁ దెం
పూనెన్; నీసుతుఁ డల్లమల్లనయు, శిష్యుల్ సింగనార్యాదులన్
మానం జేసి? చిరాప్తవాక్యమె శిరోమాణిక్య మౌనోఁ గదా?

ఉ. పేదతనంపుఁబెన్ మొసలి పట్టు నలంతకు సైఁపలేని దై
నీదు మనోగజేంద్రి మురణించి పెనంగి కలంగి క్రుంగి "రా
వే దయ నన్ను నోమవె హరీ!" యని వేఁడిన భక్తిచక్రిపున్
వాదర నొప్పిఁ బాపి నినుఁ బాలనసేయఁడె వెన్నుఁ డున్నతిన్.

శా. "భక్తుల్ వెట్టెడుమొఱ్ఱలన్ విని పడిన్ బన్నమ్ముఁ డేతెంచి యా
సక్తిన్ శోకొని ప్రోచు"నంచు నపదేశం బిచ్చి శ్రీనాథు న
వ్యక్తానందమయాత్మునిన్ జలుపవే బ్రాహ్మీప్రసాదమ్ము న
న్నుద్రెంగా నిడి? పోతరాజకవి! నీపుణ్యాం బగణ్యాం బహో!

ఆ. వె. బాలకమరీవంతెఁ బద్మాక్షుకరుణ నిం
డారఁ జేసి మనిచి యలరినావు;
భక్తజనుల సూక్తిశక్తి యద్భుతము పో
తనకవీంద్ర! తత్త్వవనధిచంద్ర!

ఉ. కాటుకకంటిపద్యకృతికర్తృత నేరికో యంటఁగట్టు చే
పాటివిమర్శనమ్ము? పౌరవా లెవఁడో యొనరింప దానినే
పాటిగఁ గొందు రే? శ్రుతివిపాటన మొప్పునె? కాలమే సము
ద్ఘాటన సేయదే? విరిని దాఁపఁగ దాఁగునె తావి? పోతనా!

శా. అద్వైతప్రతిభాఢ్యభాగవతతత్త్వార్థం బెవండో విశి
ష్టాద్వైతప్రతిపాదకం బయినసిద్ధాంతోక్తులన్ జొన్పెనో
విద్వద్గర్వ మెలర్ప వ్యాఖ్య లిడెనో భీభత్స మొందింప యు
ష్మద్వైదుష్య మడంగునే? రవిని దాఁచన్ శక్యమే? పోతనా!

ఉ. ఎంత యదృష్టశాలి సిరియొ యేకశిలానగరంబు నంతతా
భ్యంతరవర్తిగాఁ బడసి, భాగవతామృత మాంధ్రిమాత్మన
త్సంతతి గ్రోలి తృప్తిఁ గొని సంతస మందఁగఁ బెంచె సంస్కృతి
ధ్వాంత మడంచు నాంధ్రకవితాకలి నాథుని నిన్నుఁ బోతనా!

ఉ. ఆకస మంటుచున్ నెగయు సచ్చపుఁ బెన్ కెరటాలఁ దూఁగు వి
న్వాకయొ తానుగా వలచి వచ్చి కవీశుఁడ వౌటఁ బోతనా!
నీకవితాప్రవాహముగ నివ్వటిలెన్ జుమ! యాంధ్రిజాతి కు
త్సేకముఁ గూర్చునీతపము దివ్యము, నవ్యయ, మద్వయం బగున్.

మ. తెనుఁగున్ జేయవె విష్ణుభాగవత ముద్దీప్తిన్ బురాణంబుగా
జననం బెంతయు ధన్యతన్ గనఁ, బునర్జన్మంబు లేకుండఁ బో
తన తాతా! మనయాంధ్రలోకసుకృతోదర్క మ్మతర్క్యప్రథన్
దనరన్ నన్నయతిక్కనాదికృతిహృద్యన్మార్గసంచారి వై.

ఉ. తానుగ రామభద్రుఁడు ముద మ్మెదఁ బొంగఁగ శ్రీమహేశ్వర
ధ్యానవిమగ్నుఁ డైననిను దగ్గతి భాగవతమ్ము వ్రాయు మం
చానతి యిచ్చి, యంకితము నందఁడె? నీకవితాతపఃప్రభా
వానమితాత్ము లై మెలఁగుటబ్బుర మానొకొ యాంధ్రులందఱున్?

సీ. కాళిదాసాదుల కవితలోఁ దులకించు
సమ్మృతధారాప్రవాహమునఁ దోఁగి
నన్నయకవితలోఁ జెన్నారుసంస్కృత
శబ్దసౌందర్యమ్ము సంగ్రహించి
తిక్కనకవితలోఁ దీపారు నవరసౌ
చిత్యమ్ముఁ జెలువొప్ప సేకరించి
సోమునికవితలో సొంపారు కల్పనా
గౌరవశ్రీ సమగ్రముగఁ గాంచి

గీ. వ్యాసమత మైనయద్వైతభావ మూని
శ్రీమహాభాగవతము నాంధ్రీకరించి
యాంధ్రజనతార్యతను గాచినట్టినీకు
జోత లివె పుట్టుకవిరాజ! పోతరాజ!

ఉ. చేతముఁ జల్లఁజేయఁ దగుసిద్ధసనాతనసన్మతమ్ము న
ద్వైతము బోధచేసితివి భాగవతమ్మున వ్యాసమూర్తి వై
పోతనసత్కవీ! తెలుఁగుభూమికి; రామపదారవిందపూ
జాతిశయోద్యమంబె విజయం బిడె నీకు నిరర్గళప్రభన్.

ఛందోదర్పణము - కొన్ని విశేషములు

"భట్టాచార్య"

19. వృత్తసంఖ్య.

సీ. కరములు వేదముల్ కరులు రాజులు రాగ
సంఖ్య విద్యలు నిధ చక్షురిందు
లంగాస్త్రబాహువు లక్ష్మీందుశరములు
గతిలోచనాంబరగమలరిపులు
నాగవేదాంబరనయనముల్ ఋతువిధి
ఖాబ్ధులు కరవిరించాబ్జఫణులు
గతినాగగుణశాస్త్రకైరవాప్తులు దిగ్గ
జాంగపర్వతలోచనానలములు

ఆ. వె. శాస్త్రవహ్నిబాణశరతర్కములు బాహు
శైలఖేందురామచంద్రసంఖ్య...
గతిగతేందుబాహుఋతుబాహు లహినాగ
బాహువేదబాహుబాణచయము.

సీ. ఋతుశైలశరగజగతిఖేందులక్ష్మీ భూ
తేంద్వద్రినిధిగగనేక్షణములు
నిగమాభ్రగుణగతినిధిచంద్రగతులు వా
రణఋతుగజదంతిరామకరులు
తర్కేందుకరమునిత్రియుతర్కవిధు లక్ష్మి
పావకాబ్ధిసముద్రబాణబాణ
వహ్నివహ్నులు బ్రహ్మవదనాంగభుజగేభ
ఖేందుశైలర్తులు ఛందములను

ఆ. వె. వేఱువేఱ పుట్టువృత్తసమూహంబు
వెండి సర్వవృత్తవితతి యరయ
ఋతుశరాద్రిశైలసితదీప్తినయనతో
యధికృశానుచంద్రులబ్ధినయన!

("అబ్ధినయన" అని యుంటయర్థరహితము. "అబ్ధిశయన" అని యుండవలెను.)

ఛందములసంఖ్య యిరువదియాఱవియు, నాయిరువదియాఱు ఛందములలో నెన్నివృత్తములు పుట్టినవో యనంతామాత్యుఁడు వరుసగాఁ దెలిపియున్నాఁడు. పై సీసపద్యములు రెండును వృత్తసంఖ్యను గూర్చి తెలిపినవి. "అంకానాం వామతో గతిః" అనున్యాయమున పైసీసపద్యము లందలిసంఖ్యను నిర్ణయించవలయును.

1 వ ఛందమునందుఁ బుట్టినవి.

1	శరములు	...	...	2
2	వేదములు	...	...	4
3	కరులు	...	...	8
4	రాజులు	...	...	16
5	రాగసంఖ్య	...	...	32
6	విద్యలు	...	...	64
7	ఇభచక్షురిందులు	...	...	128
8	అంగాస్త్రబాహులు	...	...	256
9	అక్షీందుశరములు	...	...	512
10	గతిలోచనాంబరకమలరిపులు		...	102
11	నాగవేదాంబరనయనములు		...	204
12	ఋతునిధిఖాబ్ధులు	...	...	409
13	శరవిరించాబ్జఖేణులు	...	...	819

14	గతివాగగుణశాస్త్రకైవవాప్తులు	...	1638
15	దిగ్గజాంగపర్వతిలోచనానలములు	...	32768
16	శాస్త్రవహ్ని బాణశరతర్కములు	...	65536
17	బాహుశైలఖేందురామచంద్రసంఖ్య	...	31072
18	గతిగతీందు బాహుబుతు బాహువులు	...	262144
19	అహిహగ బాహు వేద బాణచయము	...	524288
20	ఋతుశైలశరగజగతిఖేందులు	...	1048576
21	అక్షిభూతేంద్వద్రివిధిగగనేత్రములు	...	2097152
22	నిగమాంభ్రిగుణగతిసిద్ధిచంద్రిగతులు	...	4194304
23	వారణఋత్విగజదంతిరామకరులు	...	8388608
24	తిర్యేందుకిరణసితత్రియతర్కనిధులు	...	16777216
25	అక్షిపావకాబ్ధినముద్రిబాణబాణవహ్నివహ్నులు		33554432
26	బ్రిహ్మవదనాంగభుజగేభఖేందుశైలర్తులు		67108864

ఒకటవఛందమునుండి 26 వ ఛందమువఱకుఁ బుట్టినవృత్తము లన్నిటిని కూడి వానినుండి రెండు తీసివేయఁగా వచ్చుసంఖ్య—"ఋతుశరాద్రిశైలసితదీప్తినయనతోయధికృశానుచంద్రులు" 134217726.
"ఒగిఁ బదమూఁడుకోటులును నొప్పగ నల్వదిరెండులక్షలున్, దగఁ బదునేడు వేలు నుచితంబుగ నవ్వల నేడునూటిపై, నగణితవైభవా యిరువదాఱుగ దా సమవృత్తభేదముల్, ప్రగుణితలక్షణస్ఫురణఁ బంచి నఛందము లిర్వదాఱిటన్" అనియనంతుఁడుచక్కఁగాఁ జెప్పియున్నాఁడు.

20. సరసిజ మనువృత్తము.

స. వాలిం బిల్లంగో లోకచేతక్

మణిమయకరమున

మణిమయలతయుక్

బాలశ్రీముల్ మోగ్రిల నసింహక

జనుల నొడిఁగి ధన
... వన గలకొని భువన్
జాలం గొల్వం జాలిన కోర్కుల్
సఫలము లగు నన
... సరసిజ మనురుక్
భోలం జిహ్మవ్యాళవిరామ
స్ఫురదురుమతియున
... ములు ననననలున్.

సరసిజ మనువృత్తమునకు మ, త, య, న, న,న ; న, న గణము లుండి పదవయక్షరము తొమ్మిదవయక్షరము యతిస్థానము లై యుండవలయు నని చెప్పియున్నాఁడు. ఈ పైఁజెప్పినపద్యమునందు నాలుగక్షరముల తరువాత ప్రాసయతి యుండవలె నని చెప్పలేదు. కాని ప్రాస యతి లక్షణమునందుఁ జెప్పకపోయినను లక్ష్యమునందుఁ జూపించియున్నాఁడు. ఈప్రాసయతినిగూర్చి యించుక పరిశీలించెదము. ఛందోదర్పణము తొలిముద్రణమునందు నాలుగవపాదము "భోలక్ బ్రహ్మక్ భోగి విరామ" అని యున్నది. పైమూఁడుపాదములందు నాలుగక్షరముల తరువాత ప్రాసయతి కనఁబడుచున్నది. నాలుగవపాదమునందు ప్రాసయతి కాక యతి యయిదవయక్షరముగాఁ బడినది. (భోలక్ జిహ్మక్ భోగి) "జిహ్మవ్యాళ" అని యున్న పైమూఁడుపాదములకు వలె నాలవపాదమునందును ప్రాసయతి సరిపోవును. ఆకారణముచే మలిముద్రణమునందు పండితులు గుర్తించి సవరించిరి. అయితే యనంతుఁడు లక్షణమునందుఁ జెప్పక లక్ష్యమునందుఁ బ్రాసయతిని జూపించినాఁడు. ప్రాసయతి లక్షణమునందుఁ జెప్పలేదు గనుక లక్ష్యమునందున్నను నది కాకతాళీయముగాఁ బడియుండు- అందుచే ప్రాసయతి నియమము చెప్పనక్కరలే దని కొందఱుపండితు లనవచ్చును. కాని

యయ్యది సరి కాదు. లక్షణమునందు లేకపోయినను లక్ష్యమునందున
దానిని గ్రహింపక తప్పదు. అనంతామాత్యునకుఁ బూర్వలాక్షణికుల
మహాకవులును బ్రాసయతిని దమగ్రంథములందు బ్రయోగించియున్నార
చూడుఁడు!

భీ మ క వి :—

నరసిజము.

మాధాకారా! చారుచరిత్రా!
మ త య స స స న వ
మహీ యతి రచనన్.
నారం బైనన్ నూఁటికవీంద్రుల్
సరసిజ మని వినఁ
జనిపిరి సభలన్.

పె ద్ద న :—

నరసిజము.

చాళుక్యక్ష్మాపాలవరేణ్య
శ్రేయ! మ త య స స ని
చయయుత న స నల్!
చాలై యింపై ప్రాలఁ దనర్పన్
సరసిజ మగు నిలఁ
జవులకుఁ గుదురై.

లాక్షణికకవులైనభీమన, పెద్దనల సరసిజవృత్తములందు వా
గక్షరములతోడ ప్రాసయతు లున్నవి గదా. ఇఁక భారతమునంద
స్త్రీపర్వము రెండవయాశ్వాసము 31 వ పద్యమును దిలకింపుఁడు.

సరసిజవృత్తము.

శ్రీరమ్యత్వం బారఁగఁ బెంపూ
ర్జితముగ మణివిర
చితమకుటములన్
ధారుం జూడన్ వారవిభూతిన్
ధరణిపు లనిమిష
ధనవిభు లగుచున్
భూరిప్రీతిన్ నూరెలఁ గొల్వన్
భువనవినుతమగు
పొలుపు వెలయుము
న్నీరా జిందున్ దారుణదైవం
బిటు వఱచునె తుది
నితని కటకటా!

కవిబ్రహ్మ తిక్కనసోమయాజి సరసిజవృత్తమునందును ప్రాసయతి చక్కఁగాఁ గనిపించుచున్నది కదా. కాన సరసిజవృత్తమునకు రెండుయతులే కాక ప్రాసయతికలిమియుఁ బ్రాచీనలాక్షణికమహాకవుల మత మగునట్లు తెలియుచున్నది. ఆకారణముచేతనే యనంతుఁడును ప్రాసయతినియతి లక్ష్యమునందుఁ జూపించినాఁడు. అనంతుఁడు లక్షణమునందు ప్రాసయతినియతినిగూర్చి చెప్పలేదు కాన నాలవపాదమునందు "బోలన్ బ్రహ్మన్ భోగి" అనియే యుండవలయు నని పండితులు కొందఱు చెప్పుచున్నారు. అది సరి కాదు. వారివాదనలో పసి లేదు. పైమూఁడుపాదములందుఁ బ్రాసయతి యున్నది కనుక నాలుగవపాదమునందును నుండుట యుచితము. కాన సవరించినపాఠమే తగిన దని మాయభిప్రాయము. సరసిజవృత్తమునకు వలెనే క్రౌంచపదమునకుఁ బ్రాసయతి యున్నది. పరికింపుఁడు.

క్రౌంచపదము.

కాంచనభూషాసంచయ మొప్పఁగ
ఘనకుచభరమునఁ
గవు నసియాడఁగ
చంచలనేత్రి ల్వంచనతోడఁగ
సముచితగతి నెను
చని తను గొల్వఁగ
అంచితలీలఁగ మించినకోఁకఁగ
హారిదిభపరిమిత
యతు లోనఁగూడఁగ
ముంచి రచింపఁగ గ్రౌంచపదం బ
మ్మొగి భ మ స భ న న
మాల నయ లొందఁగ.

1 కాంచన ... సంచయ
2 చంచల ... వంచన
3 అంచిత ... మించిన
4 ముంచి ... క్రౌంచ

అని నాలుగుపాదములందును ప్రాసయతు లున్నవి. సరసిజవృత్తమువలె క్రౌంచపదమునకు ప్రాసయతులు భీమన, పెద్దన లిద్దఱు చెప్పిరి. కాని యప్పకవిమాత్రము తన "అప్పకవీయము"నందు సరసిజవృత్తమునకు గాని క్రౌంచపదమునకు గాని ప్రాసయతి చెప్పలేదు. అప్పకవికి ప్రాసయతు లిష్టము లేదేమో? ఇఁక నీ సరసిజవృత్తవిషయమున మన్మిత్రులు శ్రీగోపాలకృష్ణయ్యగారు చేసినవిమర్శ పరిశీలింతము.

"మాళిం బిల్లంగో త్రాకచేతఁగ (అనం. ఛం. ఆ 2. ప 110.) అను నీపద్యము చివరిపాదమందలి బ్రహ్మాద్యాశపదమునకు పూర్వము

దక్షిణమున "బ్రహ్మక భోగి" అనుపాఠ మున్నదనియు నది సరి కా దనియు నన్నింటియందును బ్రాసయతు లున్నవనియు గావున 'బ్రహ్మ వ్యాళి' అని వ్రాయఁబడినట్లు పుటక్రింద వ్రాయఁబడినది. కాని యీ పద్యమునందు బ్రాసయతిప్రసక్తి లేనేలేదు" అని వ్రాసిరి. ఈ వ్రాత మేము ముందుఁజెప్పినదానినిబట్టి దూరాపాస్తము కదా.

21. ఆ ర్యా గీ తు లు.

కంద మరయ నార్యాగీతికడగణంబు
స పరవష్ఠంబు గురులఘు లైన నార్య
నలఘు లాఱింట గిరిశరస్థలుల నున్న
నగు ద్వితీయప్రధానలఘ్వాదియతులు. (ఛందో, ఆ 3. ప 3.)

మొదటిరెండుపాదములందు నార్యాగీతిలక్షణము చెప్పఁబడినది. మూఁడునాలుగు పాదములందు యతినియమము సెప్పఁబడినది. కాని "యీ చెప్పినయమము సంస్కృతాదుల కయ్యె" నని యనంతుఁడే చెప్పుటచే నాయతులు సంస్కృతమునకు సంబంధించినవి. తెలుఁగునకు యతు లెట్లుండవలయునో యీక్రిందిపద్యమునందుఁ జెప్పఁబడినది.

వడి యగునార్యకు రెండన
యుకుగుఁ ద్రిగణమ్ముమీఁద నంధ్రకవితకున్
కడపటిపాదమునకు వడి
యుడుగును ద్వ్యగణయుతలఘువు కవ్వలిచోటన్.
(ఛందో, ఆ 3. ప 4.)

ఇప్పుడు తేలినసారాంశ మేమన- తెలుఁగునందు నార్యాగీతి పద్యము కందమువలెనుండును గాని పూర్వార్ధోత్తరార్ధాంత్యగణమును నొక గురువుగాను, ఉత్తరార్ధమునందలి యాఱవగణము నొకలఘువు గాను జేసి, పూర్వార్ధమునందు నాలుగుగణములతరువాతను, ఉత్తరార్ధమునందు నైదుగణములమొకలఘువుతరువాత యతులు వేసిన'ఆర్య'యని చెప్పఁబడును.

బ్రహ్మశ్రీ గిడుగు వెంకటసీతాపతిగారు ఆర్యాగీతులనుగూర్చి పీఠికలో నిట్లు వ్రాసిరి. "ఇప్పుడు ముద్రితమైన ఛందోదర్పణప్రతిలో ఆర్యాగీతులలక్ష్యపద్యములు కనబడవు. లాక్షణికుల యాచారమున ననుసరించి లక్ష్యలక్షణముల నొకపద్యమునందు నితరస్థలములలో చూపించినయనంతుఁ డీయార్యాగీతులందుమాత్రము చూపించి యుండడా ? అజ్ఞానముచేత కొందఱు లేఖకు లనంతుని యార్యాగీతులను కందము వలె నడుచునట్లు సవరించి" రూపు మాపినారు. అనవసరముగా నతికిన మాటలు తీసివేసినయెడల వాటిలో లక్ష్యలక్షణములు రెండును స్పష్టముగా కనబడగలవు. చూడుడు."

శ్రీసీతాపతిగారు పీఠికలో నతికినపదములుతీసివైచి చూపించిరి. కాని యాసవరించినవానిని జేర్చి ముద్రింపలేదు. చపలార్యవిషయములో శ్రీగిడుగువారు చెప్పినది పొరపాటుగానే యున్నది. దానిని గూర్చి మాయభిప్రాయమును దెలుపుదుము.

చపలార్య.

వసుసమ ద్వితీయ మంత్యము
స్ఫురద్గమాద్యగజకారములు దగ రెం
డరయుఁగఁ దనర్చు నేనిక
హరీ! మురారి! చపలార్య యగున్.

అని శ్రీసీతాపతిగారు దిద్దిరి. కాని చపలార్యలక్ష్యలక్షణములను మనమునం దుంచుకొన్నట్లు కనఁబడదు. చపలార్యలక్షణము నెట్లనంతుఁడు చెప్పెనో ముఖచపల,జఘనచపలలక్ష్యములు పరికించిన తెలియఁగలదు. అవి తప్పులుగా లేవు. దానినిబట్టి చపలార్యయు నిర్ణయింపఁబడఁగలదు.

ముఖచపల.

చపలాగణప్రకారం
బపారకారుణ్యసాగరా ప్రథమా
ర్థపరం బగుచున్నది ముఖ
చపలాఖ్య యనంగఁ జనుఁ గృతులన్.

ఈపద్యము ముఖచపలార్యలక్షణలక్ష్యయుతము. చపలార్యకుఁ జెప్పఁబడినలక్షణము పూర్వార్ధమం దున్న యది ముఖచపల యగును. ఇఁక జఘనచపల యనఁగా నుత్తరార్ధమునందు చపలార్యలక్షణ మున్న జఘనచపల యగును.

జఘనచపల.

మొదల నగము చపలార్యా
స్పదగణలక్షణము సొరకఁ జరమార్ధం
బుదితప్రకారరేఖఁ
గదాధరా! చను జఘనచపలన్.

ముఖచపల, జఘనచపలలను బరిశీలింతము. ఇందుఁ బరిశీలించు నవి ముఖచపలయందలి పూర్వార్ధము. జఘనచపలయందలి యుత్తరార్ధము. "చపలాగణప్రకారం బపారకారుణ్యసాగరా ప్రథమా" ఇది ముఖచపలయొక్క పూర్వార్ధము. "ఉదితప్రకారరేఖఁ గదాధరా చను జఘనచపలన్" ఇది జఘనచపలయొక్క యుత్తరార్ధము. ఇందుగణములు పరికించిన ద్వితీయచతుర్థగణములు జగణములుగా నుండునట్లును, ఆజగణములపూర్వాపరముల గురువు లుండునట్లును దెల్లము గాఁగలదు.

ముఖచపల:- 'చపలాగణప్రకారం బపారకారుణ్య'ఇందు రెండవ గణమైన 'గణప్ర'అనునది, నాలుగవగణ మైన 'అపార' అనునది జగణములు. వీనికి పూర్వాపరముల గురువు లున్నవి.

జఘనచపల:– "ఉదితప్రకార రేఖా గదాధరా" ఇందు ద్వితీయ గణము 'ప్రకార' యనునది, చతుర్థగణము 'గదాధ' యనునది జగణములు. వీని పూర్వాపరములందు గురువు లున్నవి. పరికింపుడు. దీనిని బట్టి చపలార్యపద్య మిట్లుండును.

చపలార్య.

వరుసన్ ద్వితీయతుర్య
స్ఫురద్గమధ్యగ జకారములు దగ రెం
డరలన్ దనర్చు నేనిన్
హరీ! మురారి! చపలార్య యగున్.

ఇందు పూర్వార్ధోత్తరార్ధములు రెండును ద్వితీయచతుర్థగణములు జగణములుగను, పూర్వాపరములందు గురువులుగలిగి యున్నవి. శ్రీవేంకటసీతాపతిగారిపద్యము మాపద్యము నొకతావున చూపుచుంటిని చూడుడు–

శ్రీగిడుగువారిపద్యము.

వరుసను ద్వితీయ మంత్యము
స్ఫురద్గమాద్యగ జకారములు దగ రెం
డరయంగ దనర్చు నేనిన్
హరీ! మురారి! చపలార్య యగున్.

మేము సవరించిన పద్యము.

వరుసన్ ద్వితీయతుర్య
స్ఫురద్గమధ్య జకారములు దగ రెం
డరలన్ దనర్చు నేనిన్
హరీ! మురారి! చపలార్య యగున్.

వరుసను అనుదానికి 'వరుసన్' అని మంత్యము అనుదానికి 'తుర్య' అని గమాద్య అనుదానికి 'గమధ్య' అని రెండరయంగ అనుదానికి

'రెండరల్క' అని మేము సవరించితిమి. ఇట్లున్నప్పుడే చపలార్యలక్షణ లక్ష్యములు సరిపడగలవు.

22. నదీప్రఘోష

నాగతల్పా! మొదల న్నాల్గు రేఫలున్
జగన్నివాసా! జతజంబు రేఫయున్
తగంగ సమూర్త్యఁడుపదంబు జారి
తిగాఁ బ్రవర్తించు నదీప్రఘోషన్.

వ్యస్థానవిషమవృత్తములందు నిది చెప్పబడినది. మొదటిపాదము నాలుగురగణములు. రెండుమూఁడు నాలుగుపాదములు జతరగణములు గలవియై యుండవలయును. ఈలక్షణమునకు చివరిపాదము భాధాకరముగా నున్నది. అందు "జతజగగ"లు మాత్రమే కలవు. "నదీప్రఘోషకున్" అని యున్న సరిపడును. లేనిచో గణభంగము.

23 రథగమనమనోహర వృత్తము.

రథగమనమనోహరంబు రెండవాంఘ్రిన్
ప్రథితం బగున్ ససజంబు రప్రయుక్తయంబున్
ప్రథమపదమునందుఁ బై నగంబునందున్
గదితసరజంబు గద్వయంబు గృష్ణా!

ఇందు మొదటిపాదమునందు "రెండవాంఘ్రిన్" అని పడినది. 'రెండవఅంఘ్రి' అని పదవిభాగము. 'రెండవ' అను తెలుఁగుపదమునకు 'అంఘ్రి' అనుసంస్కృతపదమునకు సవర్ణదీర్ఘసంధి పడినది. ఇది యెట్లు పొసగును? అది సరికాదు. ఇచట 'రెండవంఘ్రి' అనియున్న చక్కఁగా నుండును. 'రెండవాంఘ్రి' అనుదానికి 'రెండునంఘ్రి' అని గోపాలకృష్ణయ్యగారు సూచించిరి కాని యయ్యది అంత యింపుగా లేదు. 'రెండవంఘ్రి' అనునదియే లెస్సగా నుండు నని మా యభిప్రాయము.

24 వీణారచనము.

వీణారచనం బయ్యెఁ భువిన్ శయనాగరి
బాణప్రహరా! తజసభ భవ్యగగంబుల్
చాణూరహరా! తజనభసల్ ప్రకటయతిన్
వేణుధర! భనభనగ శ్రుతి మగుచున్.

పై వృత్తము సర్వపరస్థానవిషమవృత్తము. "సర్వపరస్థానవిషమ వృత్తమునకు నన్నియుఁ జెప్ప ఛందము లబ్జనాభ!" అని యనంతుఁడు నాలుగు పాదములు వేఱువేఱు ఛందములుగలవి చెప్పవలయు నని చెప్పినాఁడు. ఇందుకుఁ జివరిపాదము భంగముగా నున్నది. మొదటిపాదము 13వ, ఛందమునందు, రెండవపాదము 14వ ఛందమునందు, మూఁడవపాదము 15 వ ఛందమునందు, నాల్గవపాదము 16వ ఛందమునందుఁ జెప్పవలసియుండ నాలవపాదము 15 వ ఛందమునందే చెప్పఁబడినది. మొదటిమూఁడు పాదములు క్రమముగా 13, 14, 15 ఛందములందుఁ జెప్పినపుడు నాలుగవపాదముకూడ 16వ, ఛందమునందుఁ జెప్పవలయును గదా. అట్లు చెప్పుటయే యనంతునిమతము అనంతుఁ డట్లే చెప్పియుండు. ఆపాదము "వేణుధర! భనభనగ శ్రుతి మయి యొప్పన్" అని యున్న సరిపడును.

25. సర్వలఘుసీసము.

సర్వలఘుసీసమునకు న
ఖర్వాంఘ్రిల నలుమ నింద్రగణములు మూఁడై
యూర్వీంచలఘు గణంబులు
నుర్వీధర! త్రిలఘు యుగగణము నొకగీతి తుదన్.

సర్వలఘుసీసమునకు సీసపద్యమునందు లక్షణము చెప్పఁబడినది. పద్యమునం దించుక తప్పున్నది. అది యిట్లుండవలెను.

సర్వలఘుసీసమునకు. న-
ఖర్వాంఘ్రుల నుడువ నింద్రగణములమూడై
యార్వంచలఘు గణంబులు
నుర్వీధర! త్రిలఘుయుగము నొకగీతి తుదన్.

పెద్దపాదములు ఇంద్రగణములకు మారుగా నాలు పంచలఘు గణములు. రెండు త్రిలఘుగణములు. చివర నొకగీతిపద్యమున్నట్లు చెప్పినది సర్వలఘుసీస మగును. దీని కుదాహరణముగా సనంతుం డీక్రిందిపద్యము నిచ్చియున్నాఁడు చూడుఁడు.

సర్వలఘుసీసము

మృగమదము తిలకమును నగుమొగము చెలువమును
అలతిపవడము దెగడు నధరపుటము
వలుదజఘనములు ప్రోలు పమరు కనకపుపలువ
కలితకరచరణమణికటకములును
విరులతురుమును నవిలిపురిబాగు మకరికము
రచన నొసఁగిన చెలువ రవణములును
కరకమలయుగళధృతమురళియును త్రివిధ మగు
నిలుకడయు నిటలతటి నెఱయుకురులు
తెల్లదమ్మిరేకులభంగి నెల్లసిల్లు
వెడదకన్నులు గలగోపవేషశౌరి
నాశ్రయించెద ననుచు నిట్టనరఁ జెప్పు
సర్వలఘుసీస మగు నఱ్ఱు జలజనాభ!

26 తిరువోజ.

ముగురుజిష్ణులు త్రయీమూర్తియు మఱియు
ముగురు జిష్ణులు త్రయీమూర్తియుఁ గూడి
రొయ్యుగి నుండ గిరియతి నొక్కొక్క చరణ
ముడుగక సేవింప నుజ్జ్వలం బగుచుఁ

గీ. డగణ ల్లసిల్లు పాదములు నాల్గింట
దనరు వరాహావతారోదయునకు
సగురోత్తి భావంబు లెసఁగఁ దర్వోజ
సీతామోజ నొసరింతు రెల్లసత్కవులు. ఛందో, అ3. ప 39

లక్షణలక్ష్యములు పరికింతము. మూఁడింద్రగణములు ఒక సూర్య గణము మూఁడింద్రగణములు, ఒక సూర్యగణము మొత్తమూఁడు గణములు. ఇది యొక పాదము. ఇట్లు నాలుగు పాదము లుండవలయును. తరువోజలో రెండుతావుల యతిస్థానము. కాని యనంతుఁడు చెప్పిన లక్షణమునందు "నాగి నండ గిరియతి" అని కలదు. లక్ష్యమునందు మాత్రము రెండుతావుల కనబడుచున్నవి. 'బగి నండ గిరియతి' అని యుండుట పొరపాటు.

'గిరి' యనగా పర్వతము. అనగా సప్తకులపర్వతములు. అనంతుఁడు ఏడక్షరములారువాతి వితర్ధలములందు యతి చెప్పియున్నాఁడు. అట్లే యిచట చెప్పుటకు వీలులేదు. ఇఁక శ్రీనిడుదవోలు వెంకటరావుగారు 'గిరి' అనుదానికి ఒకవింతవ్యాఖ్యానము గావించియున్నారు. అది యర్థరహితము. అనాలోచితము. దానికి లక్ష్యమెట్లు కుదరినదో దురూహ్యము.

తరువోజలో

ఒగి నండ గిరియతి నొక్కొక్కచరణ
ముడుగక సేవింప నజ్జాలం బగుచుఁ
డగ నల్లసిల్లు పాదముల నాల్గింట. 3. 39.

గిరి యనఁగా పదియవయక్షరము యతి. 'గిరి' యనునది యతులకు నాశ్రమస్వీకారము చేయుముందు పెట్టుకొను పేరు. ఆనందగిరి మొ. వీనికి దశనామము లని పేరు. (గిరి, పర్వత, అరణ్య, వన, తీర్థ, సాగర, ఆశ్రమ, భారతి, సరస్వతి, పురి) అని శ్రీ వెంకట

రావుగారు ఛందోదర్పణ ద్వితీయముద్రణ పీఠికలో వ్రాసిరి. గిరి యనునది అక్షరసంఖ్యాకారము చేయుటకు యతులకు పెట్టుపేరైనను నది యిచ్చోట చెప్పుటకు వలనుపడదు. తరువోజపద్యమునందు యతి యక్షరసంఖ్య చెప్పకూడదు. ఎందువలననన అందు మొత్తముగణము లెనిమిది. ఆ యింద్రగణములు, రెండు సూర్యగణములు, ఇవి మొదట మూడింద్రగణములు, ఒక సూర్యగణము అట్లే మూడింద్రగణములు ఒక సూర్యగణము. ఇంద్రగణములు మొత్తము నాలు. నల, నగ, సల, భరతేలు. ఇందు కొన్ని నాలుగక్షరములు గలవి. కొన్ని మూడక్షరములు గలవి యున్నవి. ఇట్టితఱి యతి యక్షరసంఖ్యచెప్పిన బాధ కలుగును గదా. వెంకటరావుగారు పదియవయక్షరము యతిస్థాన మని కదా చెప్పినది. లక్ష్య మెట్లున్నదో పరికింతము.

ఒగి నుండ గిరియతి యొక్కొక్కచరణ
ముదుగక సేవింప నుజ్జ్వలం బగుచు

ఇందు మొదటిపాదమునందు 'ఒగి' లోని ఒకారమునకు, 'ఒక్కొ'లోని ఒకారమునకును, రెండవచోట 'ఉదుగ'లోని ఉకారమునకు 'ఉజ్జ్వల'లోని ఉకారమునకును యతులు గలవు. మొదటిపాదమునందు నెనిమిదక్షరములతరువాతను, రెండవపాదమునందు నేడక్షరములతరువాతను నున్నవికదా! వారు చెప్పినట్లు పదియక్షరములకు లేనేలేదు. అందువలన మత్తేభశార్దూలాదిపద్యములకువలె అక్షరసంఖ్య చెప్పక గణములసంఖ్య చెప్పిన సరిపోఁగలదు. 'గిరి' యనఁగా ననంతుఁడొకఁడుచెప్పినను 'ఏఁడు' అనుసంఖ్యకే చెప్పెనాఁకు. చూడుఁడు.

మత్తమయూరము

భోజాధీశుం డంచుఁ బ్రభూతాత్మకుం డంచున్
భ్రాజిష్ణుం డంచున్ యతి బాగా గిరిసంజ్ఞన్

వసంతతిలకము

గౌరీవిశాంతజపకారణనామధేయున్
దూరీకృతప్రణుతదుష్కృతు నంబుజాక్షున్
ధీరోత్తముల్ గిరియతిన్ తభజాగగల్పెం
పార్య న్వసంతతిలకాఖ్య మొనర్తు రొప్పన్.

మహాస్రగ్ధర

స్ఖలితాటోపాభ్యుదంచుం
కరిగిరి విరమాకారిమారర్క నతానో

అని యేడక్షరములమీఁదనే యతి చెప్పియున్నాడు. తరువాతపద్యమునందు రెండేసిగణములమీఁద మూఁడుచోటుల యతులున్నవి. అందుచే 'గిరి' అనుదానికి 'కర' అనిచెప్పిన సరిపోవును. కర మనఁగా రెండుసంఖ్యకు సంజ్ఞ. రెం డనగా రెండుగణములతరువాత యతి చెప్పుకొనవలయు నని భావము. ఇట్లు చెప్పినప్పటికి మూఁడు తావుల యతు లుండవలయు ననునర్థమువచ్చుటలేదు. అనంతుఁడు రెండుమూఁడు యతు లుండుచోట నెట్లుచెప్పెనో చూతము.

కరిగిరివిరమాకారి	అ 2. ప. 104
శైలరసర్తువిశాలయతిన్	2. 106
కుంజర యతిద్వయము	2. 109
బ్రహ్మర్ష వ్యాళవిరామ	2. 110
హరివిధ పరిమితయతులు	2. 111
వసుదశ యతియుగళ	2. 114
గజదంతి యతు లొందగ	2. 115

అని యిట్లు రెండుమూఁడుయతు లున్నచోట్ల ప్రత్యేకముగాఁ జెప్పియున్నాఁడు. అందుచే "ఒగి రెంట యతులు మూఁ డొక్కొక్క చరణ" అనియున్నను సరిపోవు నని మాయభిప్రాయము. ఈ యభిప్రాయమే శ్రీ రావూరి దొరస్వామి శర్మగారిదియు.

27. చౌపదము

కలసి చతుర్లఘుగణములయందు
వలి ద్రిగణంబై నగణము వొందు
వలరు గణద్వయయతి గోవిందు
బలుకఁ గృతులఁ జౌపద చెలువంను.

ఇందుఁ జతుర్లఘుగణత్రయముపై నగణ ముంచి గణద్వయము మీఁద యతి యున్న నది 'చౌపద మగు నని చెప్పబడినది. అంత్యప్రాసము ననంతుఁడులక్షణమునందుఁ జెప్పకపోయినను లక్ష్యమునందుఁ జూపించినాఁడు. భీమన పెద్దనాదులును అంత్యప్రాసమును జెప్పిరి. లక్షణమునందు త్రిగణముమీఁద నగణము చెప్పఁబడినది. కాని లక్ష్యమునందు నగణము వేయక హగణము వేసినాఁడు. లక్షణము నందు నగణము సెప్పి లక్ష్యమునందు హగణమును జూపించుటచే నూర్యగణములు రెండును ప్రయోగింపవచ్చు నని తెలియుచున్నది. చతుర్లఘుగణములు. భ, న, గగ, సల, జములు.

[గతసంచికతరువాయి]

శ్లో. సుభాషితం సురూపత్వం
వాచాలత్వం సుశీలతా
పతత్త్రికిశోరస్య
వ్యర్థ మూఖభుజః పురః.

క. హేలాభాషితముఁ వా
చాలతయుఁ మధురరూపసంపదయున్ స
చ్ఛీలతయు వ్యర్థ మగు మూ
ర్ఖాలముకడ శుకకిశోరరాజమ! మివులన్.

శ్లో. వాసః కాంచనపంజరే నృపకరాంభోజై స్తనూమార్జనం
భక్ష్యం స్వాదురసాలదాడిమఫలం పేయం సుధాభం పయః
పాఠ స్సంసది రామనామ సతతం ధీరస్య కీరస్య! మే
హా! హా! హన్త! తథాపి జన్మవిటపిక్రోడే మనో ధావతి,

చ. ఉనికి కడాని మేల్పసిఁడి నొప్పెడుపంజరమందు, దేహమా
ర్జనము నృపాలకోమలకరమ్ములఁ, బాఠము రామనామకీ
ర్తనము, రసాలదాడిమసుధామధురాంబులు భక్ష్యపేయ, మై
నను బరువెత్తుఁ జిల్కనగు నామది యాదిమజన్మభూమికిన్.

శ్లో. అపారః పాథోధిః పులినపదవీ యోజనశతం
నిరాలంబో మార్గో నియతిబత! శూన్యా దశదిశః
ఇతీ వాయం కీరః కతిచన పదా న్యేవ గగనే
ముహు ర్భ్రామ్యన్ భ్రామ్యన్ పతతి గుణవృక్షే నిపతతి.

చ. ఉదధి యపార మౌను, శతయోజన మా పులినంబు, శూన్యముల్
పదిదెసలున్, బథం బనవలంబ మటంచు శుకంబు తద్వియ
త్పదమునఁ గొంతమేర పటుదర్ప మెలర్పఁగఁ బోయి పోయి హా!
తుద కొకయోడకంబమునఁ దుందుడుకుల్ సడలన్ వడిం బడెన్.

శ్లో. స్వస్వవ్యాపృతిమగ్నమానసతయా మత్తో నివృత్తే జనే
చంచూకోటివిపాటితారలకుటో యాస్యామ్యహం పంజరాత్
ఏవం కీరవరే మనోరథమయం పీయూష మాస్వాదయ
త్యంత స్సంప్రవివేశ వారణకరాకారః ఫణిగ్రామణీః.

చ. "జనులు స్వకీయకార్యములఁ జాలఁగ లోనఁ దలంచుచున్ నను
గననితఱిన్ గమింతు దళనం బొనరించుచు గూఁటియూచ "నం
చనుపమకామనామృతము నానుచు నుండ శుకంబు- పంజరం
బున రయమార దూరెఁ గరిభూరికరాకృతి భీకరాహి తాన్.

7. హంసము

శ్లో. భుక్తా మృణాలపటలీ భవతా నిపీతా
న్యంబూని యత్ర నళినాని నిషేవితాని
రే రాజహంస ! వద తస్య సరోవరస్య
కృత్యేన కేన భవితాసి కృతోపకారః.

చ. సరసిజవారమందు ననిశమ్ము విహారము సల్పినావు; వట్
విరివిగఁ దిన్నవాఁడవు నవీనమృణాలవితానముల్, మనో
హరతరవారిధారఁ దనివాఱఁగ గ్రోవితి చెప్పు జానరో
వరమున కే మొనర్చితివి ప్రత్యుపకారము రాజహంసమా !

శ్లో. అస్తి యద్యపి సర్వత్ర
నీరం నీరజమండితం
తథాపి న మరాళస్య
మానసం మానసం వినా.

ఆ. వె. నీరజములుగాని నీరజములు గల
నీర మెల్లచోట నిలిచియున్న
మహితరాజహంసమానస మసమాన
మానసమును వెదకఁ బూనుఁ గాదె.

శ్లో. పురా సరసి మానసే వికచసారసాళిస్ఖల
త్పరాగసురభీకృతే పయసి యస్య యాతం వయః
స పల్వలజలేఽధునా మిళదనేకభేకాకులే
మరాళకులనాయకః కథయ రే కథం వర్తతామ్.

చ. నిరుపమలీల నావికచనీరజవారముహుర్గళన్మహా
విరళలసత్పరాగసురభీకృతమానససత్సరోజలా
న్తరమున గాలముం గడపు నాయకరాజమరాళ మేఁకియర్
విరసతఁ సంచరించు నిటఁ భేకకులాకులపల్వలంబులన్.

శ్లో. నీరక్షీరవివేకే
హంసాలస్యం త్వమేవ తనుషే చేత్
విశ్వేఽస్మిన్నధునాన్యః
కులవ్రతం పాలయిష్యతి కః.

తే. గీ. క్షీరనీరవిభాగమ్ము సేయునెడల
హంసవంశావతంస! నీ వాలసింప
మఱియొకం డెవ్వఁ డీమహీమండలమునఁ
బాలన మొనర్చు నీకులవ్రతము సతము.

8. మయూరము

శ్లో. ఏతస్మిన్మలయాచలే బహువిధైః కిం తై రకించిత్కరైః
కాకోలూకకపోతకోకిలకులై కేఽపి పార్శ్వస్థితైః
కేకీ కూజతి చేత్తదా విఘటితవ్యాళావళీబంధనః
సేవ్యస్స్యాదిహ సర్వలోకమనసామానందనశ్చందనః.

తే. గీ. కాకకాపోతకోకిలోలూకకులము
మలయగిరి నున్నచో నేమి ఫలము? కేకి
కేక చేఁ జందనము గాంచు లోకసేవ
వ్యాళపరివేష్టనంబులు వ్రీలిపోవ.

శ్లో. ఉత్తంసాయ సఖే! మయూర! భవత స్త్రాపింఛపింఛాధరా
దేకం చంద్రిక మర్పయే త్యనునృశో దత్తే న కోమా వ్యహో!
వ్యాధా స్తు ప్రసభం నిరుధ్య చరణౌ రాజీద్య హిత్వా ఘృణా
మాదా యాస్యకలాప మంగణభువ స్సంమార్జనం తన్వతే.

మ. "ఒకరోమాగ్రము నైన నీయదు తనూలోనీలపింఛైకచం
ద్రక మిమ్మోయి సఖా! శిఖావల! మదుత్తంసార్థ" మం చేగిరః
అక్రూరఃః బల్మి వనేచరుల్ పదములఃః హత్తించి పింఛమ్ము లా
గి కుటీరాంగణ మూడ్చుకొందురు లఘుయుక్తిం గట్టలం గట్టుచున్.

9. గరుడుఁడు

శ్లో. పటుతోత్రటీకోటీఘటితఫణిరాజన్యశిరసః
పతంగానాం పత్యు ర్గగనతలజంఘాలగరుతః
దరిద్రిగ్రామీణస్థవిరశబరఛిన్నపటల
చ్ఛటాగేహ జాగ్రద్భి ర్మశకశిశుకైః కః పరిభవః.

మ. పటుచంచూపుటకోటిపాటితఫణవ్యాళావళీమాళి, ద్యో
తటజంఘాలగరుద్విశేషుఁడు, ఖగోత్తంసుండు దారిద్రితో
త్కటపల్లీగజరాభరావృతపులిందఛ్ఛిన్నపల్లీబహిః
పటలాంచన్మశకార్భకాతతపరీభావమ్ము లెక్కించునే?

10. మార్జాలము

శ్లో. మా గర్వ ముద్వహ బిడాల! మహీపతీనా
మంతఃపురం మణిమయం నిలయం మమేతి
పట్టాభిషేకసమయే పృథివీపతీనాం
బాహ్యస్థితస్య కలభస్య తు మండనశ్రీః.

చ. నిరుపమసన్మణీగణఘృణీరమణీయనృపావరోధనాం
తరమున నే వసింతు ననుదర్పముఁ బూనకుమా! బిడాలమా!
స్థిరగతి భూమిపాలుఁ రభిషేకము నందుతఱిఁ బహిర్భవ
త్కరివరపోతమే మిపులఁ గాంచు నలంకృతిభాగధేయముల్.

శ్లో. రే రే బిడాల ! పరిగర్జసి మాం విలోక్య
కీరం మనోహర మిమం నిజపంజరస్థం
శ్వానం విలోక్య న హి దర్శయసి స్వవీర్యం
త్వద్దేహపాటనపటుం దశనైః కరాళైః.

చ. నను నిజపంజరాంతరమునఁ మధురంబుగ నున్నకీరముం
గనుఁగొని యోబిడాల ! యిటు గర్జిలఁ గర్జము లేదు సూవె, నీ
తను వవలీలగా దశనధారలఁ జీఱఁ బటిష్ఠ మైనయా
శునకము డాసి వానిపయిఁ జూపుము తావకవీర్యధుర్యతన్.

11. శ్వానము

శ్లో. ఉచ్ఛిష్టపత్రనిచయే నిజజాతివర్గై
ర్యుద్ధం కురుష్వ కలహప్రియ ! సారమేయ !
పూజ్యం విలోక్య నరదేవగృహే కరీంద్రం
మా రోదనం కురు ఫలం న హి తేఽస్తి కించిత్.

చ. అనిశము పోరుమా ! శునకమా ! కలహప్రియమా ! స్వజాతితో
మునుకొని యెంగిలాకులకు మూఁగినవేళల, నంతె కాని యా
ఘనతమపూజ్యవారణము గాంచి ధరావరమందిరాంగణం
బున మొఱుగంగఁబోకు; కనఁబోవు సుమీ ఫల మించుకేనియున్.

శ్లో. ఆబద్ధకృత్రిమసటాజటిలాంసభిత్తి
రారోపితో మృగపతేః పదవీం యది శ్వా
మత్తేభకుంభతటపాటనలంపటస్య
నాదం కరిష్యతి కథం హరిణాధిపస్య.

చ. జటిలతరాంసభిత్తిగను సల్పుచుఁ గృత్రిమదీర్ఘసత్సటా
చ్ఛటలఁ దదీయసత్పద మొసంగిన నాకరిమాచలంబుతో
నెటు సరివచ్చెడిన్ శునక మేకరణిన్ విరచింపఁ జాలెడిన్
జటుమదకుంభికుంభతటపాటనపాటవసింహనాదమున్.

12. కు రం గి

శ్లో. అయి కురంగి! తపోవనవిభ్రమా
త్కిము గతాసి కిరాతపురీ మిమాం
ఇహ న పశ్యసి "దారయ మారయ
గ్రస పి'' చేతి ఘృణా నపి జల్పతః.

ఉ. మచ్చికఁ బూని పావనజనమ్మాన్యతపోవని యందు భ్రాంతివై
వచ్చితి నా? కిరాతకులపల్లియు కో హరిణీ! వినంగదే
"పిచ్చుగఁ బట్టి నెత్తురును బీల్చుఁడు చీల్చుఁడు జీవనావళిం
బుచ్చుఁడు మ్రింగుఁ"డంచు కసపుంజయుగూడ నదించు నిచ్చటన్.

శ్లో. రజ్వా దిశః పరివృతా స్సలిలం విషాక్తం
ఖాతా మహీ హుతభుజా జ్వలితం వనాంతం
వ్యాధాః పథా న్యనుసరంతి గృహీతచాపా
స్తం దేశ మాశ్రియతి డింభవతీ కురంగీ.

మ. కలియం గల్పి జలాశయాల్ విషముల్, గర్తంబులం ద్రివ్వి, పె
వలలం జిక్కఁగఁ బన్ని యెల్లెడలఁ దానం జుట్టుముట్టంగఁ జి
చ్చుల ముట్టించి శరాసనాళిధరు లౌచున్ వ్యాధు లేతేర, వా
స్థలికే చేరుకొనెం గురంగి తనసంతానమ్ము వెంటాడఁగన్.

శ్లో. అగ్రే వ్యాధః కరధృతధనుః పార్శ్వయో ర్జాలమాలా
పృష్ఠే వహ్ని ర్దహతి విపినం ప్రేరితా స్సారమేయాః
ఏణీ గర్భా దలసగమనా డింభకై ర్లగ్నపాదా
లక్ష్మీనాథ! త్వ మసి శరణం కిం కరోమి క్వ యామి.

మ. వల లిర్వంకలఁ, జాప మెక్కిడి పురోభాగమ్మునన్ వ్యాధుఁడే
నిలిచెన్, వెన్కఁ దహించుచున్నది వనిన్ దీవ్రానిలం, బెల్లెడన్
బలిసెం గుక్కలు, కాళ్ల కడ్డుపడఁ గూనల్, గర్భసంధారణా
చలయై యేణి "యిఁక కేమి యొనర్తు" నని రక్షం గోరె లక్ష్మీవరున్.

శ్లో. ఆదాయ మాంస మఖిలం స్తనవర్జ మంగే
మాం ముంచ వాగురిక! యామి కురు ప్రసాదం
అద్యాపి ఘాసకబళగ్రహణానభిజ్ఞాః
మన్మార్గవీక్షణపరాః శిశవో మదీయాః.

మ. చనుల౯ మాత్రము వీడి నా యొడలిమాంసంబెల్లఁ గైకొంచు న౯
జనని మొఱ్ఱోయి కిరాతకోత్తమ! కృపాసాంద్రుండ వై నేను వ
చ్చినమార్గమ్మును మాటిమాటికి నిరీక్షించుం గను న్నాయప
త్యనికాయమ్ము లెఱుంగ వింక నవి మేయం గ్రొత్త లేఁబచ్చికల్.

శ్లో. మధ్యే జ్యా త్రుటితా ధనుశ్చ రభసా ద్భగ్నం దవాగ్నే ర్భయా
న్నిష్క్రాంతా భషకా స్తతః స్తనుగతా దగ్ధాశ్చ పాశా స్తతః
శాంతో వహ్ని రకాలమేఘసలిలై రేణీ కుటుంబావృతా
యాతా తత్కరుణా కృపార్ద్రమనసో లక్ష్మీపతే రీదృశీ.

శా. నారి౯ భంగము గల్గె లాగునెడ, భగ్నం బయ్యె విల్లు౯, వడిం
బారె౯ శ్వానము లగ్నిసంజ్వరము న౯, పాశంబులు న్మండెఁ, జ
ల్లారె౯ వహ్ని యకాలమేఘజలధారాప్తి౯, నివాసంబుఁ దాఁ
జేరెం బిల్లలతోడ నేణి, యిదియే శ్రీనాథు వాత్సల్యముల్.

శ్లో. నాత్ర వ్యాధశరాః పతంతి పరితో నైవాత్ర దావానలో
నై వోచ్చాపచభీతి రత్ర చపలా నై వావృతా వాగురా
ఇత్యాలోచ్య కురంగకేన విహితో నక్షత్రనాథాశ్రయః
కో జానాతి విధి ర్విధాస్యతి పున స్స్వర్భానుదంతవ్రణమ్.

ఉ. "లేవు దవానలోద్ధతులు లేవు కిరాతశరప్రపాతముల్
లేవు వృకోరువాగురలు లే దెటువంటిభయంబుగాని యీ
క్రేవ"నటంచు నెంచి కురగీమణి శీతఘృణి౯ వసించె; నౌ
రా! విధి కూర్చునం చెటుఁగ నౌనె! విధుంతుదదంతబాధలన్.

శ్లో. ఏణీగణేషు గురుగర్వనిమీలితాక్షః
కిం కృష్ణసార! ఖలు ఖేలసి కాననేఽస్మిన్
సీమామిమాం కలయ భిన్నకరీంద్రకుంభ
ముక్తామయీం హరివిహారవసుంధరాయాః.

ఉ. ఖేలన మేల యీవని? లగించుచు గర్వనిమీలితాక్షులన్
జాల మృగీగణంబుపయి పారెదు పారెదుఁ గృష్ణసారమా!
శీలన మాచరింపు మదసింధురకుంభనిగుంఫితైక ము
క్తాలసమాన మై తగుమృగప్రభు ఘోరవిహారధారణిన్.

13. గజము

శ్లో. కేళీం కురుష్వ పరిభుంక్ష్వ సరోరుహాణి
గాహస్వ శైలతటనిర్ఝరకాననాని
గాఢానురక్త కరిణీకరలాలితాంగ!
మాతంగ! ముంచ మృగరాజరణాభిలాషమ్.

చ. నిరతదృఢానురక్తకరిణీకరలాలిత మై మతంగజా!
నిరుపమలీల శైలతటనిర్ఝరకాననభూరిసీమలన్
బరపుము వప్రకేళుల నవారిగ వారి మునింగి తేలుచున్
సరసిజముల్ భుజింపు మృగనాథు నెదుర్కొనఁబోకు మెన్నఁడున్.

శ్లో. స్థితిం నో చే ద్దధ్యాః క్షణ మపి మదాంధేక్షణ! సఖే!
గజశ్రేణీనాథ! త్వ మిహ జటిలాయాం వనభువి
అసౌ కుంభిభ్రాంత్యా ఖరనఖరవిద్రావితమహా
గురుగ్రావగ్రామ స్స్వపితి గిరిగర్భే హరిపతిః.

మ. జటిలం బౌనటవీతటిం బొఱఁగ నెంచంబోకు మయ్యా! మదా
ర్భటిచే సంధుఁడ వౌచు హస్తికులదీపా! కుంజరభ్రాంతిచే
గటకగ్రస్తరముల్ ఖరోగ్రనఖరాగ్రస్ఫారధారాహతిన్
విటతాటం బొనరించి కందరమున న్నిద్రించె సింగం బదే.

శ్లో. దానార్థినో మధుకరా యది కర్ణతాళై
ర్దూరీకృతాః కరివరేణ మదాంధబుద్ధ్యా
తస్యైవ గండయుగమండనహాని రేషా
భృంగాః పున ర్వికచపద్మవనే చరంతి.

ఉ. వారణయూథనాయకుఁ డవార్యమదోద్ధతి బంభరంబులన్
గూరిమి దానముం గొనుటకుం జనుచోఁ శ్రుతితాడనంబులన్
బాఱఁగఁ దోలె; దానఁ దనభాసురగండయుగైకమండనం
బే రహిఁ బాయుఁగాని చరియించు నళుల్ వికచాంబుజంబులన్.

శ్లో. నో మన్యే తృణబంధనం క్షతమిదం నైవాంకుశోద్ఘట్టనం
స్కంధారోహణతాడనా త్పరిభవం నైవాన్యదేశాగమం
చింతా మే ఽజని హంత! చేతసి పరం హిత్వా చ యూథం వనే
సింహత్రాసితభీతభీరుకలభం కస్యాన్తికం సంశ్రయేత్.

చ. తలఁపను బంధనమ్ము నను, క్షతమ్ము నను, నంకుశఘట్టనమ్ములన్,
దలకడ నెత్తి సారెకును దాడనముం బచరించుచుంటచే
బలియుపరాభవంబును, బ్రవాసము; నెచ్చట సింహభీతమ
త్కలభము యూథము న్విడిచి కాంచునె సంశ్రయ మంచుఁగుందెదన్.

శ్లో. కలభ! తవాంతిక మాగత
మళి మేనం మా కదా వ్యవజ్ఞాసీః
అపి దానసుందరాణాం
ద్విపధుర్యాణా మయం శిరోధార్యః.

చ. కలభమ! యీమిళింద ముపకంఠముఁ జేరెఁ గదా యటంచు లోఁ
జులకన సేసి యన్యగతిఁ జూడకు మెన్నఁడు; దాన సుందరం
బు లగు మతంగజంబులసమూహముచే నిది చాపలీల నౌ
దల నిడుకొంటకుం దగు సదానమయమ్ము లయుం దుదారతన్.

శ్లో. గిరిగహ్వరేషు గురుగర్వగుంఫితో
గజరాజపోత! న కదాపి సంచరేః
యది బుధ్యతే హరిశిశుస్తనంధయో
భవితా కరేణుపరిశేషితా మహీ.

చ. కరివరపోతమా! వితతగంధనిబంధురచిత్తవృత్తివై
తిరుగఁగఁబోకు మెన్నఁడు నతిప్రమదమ్ము దురంగలింపఁగన్
గిరిగతకందరాళిఁ; గరిణీపరిశేషిత మయ్యెడుం జుమీ
ధరణి, హరిస్తనంధయము దా నిదురన్ శిథిలీకరించినన్.

శ్లో. లీలాముకుళితనయనం
కిం సుఖశయనం సమాతనుషే.
పరిణామవిషమహరిణా
కరినాయక! వర్ధతే వైరమ్.

ఆ. వె. సుఖముగా శయించి ముకుళీకరించితే
నయనయుగళి హస్తినాయకమణి!
వైరభారముల్ ప్రవర్థిల్లెడిన్ బరి
ణామవిషమసింహనాథుతోడ.

14. సింహము

శ్లో. గర్వం స్వతో విదళయంతి కరేణుకానాం
గండూషయంతి గజగండతటీమదాంభః
యద్గర్జితాని జరయా ముషిత స్స ఏవ
కంఠీరవః పరిభవం సహతే మృగీభ్యః.

తే. గీ. గర్జితములఁ గరేణుకాగర్వ మడఁచి
మున్ను గజగండమదధారఁ బుక్కిలించె
నల్లకంఠీరవంబె జరార్తి నేఁడు
వాసి వాసి మృగీపరాభవము సైఁచె.

శ్లో. దిగంతే శ్రూయన్తే మదమలినగండాః కరటినః
కరిణ్యః కారుణ్యాస్పద మసమశీలాః ఖలు మృగాః
ఇదానీం లోకే౽స్మి న్ననుపమశిఖానాం పున రయం
నఖానాం పాండిత్యం ప్రకటయతు కస్మిన్ మృగపతిః ?

చ. నిరతసరన్మదాంబుమలినీకృతగండతటీక రేణుకా
కరటులు డాగె దిక్కుల, మృగప్రకరం బసమానశీల మై
పరమకృపాప్రసారకతపాత్రమె; సింగ మిఁక నెందుఁ జూపునో
ఖరనఖరాగ్రసాగ్రపరికల్పితపాండితిఁ జండవైఖరిన్ ?

శ్లో. గమ్యతే యది మృగేంద్రమందిరం
లభ్యతే ద్విరదకుంభమౌక్తికం
జంబుకాలయగతేన లభ్యతే
వత్సపుచ్ఛఖురచర్మఖండనమ్.

ఆ. వె. మత్తకుంభికుంభమౌక్తికజాలంబు
హరినివాసమునకు నరుగ దొరకు
జంబుకాలయంబు సంధింప నట వత్స
వాలచర్మఖురములే లభించు.

శ్లో. యేన శైశవపదే మదేభరా
డ్గండసీమ్ని నఖరై ర్విఖండితః
యౌవనోత్సవ మవాప్య కేసరీ
కేషు దర్శయతు సో౽ద్య పౌరుషమ్.

ఉ. వారణయూథనాథపరిభాసురగండతటీవితానముల్
దారితముం బొనర్చె నురుదారుణశాతనఖాగ్రధారలన్
గేరుచు శైశవంబుననె కేసరి, యౌవన మంకురించుచోఁ
బౌరుషశక్తియుక్తి నటుపై నెచటన్ బ్రకటీకరించునో.

శ్లో. జఠరజ్వలనజ్వలతా
వ్యపగతశంకం సమాగతాపి పురః
కరిణా మరిణా హరిణా
హరిణాళీ హన్యతాం తు కథమ్.

తే. గీ. జఠరజ్వలనమ్ము ప్రజ్వరిలుఁగాక
కరము కరి కరియగాహరి, హరిణగణము
లించుకయు శంక లేక యేతెంచియున్న
నెటులు లంఘించి దాని మాయింప నెంచు?

శ్లో. పిబ స్తన్యం పోత! త్వ మిహ దంతావళధియా
దృగంతా నాథ త్తే కి మితి హరిదంతేషు పరుషాః
త్రయాణాం లోకానా మపి హృదయతాపం పరిహర
న్నయం ధీరం ధీరం నదతి నవనీరో జలధరః.

మ. హరిదంతావళిఁ జిమ్మె దేమిటికి స్తన్యం బానుట న్మానుచున్
గరియూథాధిప కేవలభ్రమల నుగ్రం బౌ దృగంతంబు; నో
హరిశాబంబ! త్రిలోకతాపమును మాయం జేయ గర్జార్భటిం
బరిపూరించెడిఁ బో నవీనవనభాస్వద్వారివాహం బదే.

శ్లో. ఉత్తుంగమత్తమాతంగ
మస్తకన్యస్తలోచనః
ఆపన్నోఽపి న సారంగే
కరో త్యాశాం మృగాధిపః.

తే. గీ. మంగళాభంగతుంగమాతంగజోత్త
మాంగరంగత్తరంగదపాంగ మైన
ధీరతాభారవాహకంఠీరవంబు
చేరువం జేరుసారంగిఁ గోరు నొక్కొ!

శ్లో. ఆలానబంధన మథాంకుశతీవ్రఘాత
మాధోరణస్య చరణాహతితర్జనేన
కంఠీరవో యది సహేత మదావళానాం
భోగః కుతః క్షితిభుజాం సదనాంతరేషు.

మ. అనిశాధోరణపాదతాడనవిధానాతర్జనాపీడతో
ననువిద్ధాంకుశతీవ్రఘాతముల గాఢాలానబంధమ్ముఁ దా
ననుమోదించినచోఁ బ్రచండతమహర్యక్షుంబు, మత్తేభముల్
ఘనభూభృత్సదనాంగణావనిని భోగం బేగతిం గాంచెడిన్.

శ్లో. న యత్ర స్థేమానం దధు రతిభయభ్రాంతనయనా
గలద్దానోద్రేకభ్రమదళికదంబాః కరటినః
లుఠన్ముక్తాభారే భవతి పరలోకం గతవతో
హరే రద్య ద్వారే శివశివ శివానాం కలకలః.

చ. స్థిరత వహింపఁగా స్రవదళితమదభ్రమమాణషట్పదో
త్కరులు కరుల్ భయాకులతఁ గార్కొనుకన్నుల, నెందెసంగనో
హరహర! ముత్తెముల్ పొరలుపట్టి దరీముఖసీమ మ్రోసెడిన్
హరి పరలోకవాసి యయినంత శివారవముల్ పొరింబొరిన్.

శ్లో. యేన భిన్నకరికుంభవిస్ఖల
న్మౌక్తికావళిభి రంచితా మహీ
అద్య తేన హరిణాంతికే కథం
కథ్యతాం ను హరిణా పరాక్రమః

తే. గీ. ఎది విదారింపఁ గరికుంభనదనగళిత
మౌక్తికావళికలితమై మహి వెలింగె
నట్టి మృగపతి నిజవిక్రమాతిశయము
హరిణకసకాశమునఁ బల్కు టనుచితమ్ము.

శ్లో. వేదండగండకండూతి
పాండిత్యపరిపంథినా
హరిణా హరిణాళీషు
కథ్యతాం కః పరాక్రమః.

ఆ. వె. మండితప్రచండశుండాలగండకం
డూతి పాండితీవిభూతిహారి
హరిపరాక్రమమ్ము హరిణావళీసన్ని
ధిఁ యథావిధిఁ గథింప నేల ?

శ్లో. భిన్నా మహాగిరిశిలాః కరజాగ్రజాగ్ర
దుద్దామశౌర్యనికరైః కరటిభ్రమేణ
దైవే పరాచి కరిణా మరిణా తథాపి
కుత్రాపి నాపి ఖలు హా! పిశితస్య లేశః.

చ. కరటిఘటాభ్రమల్ మలయఁగా మదిలో ధరణీధరాశ్మముల్
మతి మతి చూర్ణ మయ్యెఁ గరిమాచలధీరనఖాగ్రధారలఁ
హరహర ! దైవ మెంతగ మహాప్రతికూలమొ కాని దానికిఁ
కలవయిపోయెడిఁ బలలఖండమునం దణుమాత్రభాగముఁ.

శ్లో. గర్జిత మాకర్ణ్య మనా
గంకే మాతు ర్నిశార్ధజాతోఽ పి
హరిశిశు రుత్పతితుం ద్రా
గంగా న్యాకుంచ్య లీయతేఽ తిభ్రుశమ్.

తే. గీ. గర్జ వీనుల సోఁక సంగకము లెల్ల
ముడువులఁ గుంచించి తా నుద్దమింప నెంచెఁ
గడు రయమ్మున జననియంకమ్మునుండి
నైశికార్ధజసింహస్తనంధయమ్ము.

15. హరిణము

శ్లో. కస్తూరికాహరిణ ! ముంచ వనోపకంఠం
మా సౌరభేణ కకుభః స్సురభీకురుష్వ
ఆస్తాం యశో నను కిరాతశరాభిఘాతాత్
ప్రాణాపి హన్త ! భవితా భవతో దురాపః.

మ. హరిదంతంబును సౌరభావృతము సేయంబోకు కస్తూరికా
హరిణంబా ! విపినోపకంఠమును బాయం జూడుమా, తావకో
ద్వరసత్కీర్తి నటుండని మున్నరుకిరాతక్రూరనారాచని
ర్భరపాతమ్ముల మాన్పి ప్రోవఁగలవారల్ లేరు ముమ్మాటికిన్.

శ్లో. రోమంథ మారచయ మందర మేత్య నిద్రాం
ముంచ శ్రమం తదను సంచర రే ! యథేచ్ఛం
దూరే న పామరజనో మునయః కిలైతే
నిష్కారణం హరిణపోత ! బిభేషి కస్మాత్.

చ. విలసితవైఖరిన్ నెమరు వేయుము, మందరమందుఁ జేరి నీ
వలయిక దీఱ నిద్రిఁ గను, మాశల స్వేచ్ఛమెయిం జరింపు మ
వ్వలఁ బలుదవ్వులన్ హరిణబాలక ! మౌనులఁ గాంచి యేల భీ
తిలెద వకారణంబుగ మదిన్ దురితాత్ము లటంచు నెంచుచున్.

16. మర్కటము

శ్లో. హారం వక్షసి కేనాపి
దత్త మజ్ఞేన మర్కటః
లేఢి జిఘ్రతి సంక్షిప్య
కరో త్యున్నత మాసనమ్.

తే. గీ. హీరహారమ్ము వైచినాఁ డేవిశాల
కేవలాజ్ఞుండొ వానరగ్రీవమందు
నాకి మూర్కొని దాని నంతట గిరాటు
వైచి కపి యెక్కె నున్నతభద్రపీఠి.

17. మీనము

శ్లో. వక్రే విధాతరి కథం విపదాం నివృత్తిః
కైవర్తకర్కశకరగ్రహణా చ్చ్యుతోఽపి
జాలే పున ర్నిపతిత శ్శఫరో వరాకః
వ్రిస్త స్తతోఽపి గళితో గిళితో బకేన.

చ. కరము విధాత వక్రగతిఁ గాంచిన చో నె విపన్నివృత్తి? ధీ
వరపరుషైకహస్తములపట్టు దెమల్చెను గాని, జాలకాం
తరమున మీను జాఱి పడెఁ, దల్పెద మెట్టులో బాసి తీరమం
దురికెను గాని చెంగటనె యున్నబకమ్ము గ్రసించె నక్కటా!

18. భేకము

శ్లో. దివ్యచూతరసం పీత్వా
గర్వం నాయాతి కోకిలః
పీత్వా కర్దమపానీయం
భేకో బకబకాయతే.

తే. గీ. నవ్యమాకందరసము పానం బొనర్చి
కోకిలంబులు గరువంబు గొనవు గాని
బురదనీటిని దమ పొట్టఁ బోసికొనుచుఁ
జాడుకప్పలు బెకబెకలాడుఁ గాదె.

19. హేమకారుడు

శ్లో. హే హేమకార ! పరదుఃఖవిచారదక్ష !
కిం మాం ప్రతాపయసి వారశతాని వహ్నౌ
ఆతాపితేన మమ యాతి గుణాతిరేకో
ధూమ స్తవైవ వదనే కిల భస్మపాతః.

చ. అనుదిన ముజ్జ్వలానలశిఖాంతరమం దిడి నన్నుఁ జాలఁ గా
ల్చినను గుణాతిరేకము లశేషముగాఁ గ సమాశ్రయించెడుఁ
నను; బరదుఃఖభావఘటనక్షమ ! యోయికళాద ! నీముఖం
బున కెగయుం గదా పొగయు బూదెయుఁ గుంపటినూఁదు వేళలన్.

శ్లో. హేమ్నః ఖేదో న దాహేన
ఛేదేన కషణేన వా
త దేవ హి పరం దుఃఖం
య ద్గుంజాసమతోలనమ్.

తే. గీ. గుంజతోఁ బాటు తులను దూగుటనె కాని
జాతరూపంబు, దహనంబుచేతఁ గాదు
ఛేదనం బొనరించుటచేతఁ గాదు
కషణములచేతఁ గాదు దుఃఖమ్ముఁ గనుట.

20. రత్నము

శ్లో. నార్ఘంతి రత్నాని సముద్రజాని
పరీక్షకా యత్ర న సంతి దేశే
ఆభీరపల్ల్యంచితపద్మరాగం
త్రిభి ర్వరాటైః విపణంతి గోప్యః.

తే. గీ. పటుతరపరీక్షకులు లేనివసుధయందు
జలధిభవరత్నరాశికి విలువ గలదె?
గోపికలు వెల సేయరే గొల్లపల్లె
నలరుకెంపును మూఁడుగవ్వలకుఁ దులగ.

శ్లో. ఆఘ్రాతం పరిచుంబితం ముహు రహో! లీఢం పున శ్చర్వితం
నిక్షిప్తం భువి నీరసేన మనసా తత్ర వ్యథాం మా కృథాః
హే మాణిక్య! త దేత దేవ కుశలం యద్వానరే ణాముసా
చాంతస్సారనిరీక్షణవ్యసనినా చూర్ణీకృతం నాశ్మనా.

మ. పరిచుంబించెను మూర్కొనెం గొఱికె నాపై మ్రింగ యత్నించెఁ గ్ర
మ్మర నేలం బడవైచె నీరసత పెంపారన్ ప్లవంగం బటం
చర లే! కుందకు రత్నమా! యిదియె భాగ్యం, బశ్మముం బాని యాం
తరసారప్రవిలోకనవ్యసనతన్ దాటించి చూర్ణించెనా?

శ్లో. ఏణాక్షీణాం వరకుచతటే చందనామోదరమ్యే
యస్యైకాంతం విలసిత మభూన్మౌక్తికానాం కలాపైః
సోఽయం గుంజానుఫలవల్లీషో దైవయోగా దిదానీం
భిల్లీకంఠే మరకతమణే! కా మవస్థాం గతోఽసి.

చ. మరకతమా! పటీరవరమంజుపరీమళమేళనంబునన్
బరగుమృగీదృశాపటుఘనస్తనసీమ నుహాణిముత్తెపుల్
సరులఁ బెనంగియున్ విధివశంబద తై గురివెంద పేరులన్
వఱలుచు నందుచుంటె దురవస్థఁ గిరాతవధూగళంబునన్.

21. మౌక్తికము

శ్లో. జన్మస్థలీ వారణరాజమూర్ధా
మహీపతీనాం మకుటే నివాసః
అనాదరం చేత్కురుతేఽనభిజ్ఞో
ముక్తాఫలానా మిహ కోఽపరాధః ?

తే. గీ. సమదవారణకుంభమ్ము జన్మభూమి
వసుమతీపతిమకుటమ్ము వాసభూమి
మౌక్తికమ్ముల యపరాధమ్మ? యెవండొ
వాని నజ్ఞతచేత నవజ్ఞ సేయు.

శ్లో. హరినఖరవిముక్తా రక్తసిక్తా హి ముక్తాః
పరిణతబదరాణీత్యాదరేణోపగృహ్య
సపది సరసి ధౌతాః ప్రత్యభిజ్ఞాయ ముక్తాః
పరికిరతి కిరాతీ హంత! కాంతార ఏవ.

చ. హరినఖరాంతరస్థలవిహారితమౌ వరమౌక్తికావళిన్
గరిరుధిరాభిషిక్తమును గాంచి కిరాతి సరోవరమ్మునన్
పరిణతబాదరంబు లనుభ్రాంతిని ధౌత మొనర్చి యయ్యరో
విరసత మేరమీఱ వనవీథి బిరాన గిరాటు వైచెడిన్.

శ్లో. ముక్తాఫల! త్వా మిభకుంభసంస్థః
పంచాననో ముంచతు మాంసలోభీ
కిరంతు గుంజాభరణాః కిరాతాః
కిం తేన హీయేత మహార్ఘతా తే.

ఉ. కుంజరయూథనాథపృథుకుంభతటీఘటితాత్మమూర్తివై
పుంజికొనంగ నామిషవిపూరితలోభగుణంబు సింహ; మా
గుంజలఁ దాల్చునాటవికకోటియు నీ విరఁజిమ్మునాక! యీ
నెంకలి యేల? మౌక్తికమ! నీవితతార్ఘతకుం గొఱంతయే?

22. కల్పకము

శ్లో. ఔదార్యం భువనత్రయేఽపి విదితం సంభూతి రంభోనిధే
ర్వాసో నందనకాననే పరిమళో గీర్వాణచేతోహరః
ఏవం దాతృగుణోత్కర స్సురతరో స్సర్వోఽపి లోకోత్తర
స్స్యా దర్థిప్రవరార్థితార్పణవిధా వేకో వివేకో యది.

మ. వనరాశిన్ జననమ్ము, దైవతమనఃపాటచ్చరంబుల్ సువా
సన, లౌదార్యము లోకవేద్యము, నివాసస్థాన మెంతేని నం
దనమం, దిట్టివదాన్యశీలతలచేతం గల్పకం బొప్పు; నిం
కను లోకోత్తర మౌను కామ్యము వివేకం బూని దా నిచ్చినన్.

23. వృక్షము

శ్లో. ధత్సే మూర్ధని దుస్సహా దినమణే రుద్దామధామచ్ఛటా
శ్ఛాయాభిః పథికా న్నిదాఘమథితాన్ ప్రీణాసి పుష్పైః ఫలైః
ధైర్యం ముంచసి నైవ నైవ భవతీ శ్శాఖా స్సువిస్ఫారితా
స్తే నాశాసు చ తన్యతే తవ యశస్స్తోమ స్సముజ్జృంభితః.

చ. దినమణిచండధామవితతిం దలఁదాల్తువు గ్రీష్మపీడనం
బున నినుఁ జేరుపాంథులకు మోదముఁ గూర్తువు పండ్లొసంగి; చా
యను దయచేసి; ధైర్యముఁ గుజా! విడనాడవు కీర్తిరాశిఁ దా
ననుదిన మొప్పఁ దావకదిశాయతశాఖలఁబట్టి ప్రాఁకుచున్

శ్లో. ఛాయాభిః ప్రథమం తత శ్చ కుసుమైః పశ్చా త్ఫలై స్స్వాదుభిః
ప్రీణా త్యేవ తరు ర్మహా నితి పథి శ్రాంతై స్సమాగమ్యతే
కో జానాతి యదగ్రకోటరపుటే ప్రత్యగ్రహాలాహల
జ్వాలామాలకరాళఫాలఫలకః క్రూరః ఫణీ వర్తతే.

మ. తొలుత న్నీడలఁ, బూల నాపిదప, మాధుర్యాస్పదానేకస
త్ఫలముల్ పిమ్మట, నీమహామహిరుహోత్తంసంబు చేకూర్పు నం
చెలమిం బాంథులు చేరి; రెవ్వఁ డెఱుఁగుం డీకోటరాంతర్హాలా
హలజాలోగ్రకరాలఫాలఫలకవ్యాళప్రలీనస్థితిన్.

శ్లో. పరోపసర్పణానంత
చింతానలశిఖాశతైః
అచుంబితాంతఃకరణా
స్సాధు జీవంతి పాదపాః.

తే. గీ. వరతరులు దాఁ బరోపసర్పణనితాంత
దుఃఖపావకకీలావికారనిర్మ
లాంతరంగవిభాసితు లగుచు విశ్వ
విశ్వమున సాధురీతి జీవింతు రిపుల.

శ్లో. ధత్తే భరం కుసుమపత్రఫలావళీనాం
ఘర్మే వ్యథాం హరతి శీతభవాం రుజం చ
యో దేహ మర్పయతి చాన్యసుఖస్య హేతో
స్తస్మై వదాన్యగురవే తరవే నమోఽస్తు.

తే. గీ. వందనము పుష్పఫలపత్రభార మూని
పరసుఖార్థము దేహ మర్పణము సేసి
ఘర్మశీతోదితవ్యథాక్రమము మాపి
వఱలు ఘనదాతృగురువు లౌతరువులకును.

శ్లో. శాఖాశతశతవితతా
స్సంతి కియంతో న కాననే తరవః
పరిమళభరమిళదళికుల
దళితదళా శ్శాఖినో విరళాః.

కం. కలపరిమళపరిమిళదళి
కులదళితదళప్రసిద్ధకుజములు విరళం
బులె యౌ; శాఖాశతతత
ములు తరువులు వేనవేలు బో వనిలోనన్.

శ్లో. భుక్తం స్వాదుఫలం కృతం చ శయనం శాఖాగ్రజైః పల్లవైః
త్వచ్ఛాయాపరిశీతలం సుసలిలం పీతం వ్యపేతశ్రమైః
విశ్రాంతా స్సుచిరం పరం సుమనసః ప్రీతిః కిమతోఽ ర్చ్యతే
త్వం సన్మార్గతరు; ర్వయం చ పథికా; యామః పున ర్దర్శనమ్.

శా. ఆయాసమ్ము తొలంగె స్వాదుఫల మాహారించుటం దావక
చ్ఛాయాశీతలవారిపానమున భాస్వత్పల్లవానల్పత
ల్పారోగంబున; నేమనందు సుమనోత్కారంబై కసంప్రీతి; నే
మోయీ! సత్పథవృక్ష! యేగెదం బునర్యోగంబు చేకూఱుకొన్.

శ్లో. మూలం స్థూల మతీవ బంధనదృఢం శాఖా శ్శతం మాంసలాః
వాసో దుర్గమహీధరే తరుపతే! కుత్రాస్తి భీతి స్తవ
ఏకం కింతు మనాగయం జనయతి స్వాన్తే మమాధిజ్వరం
జ్వాలాభి ర్వలయీభవ న్నకరుణో దావానలో ఘస్మరః.

ఉ. నాలస్యపాల! దుర్గమరజాధరసీమ నివాసభూమి, నీ
మూలము బంధనాతిదృఢముం గడుస్థూలము, మాంసలంబులై
వ్రేలును వేలుకొమ్మ లిట భీతియె లే; దయినం సముజ్జ్వల
జ్వాలుఁడు దావపావకుఁడు జాలి నెఱుంగఁ డటంచుఁ గుందెదన్.

24. రసాలము

శ్లో. దిఙ్మండలం పరిమళై స్సురభీకరోషి
సౌందర్య మావహసి లోచనలోభనీయం
భో భో రసాలఫలవర్య! తథాపి దూయే
య ద్గ్రంథిలం చ కఠినం హృదయం బిభర్షి.

తే. గీ. నయనయుగలోభనీయసౌందర్య మూని
మహితహరిదంతచితపరిమళము గల్గి
వఱలితివి గాని మాకందఫల! సహింతుఁ
గఠినగంథిలహృదయంబు గనుట నీవు.

శ్లో. న తాదృ క్కస్తూర్యే న చ మృగమదో నో మలయజే
ఫలే వా పుష్పే వా తవ భవతి యావ త్పరిమళః
భవ త్యేకో దోష స్త్వయి యది రసాలా పరిహృతః
పికే వా కాకే వా గురులఘువిశేషో న గణితః.

చ. ఘనహిమవాలుకావళులు గాని, మృగీమదరాశి గాని, చం
దనమును గాని, నీఫలమునన్ గుసుమమ్మున నున్నసౌరభం
బున కుపమింప నౌనె? యొకపొచ్చెము నీయెడఁ బొల్చు నేమనన్
గనుఁగొన వో రసాల! పికకాకగురుత్వలఘుత్వ తత్త్వముల్.

శ్లో. త్రపాశ్యామా జంబూ ర్దళితహృదయం దాడిమఫలం
న శూలం సంధత్తే హృదయ మభిమానేన పనసః
భయా దంతస్తోయం తరుశిఖరజం లాంగలిఫలం
సముద్భూతే చూతే జగతి ఫలరాజే ప్రసరతి.

మ. ఫలరాజంబు రసాల మీజగతి సంభావింప నేరేడు శ్యా
మలతం దాల్చె; నారికేళహృదయంబా భీతి నీరయ్యె లో
పల; శూలం బభిమానినై పనస చేవ న్నాటె వక్షస్స్థలిన్
దళితం బయ్యె భయంబుచే హృదయ మాదానిమ్మ కం తేనియున్.

శ్లో. యేఽమీ ఆముకుళోద్గమా త్ప్రతిదినం త్వా మాశ్రితా షట్పదా
స్తే భ్రామ్యంతి ఫలా ద్బహిః కథ మహో! దృష్ట్వా న సంభావసే
యేఽకీటా స్తవ దృక్పథం న చ గతా స్తే త్వత్ఫలాభ్యంతరే
ధి క్త్వాం చూత! పరావరావరపరిజ్ఞానానభిజ్ఞో భవాన్.

మ. కలికాసంభవమాది యాశ్రితమె యాఁ గాదా! సదా నీ కయో!
పలుకంబో విది యేమిరా? ఫలబహిర్భ్రాంతాళితోఁ; గీటకా
వళి నీకన్నులఁ గప్పి తావకఫలాభ్యంతర్గతం బయ్యె ని
శ్చలతఁ జూత! పరాంపరావరపరిజ్ఞానానభిజ్ఞాగ్రణీ!

శ్లో. యావత్ఫలోదయముఖ స్సహకారజాతః
ప్రాగేవ కంటకచయేన వృతోఽసి తావత్
ఛాయాపి తే న సులభా ఫల మస్తు దూరే
తన్నిష్ఫలోఽపి హి పరం సుఖసేవనీయః.

తే. గీ. ఓయి సహకారభూజ! ఫలోదయాది
నావృతుఁడ నైతి విటు కంటకాళిచేత
నసులభం బయ్యె ఛాయ, ఫలాస్తి కేమి
నిష్ఫలుఁడ నైన సుఖసేవనీయుఁ డగుదు.

శ్లో. జీర్ణః పర్ణసమూహః
ఫల మపి గళితం నిదాఘేన
మాధవ! తవ కరుణాతః
పున రపి తరుణాయతే చూతః.

తే. గీ. మండువేసవిలో మదురెండ సోఁక
నాకు లెండె, ఫలంబు లీయవని రాలె
మాధవా! నీకృపాదృష్టి మలయునెడల
మరల చూతము తరుణిమై వఱలఁగలదు.

శ్లో. త్వం సామాన్యతరుభ్రమేణ సకలక్ష్మోణీరుహక్ష్మాపతౌ
మాకందేఽపి కిరాత! పాతయ ముధా మాస్మిన్ కుఠారం హఠాత్
ఏష శ్లాఘ్యజనస్య జీవిత, మళివ్యూహస్య బంధు, ర్మధో
స్సర్వస్వం, మకరధ్వజస్య విజయామాత్యః, పికానాం గురుః.

శా. మాకందంబుపయిం గుఠారమును సామాన్యావనీజభ్రమన్
న్యాకల్పింపకురా కిరాత! యదె సూ వాసంతసర్వస్వ, మా
పైకస్వామిగురూత్తముండు, సుమనోబాణప్రధానుండు, సు
శ్లోకానేకజనైకజీవిత, మళిస్తోమాదిబంధుం డగున్.

శ్లో. పుష్టాః ఖలు పరపుష్టాః
పరితో దృష్టా శ్చ విటపిన స్సర్వే
మాకంద! న ప్రపేదే
మధుపేన తవోపమా జగతి.

కం. పుష్టము పరపుష్టము, పరి
దృష్టము సకలావనీజ మెల్లెడలన్ వి
స్పష్టముగ; మధుపధవుఁ డీ
సృష్టి నుపమ నీకు లేమి యెఱిఁగె రసాలా!

శ్లో. ధూమాయితా దశదిశో లలితారవిందా
దేహం దహంతి దహనా ఇవ గంధవాహాః
త్వా మంతరేణ మృదుజాలకలామ్రి! మంజు
గుంజన్మధువ్రత! మధౌ కిల కోకిలస్య.

చ. ఉరవికసజ్జలేజపరితఃపరిభాసురముల్ ప్రధూమధూ
సరితము లయ్యెడిన్ దశదిశల్; దహనక్రియ నిర్దహించు సం
చరదనిలాంకురంబులు వసంతమునన్ బికనాయకోత్తమున్
సరసరణన్మధువ్రతమ! జాలకలామ్రమ! నీవు లేనిచోన్.

ముక్కు తిమ్మన గయశాసనము

శ్రీ. కె. హెచ్. వి. శర్మ.

శ్రీ డాక్టర్ దినేశచన్ద్రసర్కారువారీ సంవత్సర నూతన శిలాశాసన సంగ్రహార్థ ముత్తర దేశమునం బర్యటించుచుండ గయలో గదాధరఘాట్ వద్ద విష్ణుపాదాలయపుగోడపై నీ శాసనము తెలుగు లిపిలోం జెక్కబడి యుండ, దానిప్రతిబింబములను దీసికొనివచ్చిరి. ఈ శాసన మాంధ్రభోజుం డనిప్రసిద్ధి గాంచిన శ్రీకృష్ణదేవరాయలది. దీని కాలము శకాబ్దములు 1444 (వర్తమాన) వృషసంవత్సరాషాఢ బహుళ త్రయోదశీ మంగళవారము; సరియగు క్రీ॥ శ॥ 1521 జూలై 2. పారిజాతాపహరణమును రచించిన ముక్కుతిమ్మన యీ శాసనమును వేయించెను.

మూడు ముఖ్యవిషయములచే నీశాసన మత్యన్తోపయోగకర మైనది. (i) పరరాజ్యమధ్యస్థమునం గృష్ణదేవరాయల శిలాశాసన ముగుట (ii) ఆతని యాస్థానవిద్వత్కవిరత్న మగునంది తిమ్మన దీనిని రచించుట (iii) పారిజాతాపహరణ మందలి పద్య మిం దుండుట.

శ్రీకృష్ణదేవరాయల శిలాశాసనము లింతవఱకు దూర్పున సింహాచలమువఱకు మాత్రమే దొరకినవి. పొట్నూరునొద్ద నాతడు జయస్తంభము వేయించిన ట్లనేకశాసనములు గ్రంథములు దెల్పు చున్నవి గాని యాపొట్నూరెచ్చటనున్నదియో మఱియు నచ్చటి శాసనములలో నేమిగలదో యింకను స్పష్టముగం దెలియరాదు. ఉత్కల దేశపు గజపతులనుమాత్ర మెదిర్చి యోడించినట్లు ప్రసిద్ధము. ఉత్తర హిందూదేశము ముఖ్యముగ గయ యాకాలమునం దురుష్కాక్రాన్తమై యిబ్రహీంలోడి యధీనమున నుండెను. దక్షిణదేశసార్వభౌము డగు కృష్ణరాయలు వానినైతిని సంపాదించి కాని వానిని జయించిన గాని

వానిరాజ్యమునం దనుగుపెట్టుట సాధ్యము గాదుగదా! ఆప్రాంతపు రాజులతో నెట్టిసంబంధము గల్గిన ట్లెంతవఱకే యాధారములును లేవు. ప్రస్తుత శాసన మాతని విజయశాసన మని చెప్పదుంకుటచే దీని నాధారముగఁ గృష్ణదేవరాయలు గయనుఁగూడ జయించి శాసనము వేయించె ననుట యత్యంతసాహసము కాఁగలదు.

సుప్రసిద్ధపుణ్యక్షేత్రములు పరరాజుల వశమునం దుండునపుడాయారాజుల యనుమతిని బొంది స్వయముగ దర్శించుట లేదా ప్రతినిధుల నంపుట గాని ఱఠాచార మొక దుండెడిది. అట్టి యాత్రానమయముల వారివారిశాసనములుగూడ నాపుణ్యక్షేత్రములఁ జెక్కఁబడుచుండెడివి. తూర్పుగాంగవంశజుఁడగు ననంగభీమునిశాసనములు రెండు[1] చోళరాజులయధీనములో నుండు కాంచీపురములో నరుణాళ్ పెరుమాళ్లయాలయములోఁ గలవు. కాకతిగణపతిరుద్రాంబలకాలమున దక్షారామమున రాజాధిరాజను పేర చోళులశాసనములు మూఁడు[2] గలవు. అట్లే త్రిపురాన్తకము కాకతీయులవశమున నుండ చోళరాజగు కులోత్తుంగ రాజేన్ద్రుని శాసన మొక[3] డచ్చట గలదు. ఇట్లింకను గొన్నియుదాహరణలు[4] పేర్కొనవచ్చును.

సువిశాలసామ్రాజ్యమును స్థాపించి సకలైశ్వర్యముల ననుభవించుచు శ్రీకృష్ణదేవరాయలు హైందవసాంప్రదాయానుసారముగఁ దన మాతాపితల సుకృతార్థమై కాశీప్రయాగక్షేత్రములకు తనకుమారుగఁ దనయాస్థానకవీశ్వరుఁడగు ముక్కుతిమ్మన ననిపి యుండవలెను. లేదా యాత్రార్థ మరిగిన తిమ్మకవియే తనప్రభుకీర్తిని శిలాక్షరములుగ వేయించి యుండవలెను. ఇట్టిది యాత్రావిజయశాసనము గాని యుద్ధవిజయశాసనము కానేరదు.

---

1 Annual Reports on Epigraphy Nos. 444 and 445 of 1919.
2 South Indian Inscriptions. Vol IV Nos. 1019, 1033 and 1118.
3 Annual Reports on Epigrophy No. 201 of 1905.
4 Epigraphia India, Vol XXxl Pages 100 f. f.

శ్రీకృష్ణదేవరాయల యాస్థానమున నష్టదిగ్గజము లనిప్రసిద్ధి వడసినమహాకవులలో నందితిమ్మన యొకఁడు. ఈతఁడు వాలువేలనియోగి బ్రాహ్మణుఁడు. కౌశికగోత్రుడు. ఆపస్తంబసూత్రుడు. నందిసింగనకును తిమ్మాంబకును బుత్రుఁడు. ఈతఁడు రచించిన పారిజాతాపహరణము నాధారముగఁ బై విషయము లన్నియుఁ దెలియును. ప్రస్తుత మీశాసన మొక్కటి దప్ప మఱి యేయితరశాసనము లీకవి వింతవఱకు బయల్ప డలేదు. సాధారణముగ నీకవిని ముక్కుతిమ్మన యని వాడుదురు; శాసనమునందు కూడ నిట్లే వ్యవహరింపబడినది.

అష్టదిగ్గజము లనిపేరు పొందినకవీశ్వరులలో నింతవఱ కల్లసాని పెద్దన ముక్కుతిమ్మనలవి మాత్రమే శాసనములు దొరకినవి. అల్లసానిపెద్దన శిలాశాసనము లణ్ణియూర్[5] (దక్షిణ ఆర్కాడుజిల్లా) కోకటం[6] (కడపజిల్లా) మేల్పాడి[7] (చిత్తూరుజిల్లా) లలో గలవు. ఈతడుకృష్ణదేవరాయల యనంతరము కూడ గొంతకాలము జీవించియుండె నని తెల్పుటకు రెండుచాటుపద్యములు గలవు గాని యవి యెంతవఱకు విశ్వాసార్హము లని పండితులు శంకించుచున్నారు. అందొక పద్యమునం దాతఁడు

"కోకటగ్రామ ద్యనేకాగ్రహారము లడిగిన సీమలయందు నిచ్చె"-నని చెప్పుకొనినాఁడు. పైని జూపిన శాసనములు వరుసగ కరి-వాచిసీమ, గండికోటసీమ, తన్నై ఫూండిసీమలలోని వగుటచేఁ గృష్ణరాయలరాజ్యము నందలి వివిధసీమలలో నాతని కగ్రహారము లిచ్చె ననుట సుస్పష్టము; కాగఁ బై చాటుపద్యపు యథార్థము నిశ్చయింపఁబడఁగలదు. కేవల మగ్రహారము లిచ్చుటమాత్రమే కాక యణ్ణియూర్ (దక్షిణఆర్కాడు జిల్లా) శాసనములో కృష్ణదేవరాయ లాతనికి కరివాచిసీమ నంతయు

5 Annual Reports on Epigrapey No 623 of 1915
6 Ibid Nos 715 and 716 of 1926
7 Ibid No 105 of 1921

(ఇది తమిళమున గలదు.)

నాయంకరముగ (గవర్నరు) పాలించుటకిచ్చినట్లు గలదు. ఆంధ్రకవులలో నిట్టిగౌరవము పొందినవాఁడు మఱియొకఁడు లేఁడనవచ్చును.

ఇఁక ముక్కుతిమ్మన తనపారిజాతాపహరణమునందు

"కృష్ణరాయక్షితీశ
కరుణా సమాలబ్ధఘనచతురంత యాన
సమహాగ్రహార సన్మానయుతుఁడ"నని చెప్పుకొనినాఁడు.

దురదృష్టముచే నాయగ్రహారము లెవ్వియో యింతవఱకుఁ దెలియువారమె! ప్రస్తుతశాసనమైనను గయవద్ద నుండుటచే నావిషయము దెలిసికొనుటకవలే యవకాశము లేదు.

[8]కడపజిల్లాయందలి తిప్పలూరునం దొకశాసనములో నాగ్రామమంతయు శ్రీకృష్ణదేవరాయలు తనయష్టదిగ్గజకవీశ్వరులకు ధారవోసినట్లు గలదు. దురదృష్టముచే నాశాసనమునం దాకవీశ్వరులనామములు పేర్కొనఁబడలేదు.

అల్లసానిపెద్దన తనమనుచరిత్రమున హరికథాసారమునఁ గూడ శఠగోపయతిని గురువుగా స్తుతించి కోకటాగ్రహారమునకు శఠగోపపురమని పేరుపెట్టి శ్రీవైష్ణవులకు దానమొసంగెను. చెంగల్పట్టుజిల్లా చిన్నకాంచీపురపు రెండుశాసనముల[9]లో నొకశఠగోపజియ్యరు పేర్కొనఁబడినాఁడు. ఈతఁడు పెద్దనసమకాలికుఁ డగుటచే నీతఁడే పెద్దన పేర్కొనిన యాతనిగురు వని నిశ్చయింపగలము. కోకటమును శ్రీవైష్ణవులకు దానమిచ్చుట; అణ్ణియూర్ విష్ణ్వాలయమును బునరుద్ధరించుటను పెద్దన వైష్ణవమతాభిమాని యనుటకు నిదర్శనములుగాఁ జూపవచ్చును.

తిమ్మకవి పారిజాతాపహరణమునందు

" శివపరాధీనమతి

8 Annual Reports on Epigraphy No. 282 of 1937-38.
9 Annual Reports on Epigraphy Nos. 474 and 533 of 1919.

యఘోరశివగురుశిష్యుండ''వని చెప్పుకొనినాఁడు. కడప జిల్లా పుష్పగిరి చెన్నకేశ్వరాలయాన్తరాళమండపముదిగువున నొక శాసనము[10]లో నొకయఘోరశివాచార్యులయ్యవారు పేర్కొనఁబడినారు. దీని కాలము క్రీ. శ. 1501 డిసెంబరు 12. ఈతడు తిమ్మకవికాలమువాఁడగుటచే తిమ్మకవి తనగురువుగా చెప్పుకొనిన యఘోరశివాచార్యులితఁడే యని నాతలంపు.

శ్రీకృష్ణదేవరాయలు తన దండయాత్రాదిసమయముల నప్పుడప్పుడు కవీశ్వరులను దనతోఁ దీసికొని పోవుట గలదు. అట్టిసమయముననే పెద్దన కృష్ణాతీరము బెజవాడ మల్లికార్జునదేవుని సన్నిధియందు కోకటగ్రామమును ధారపోయుట[11] జరిగినది. మఱియు నాతని మనుచరిత్రములోని యాఖేటవర్ణనముగూడ కొంతవఱకు దీనికి తార్కాణము. అట్లే కృష్ణదేవరాయలు స్వయముగ గయకేఁగినట్లు ప్రబలనిదర్శనములు దొరకినఁగాని యాతనితో దిమ్మకవిని దీసికొని వెళ్ళినాఁడని చెప్పజాలము.

శ్రీవీరేశలింగంపంతులుగారు తిమ్మకవినిగూర్చి "అల్లసానిపెద్దనయొక్కని విడిచినపక్షమునఁ గృష్ణదేవరాయ లీతనినే యెల్లకవులకంటె నధికముగా గౌరవించుచు వచ్చె నని'' వ్రాసియున్నారు. రాయ లీతనిని గయ కంపుటను బట్టి యావిషయ మింతియు తేటతెల్ల మగుచున్నది.

పారిజాతాపహరణద్వితీయాశ్వాసాంతపద్య మొక డీశాసనమునం దుండుటనుబట్టి క్రీ. శ. 1521 నాటికే తిమ్మకవి పారిజాతాపహరణ రచన ముగించి యుండె నని నిశ్చయముగాఁ జెప్పఁగలము. ఒకచిన్న కందపద్యములో శ్రీకృష్ణదేవరాయచరిత్రసారాంశ మంతియు చక్కగా నిమిడి యున్నది.

---

10 Ibid No. 307 of 1905-
11 Ibid ; Part II, para 82, page III of 1926-27.

శాసన మూలము

1. స్వస్తి శ్రీ జయాభ్యుదయ శా
2. లివాహన శక వర్షంబులు
3. గరరర అగు నేటి వృషనం
4. వత్సర ఆపాఢ బహుళ గకె మ
5. శ్రీమన్మహారాజాధిరాజ రాజ
6. పరమేశ్వర వీరప్రతాప వీర
7. కృష్ణదేవ మహారాయులు
8. వేయించిన విజయ శాసన
9. ము॥ తిరుమలదేవివల్లభ క
10. రుణామయహృదయ రాజశం
11. కరవ ఈశ్వరనరసభూపురందర
12. వరనందన యిాశా
13. బాపద ననము
14. ప్రవర § ముక్కు
15. గండ్డాం తిమ్మయ
16. శా[13] వ్రాసెను.

---

[12] దీనినిపరికటించుట కనుజ్ఞ నొసంగిన గవర్నమెంటు ఎపిగ్రాఫిస్టువారికి నేను కృతజ్ఞుడను.

[13] పారిజాతాపహరణము; ద్వి. ఆ. 105.

§ ఇచ్చట నొకశిల్పము చెక్కబడి కలదు. అది స్పష్టముగ నేమైనది చెప్పలేకున్నాను.

కళాపూర్ణోదయము - విద్యావిషయప్రసక్తి

రచయిత: బొడ్డుపల్లి పురుషోత్తము

సాహిత్యము లోకవృత్తప్రతిబింబము. కవులు 'భావాంబరవీథి విశ్రుతవిహారు'లయ్యు వారి కావ్యములయందు వారికి నిత్యానుభవైక వేద్యమైన తమ కాలపుసాంఘిక వాతావరణము ప్రత్యక్షముగనో పరోక్షముగనో ద్యోతకమగు ననుట సత్యము.

కళాపూర్ణోదయము సూరనార్యుని యద్భుతసృష్టి. సర్వలక్షణలక్షితమైన యొక మహాప్రబంధముగ నాతఁడు దానిని సృజించెను. అట్టి యాతని కావ్యప్రపంచము నాధారముగాఁ గొని యాకాలపువిద్వాంసుల, విద్యార్థుల జీవితవిధానములు, తద్విశిష్టతలు విస్పష్టముగఁ గొన్ని గుర్తింపనగును.

శిష్యులు సదా గురువుననుసరించి వర్తించుచు వారి సేవాకలాపములయందు నిమగ్నులై యుందురని మణికంధరుఁడు నారదుననుసరించివచ్చుటనుబట్టి యూహింపనగును. ఆచార్యానువర్తియగు నంతేవాసి తన భావుకతాపరిమితినిబట్టి తానుగాంచు రమణీయదృశ్యములు వర్ణించుటయు, నందులకు గురువుప్రశంసించుటయుఁ గద్దను విషయము, మణికంధరుఁడు కలభాషిణిని "తమిపూఁదీఁగెల"యను పద్యమున వర్ణించుట, నారదుఁడు "బళిరా! సత్కవివౌదు"వని ప్రశంసించుటనుబట్టి యూహించుట సహజము.

విద్యార్థులమేధను బరీక్షించునాచారము విద్వాంసులయందుఁ గలదని, నారదుఁడు కలభాషిణిపై "ఏకసంతన"గ్రహించిన మణికంధరుని దండకమును బఠింపుమని కాంక్షించుటనుబట్టి తెల్లము. విద్యార్థులు చక్కనివివేచనము కలవారని, వారు తా మభ్యసించినవిద్యకు ఫలముగ కొంత స్వతంత్రాలోచనాప్రతిపత్తిని గల్గియుండురనుటకుఁ గలభాషిణి

"పావంగ ముత్తెపుసరుల్" "చలువగల వెన్నెలల" యను పద్యము లాధారములు.

విద్యాభ్యాసమునకు వయసుతో నిమిత్తము లేదు. ఎంతటి విద్వాంసుఁడయ్యు "స్పర్ధయా వర్ధతే విద్యా!" యను సూక్తి ననుసరించి, పాటివారితోఁ దత్సంబంధమగు స్పర్ధకల్గి తన వైదుష్యమును పెంపొందించుకొనుటకుఁ బ్రయత్నింతురు. ఇందులకు నారదుఁడు శ్రీకృష్ణాంతఃపురమున వీణావాదనకళావిశేషములఁ గఱచుట కేతెంచుట సాక్ష్యమిచ్చుచున్నది. కొందఱు కొన్ని సంవత్సరములలో నార్జించిన విద్యావిశేషములను, సమర్థులగుగురువు లత్యల్పకాలములో సమర్థులగు శిష్యులకుఁ బ్రసాదింపఁగలరు. మణికంధరుఁడు కృష్ణభగవానుని యనుగ్రహమున నారదకలభాషిణులార్జించినవిద్య నచిరకాలమున నార్జించెను. ఎంత నేర్చినను, గురువులెంత ప్రశంసించినను నిజమైనవిద్యార్థులు దృప్తియు నాత్మప్రత్యయమును లేక వేఱువేఱు విధముల తామార్జించిన విద్యాఘనతను బరీక్షించుకొందు రని, నారదుఁడు కలభాషిణిని శ్రీకృష్ణాంతఃపురమున కంపినదానినిబట్టి యాలోచింపనగును.

నారదతుంబురుల వృత్తాంతమానాఁటి విద్వాంసులమనఃప్రవృత్తులను సుస్పష్ట మొనర్చును. లక్ష్మీపురుషోత్తముల కేకాంతమునఁ దుంబురుఁడు తనకళాచణత్వమును బ్రదర్శించి వారిచే సత్కరింపఁబడుట, నారదునకు మత్సరము కలిగించి, తాను నట్టిమహాసత్కారమునకర్హుఁడుగా నగుటకుఁ దప మాచరించి ద్వాపరమున శ్రీకృష్ణసాన్నిధ్యమున సంగీతకళావిశేషరహస్యము లెఱుంగునట్లు వరము బడయుట, విద్యాసాధనమునందు తత్కాలమునఁ గలవిశేషాభిరతిని సూచించును.

విద్వాంసులు నిండుకుండ లనియు, నవరసములకుఁ దగినట్లే తమపాండిత్యమును బ్రకటింతు రని కవి నారదునిమూలమున తత్కాల విద్వాంసులమనఃప్రవృత్తు లెట్లుండెనో మాత్రమే కాక, ఎట్లుండవల

యునో కూడ చక్కనిజాతీయములలో నెట్లు నడిచెనో తిలకింపఁదగి యున్నది.

కం. తమవిద్య నెవ్వ రేమా
 త్రముఁ గనఁజాలుదురు వారిదండను దన్మా
 త్రమ ప్రకటింతురు బుధు లు
 త్తములమహిమ నీరుకోలఁది తామర సుమీ.

కం. ఇటు గాక విను జనంబుల
 పటిమకు నెక్కుడుగ విద్య వచరించుట యె
 క్కుటి విఫలముగాదే యొ
 చ్చుటఁ జెవిటికిఁ బట్టునట్టి సంకునుబోలెన్.

గురువులు తమశిష్యుల యభిరుచులనుబట్టి వారివారిసంస్కారములను బట్టి విద్యాభ్యాసానంతర మనుసరింపవలసినపథకము నుపదేశింతు రని నారదుఁడు మణికంధరుని వీడ్కొనుఘట్టమును బురస్కరించుకొని చెప్పవచ్చును. మణికంధరుఁడు తపోభిలాషాయత్తచిత్తుఁడైనట్లు గ్రహించిన నారదుఁడు:—

కం. నీసంగీతవిశేషా
 భ్యాసము సఫలముగ విష్ణుఁ బరమేశ్వరు వ
 త్యాసక్తితోడఁ బాడుచు
 వేసరక భజింపు మెల్ల వేళలయందున్.

అనియు,

 "విద్యలందెల్ల సంగీతవిద్య మిగుల
 నుత్తమముగాదె? యిది పురుషోత్తమునకు
 నర్పితం బగునేని నేమని నుతింతు"ననియు నుపదేశించును. కవి యిచ్చో నారదునిముఖమున కళారహస్యమునే వెల్లడించుచున్నాఁడు. భగవానుఁడు సకలకళామయుఁడు. నిఖిలరసామృతమూర్తి. అతని

యఖండచిత్కళాంశములే యీజగత్తున నెలయునమస్తకళలు. అట్టియీ కళోపాసనము నాధారముగావించుకొని నిఖిలకళామూర్తిస్వరూపస్వభావవిలసనములను గుర్తించి యవిరళవేద్యాంతర మైనబ్రహ్మానందమున మునిఁగి తన్నుఁదా ధన్యము గావించుకొనుటయే సారస్వత్యము.

సూరనార్యుఁడు సుగాత్రీశాలీనోపాఖ్యానసందర్భమున మణికంధరునిముఖమున నాకాలపువిద్యాధికులు షడ్దర్శనపారగు లనియు, వారు "సమర్థనసమర్థకృతార్థప్రదీప్తమతు"లనియు తెలిపెను. ఇంకను నతఁడనేకవిద్యాసంబంధము లగునంశములను వివరించెను. అవి తత్కాలపరిస్థితులే యని యూహించుట కెట్టియభ్యంతరమును నుండదు.

వైష్ణవవిద్యాంసులు శైవశైవీత్వభావమును జర్చచేయుటను గవి విపులముగ వర్ణించెను. ఆనాఁటికవులకు "హరిస్తవేచ్ఛ" మిక్కుటము. అట్టియిచ్ఛ'విశ్వహితార్థ'మని వైష్ణవవిద్వాంసులు భావించుటలో వింతలేదు. అట్లు హరిస్తవపర మైనకవన మల్లుకవికి "నిష్ఫలముగాకున్న నీక నొకమేనక, దప్పక యొదవు తిరంబుగ, నప్పరముని పరమభక్తి"యని వైష్ణవుల యాశంసనము.

మణికంధరుఁడు కాశ్మీరములోని'శారదాపీఠము'నందలి విద్యావిధానమును, విద్యార్థుల (బ్రహ్మచారుల) విద్యాభ్యాసమును గనులకుఁ గట్టినట్లు రెండుసీసపద్యములలో వర్ణించెను. కవికాలమున నిట్టివిద్యాపీఠములు దేశమునం దెక్కువగా నున్నట్లు దీనిచే ద్యోతక మౌను.

చతుర్విధవేదాధ్యయనము, గృహ్యసూత్రనిపాఠము, శబ్దశంత్రోపచయము, జ్యోతిషము, ధర్మశాస్త్రము, ఉభయమీమాంసలు, తర్కము, యోగము, సాహిత్యము నానాఁటివా రభిమానముగఁ నభ్యసించువిద్యలు. బ్రహ్మచారులపఠనవిధానమును, గురువుల పరమనియమవృత్తిపరత'ను గవి స్వకీయవాక్యములందు తెలిసికొనుట ముదావహము.

సీ. పద వర్ణ సౌష్ఠవ ప్రకటనం బెంతయు
నింపుమీఱంగ రువ్వెచ్చి యచ్చి
తగ నుదాత్తాది భేదములు గెంటక పర్వఁ
గను బొమ్మచేష్టలఁ గఱపి కఱపి
యొసనెడలఁ గవళ్లఁ దడఁబడకుండంగ
గుఱుతులు మదిఁ బాదుకొలిపి కొలిపి
నిజశిష్యులలో బుద్ధిసిలక విస్వరములు
పలికిన బుగ్గలు నులిమి నులిమి

గీ. రొక్కమండపమున నుజ్జ్వలబ్రహ్మవ
ర్చసముతోడ బ్రహ్మచారులకును
బరమనియమవృత్తిపరత వేదముఁ జెప్పు
చున్నయట్టి యొక్కయొజ్జఁగంటి.

ఈవర్ణన మెంతిసహజమనోహరము! కవి యిట్టిదృశ్యములు ప్రత్యక్షముగ జూచి వర్ణించినవే కాని యూహాజనితములు కావు. భారతీయవిజ్ఞానసర్వస్వాయి లగునిట్టి వేదవిద్యాపీఠములు నేఁడభ్యసించు వాఁడు లేక మూలఁబడి జీర్ణము లగుచున్నవి కదా! ఆనాటి బ్రహ్మచారుల యాకృతి, వస్త్రధారణము, వారి వేషభాషలును గవి విపులముగ వర్ణించి మనకనులకుఁ గళ్యాణ మెట్లు గల్గించుచున్నాఁడో చూడుఁడు:-

సీ. మెఱుఁగాఱుముంజియు, మేనికోమలికంబుఁ
గడు దిట్టగుణము గుల్కెడు మొగంబు
పసుపుగోచులరొప్పు బ్రహ్మతేజంబును
జారుకృష్ణాజినధారణంబు

తళుకుజన్నిదము మేధావిబొట్టును జిన్ని
పట్టెవర్ధనమును జుట్టికేడుపు
మొలనంకయుంగరంబులసొంపు దండవుఁ
గోలయు సన్నపు వ్రేలుసిగయు

ఆ. వె. "నొప్పు బ్రహ్మచారి ...."

ఇట్టిపవిత్రమూర్తి లీవిజాతీయనాగరికతాప్రభావమున మృగ్య మగుట హైందవసంస్కృతి కంటుకొన్నకళంకము. పింగళిసూరనార్యుని కాలమువఱకును నిట్టివైదికవిద్యాపరతంత్రత విస్తృతముగ నున్నట్లు తత్కావ్యగతవిద్యావిషయికప్రసక్తినిబట్టి తెలిసికొననగును.

ఓం తత్సత్.

★

కాళహస్తి మాహాత్మ్యము—ఇతివృత్త పరిశీలనము

శ్రీ వి. జి. కృష్ణమాచార్యులు, ఎమ్. ఏ.

ధూర్జటి తద్వంశ్యుఁ డగులింగరాజకవిచేఁ 'కృష్ణరాయకిరీటకీలితమణిగణార్చితపదాబ్జద్వయశ్రీవహించి'[1] నవాఁడుగాఁ బ్రస్తుతుఁడు. కుమారధూర్జటియుఁ గృష్ణరాయవిజయమున రాయల మనోజ్ఞసభ ధూర్జటి నన్నుతింపఁబడుటను సంస్మరించినాఁడు.[2] ఈప్రమాణము లనంతరకాలికము లగుటహేతువుగా ననుమానింపఁబడవిచో ధూర్జటి కృష్ణదేవరాయల యాస్థానమునకుఁ జెందినవాఁ డనులోకప్రసిద్ధికి నిర్వాహ మేర్పడి యానేఁడు పదునాఱవశతాబ్ది పూర్వార్ధమున జీవించినవాఁ డగును.

"లింగరాజకవి తాను రచించిన పెదకాళహస్తిమహాత్మ్య మను పండ్రెండాశ్వాసముల కావ్యము శివరహస్యసంగ్రహ మను నితిహాసమం దలి యుత్తరభాగమున నూటయిర్వదియధ్యాయములలో వర్ణింపఁబడిన కాళహస్తిమహాత్మ్యకథ కనుసరణ మని స్పష్టముగా వక్కాణించినాఁడు".[3] క్రీ. 1893 వ సంవత్సరములో వేంకటగిరిప్రభువు వగు రాజా శ్రీ ముద్దుకృష్ణయాచేంద్రులచే శ్రీమహర్షి శ్రీ వేదవ్యాసప్రణీతాష్టాదశపురాణపరిగణిత శ్రీశివపురాణాంతరిత శివరహస్యాంతర్గత కాళహస్తిస్థల మాహాత్మ్యము ప్రచురింపఁబడినది. 'అందలికథలు లింగరాజకవికృత గ్రంథమందలికథలు నొక్కటీరున నున్నవఁట'.[4] ఆగీర్వాణగ్రంథమునకును ధూర్జటి వ్రాసినకావ్యమునకును సంబంధము చూపట్టుటలేదు. లింగరాజకవి

"ఏను కాళహస్తిమహిమం
బనుపమమై వెలయు మును షడధ్యాయికథ
దెనుఁగునఁ గావ్యముగా నొన
ర్చెను పెదధూర్జటికవీంద్రశేఖరుఁ డనఘా".[5] యని వక్కాణించి

నాఁడు. ఈమూఁడధ్యాయములకథ యేదియో యెఱుఁగరాదు. శివరహ
స్యాంతర్గత కాళహస్తిమాహాత్మ్యమందలి తొలిమూఁడధ్యాయములలోని
కథ యనరాదు. ఏలయన సంబంధము లేదు గాన.

పై హేతువులచే నాలుగాశ్వాసములుగా ధూర్జటిచే రచింపఁబడి
న కాళహస్తిమాహాత్మ్యకావ్యసామగ్ర్యమునకు మూలము గనరా దని
స్పష్ట మగుచున్నది. అందలి కొన్నికథలు సమూలములు, సుప్రసిద్ధ
ములు నని నిరూపింపవచ్చును. ప్రథమాశ్వాసము కాళహస్తిపురవర్ణన
ముతోఁ బ్రారబ్ధము. నారాయణవనము రాజధానిగాఁ బరిపాలించు
చున్న యాదవభూకాంతునిభక్తిఁ దెలియఁ బూని పరమశివుఁడు జంగ
మరూపియై నారాయణవనరాజవీథిలోఁ దిరుగుచుండెను. ఒకదాసి
యింట నామెచే నాహ్వానింపఁబడి విడిసెను. ఆమె
యాదవ, భూనాయకుఁ జేరగింపఁ బోయెడువేళ
దా నయి పళ్లెర మిడియెను, దాసఁ గదా యనక తపసితగులున' 1-44
నుండి యతనికోపమునకు గుఱియై కృత్తవేణీభార యైనది. యాదవరాజు
జంగమునిమహిమవలన నామెకబరీభారసంకలితయగుట నెఱిఁగి యాతని
దర్శించి వసిష్ఠునితపమునకు ఫలముగా శివుఁడు కాళహస్తి వెలయుట
వినెను. తదనంతరము మాయాజంగముఁడు యాదవభూకాంతునకు
సువర్ణముఖరీజననప్రకారము వివరించెను. (అ. 1-పద్య 103-164).
స్కాందపురాణమునందలి ద్వితీయఖండ మగు వైష్ణవఖండమున వేంక
టాచలమాహాత్మ్యము నలువదియధ్యాయములలో నభివర్ణింపఁబడినది.
అందు ఏకోనత్రింశోధ్యాయము తొలిశ్లోకమునుండి ముప్పదియైదవయ
ధ్యాయము పదియవశ్లోకముపర్యంతము సువర్ణముఖర్యావిర్భావమాహా
త్మ్యములు వర్ణింపఁబడినవి. ఇరువదితొమ్మిదవ యధ్యాయమునఁ
జోరులు ధేనువు నపహరింపఁగా విప్రుఁడు తద్దానయనార్థము పార్థుని
వేఁడుట, అతఁడు ధర్మజునిశయ్యాగారము నాయుధములకొఱకుఁ బ్రవే

శించి పూర్వ మేర్పఱుచుకొన్న నియమము ననుసరించి తీర్థాటన మొన ర్చుట కాతని యనుజ్ఞను బొందుట వర్ణింపఁబడినవి. ఈ యధ్యాయము నందలి కథ ప్రకృతగ్రంథమునఁ గానరాదు. ముప్పదియవ యధ్యాయ మునఁ గిరీటి భరద్వాజున సువర్ణముఖరీమాహాత్మ్యమును దెలుపవలసి నదిగా వేడుట వివరింపఁబడినది. ఏకత్రింశోధ్యాయమున శంకరవివాహ ప్రక్రియ, అగస్త్యదక్షిణదిగ్గమనవర్ణనము నొనర్పఁబడినవి.

వృషభాంకో జగత్స్వామీ వివోఢుం సర్వమంగళామ్
ప్రాప్తో హిమవదావాసమ్ ఓషధీప్రస్థనామకమ్. అధ్యా 31-16
తచ్ఛాసనాత్ సమాజగ్ముః స్థావరాణి చరాణి చ
భూతాని భూతనాథస్య కల్యాణ మభినందితుమ్. 31-17
తద్భూరిభారసంభగ్న భూమి రుత్తరసంశ్రయా
నిమ్నతా మాయయౌ యావత్పాతాళమాస్థితా. 31-18
నిర్భారలాఘవా దస్మాత్ భృశం దక్షిణగామినీ
ఊర్ధ్వం గతా చ తం దృష్ట్వా సర్వేషా మభవ ద్భయమ్. 31-19
జ్ఞాత్వా తం వికృతిం భూమే ర్దృష్ట్వాగస్త్యం మహేశ్వరః
ఇత ఏహి మహాప్రాజ్ఞే త్యుక్త్వా వచన మబ్రవీత్. 31-20
అగతేషు సమస్తేషు భూతే ష్వత్రి వసుంధరా
తద్భారేణ సమాక్రాంతా వికృతిం చ సమాగతా. 31-21
తద్భువః సామ్యకరణే త్వ మర్హసి మహామతే
ఋతే త్వా మత్రి హి త్వత్తః పరే నైత త్క్షమం భవేత్. 31-22

పై శ్లోకములందలి విషయము నాధారముగఁ జేకొని ప్రకృతగ్రం థమున సువర్ణముఖరీజననప్రకారవివరణ మారబ్ధము.

తనపెండ్లిఁ జూడఁగ దక్షిణదిక్చరాచరభూతములు హిమశైలమునకుఁ
జనుదేర నుత్తరాశాభూమి గ్రుంకి దక్షిణభూమి కడునొడ్డ గొడవుగాఁగ
నెగసిన నిది మాన్పనీవైన నేనైనఁ గాని సమర్థులఁ గాన మెందుఁ

బొమ్మన్న ఘటసూతిభూతేశ్వరునియాజ్ఞఁదలమోఁచియుల్లాలు దాను గదలి
వింధ్యపర్వతగర్వంబు విఱుగఁద్రొక్కి
గౌతమీకృష్ణవేణ్యవగాహనములు
సేసి శ్రీశైలనాథుదర్శించి జ్యోతి
సిద్ధవటనాథుఁ గొల్చి విచ్చేయునపుడు 1-108

ద్వాత్రింశోధ్యాయమున నాకాశవాణి యగస్త్యుని మహానదీప్రవర్తనమునకుఁ దప మాచరింపవలసినదిగా నర్థించుట, మును లగస్త్యు నట్లే ప్రార్థించుట వివృతములు.

ఆకాశవాణ్యువాచైనమ్ అగస్త్యం జపతాం వరమ్
నదీహీనో హ్యయం దేశమ్ ప్రసిద్ధోఽపి న శోభతే 32-3
జ్ఞానవిజ్ఞానవిముఖః సాకార ఇవ భూసురః
దీక్షేవ దక్షిణాహీనా జ్యోత్స్నాహీనేవ శర్వరీ 32-4
న విభాతి నదీహీనా పృథ్వీయం భూసురోత్తమ !
ప్రవర్తయ నదీమ్ కాంచిత్ లోకానామ్ హితకామ్యయా 32-5

బొంబాయి వేంకటేశ్వరముద్రణాలయప్రచురిత
స్కాందపురాణము వాల్యము 2.

మునులున్నైత మదేవిధముగా నగస్త్యుని బ్రార్థించిరి. తెలుఁగునఁ గుంభసంభవుఁ డీక్రిందివిధముగా వితర్కించినాఁడు.

“మఱియు నమ్మునీశ్వరుండు గణేశ్వరభైరవాదుల గొల్చి మునీశ్వరులసన్నిధిని నిల్చి చంద్రికాకందళితంబులుగాని నిండుఁజందురుచందంబున మందాకినీసుందరం బగుపుణ్యనదీప్రవాహంబు లేనికతంబున నిమ్మహాస్థలంబు దుఃఖంబు నావహించుచున్నయది. పరమేశ్వరు నుద్దేశించి తపం బొనర్చి యిక్కడ నొక్కనదిఁ బ్రవహింపఁజేయవలయునని యీసంకల్పంబు నిర్విఘ్నంబుగా ననుగ్రహింపుఁడని వారలచే ననిపిం

చుకొని దక్షిణకైలాసగోత్రింబునకుఁ జతుర్యోజనయామ్యత్రంబున రాత్రించరదిశాభాగంబున నొక్కమహాశైలంబుఁ గని" 1-117

తప మొనరింతు గాక హిమధామకిరీటునిఁ గూర్చి తన్మహో
త్కృపఁ బ్రవహించుఁ గాక భవకిల్బిషవిద్విషదభ్రసింధు వీ
విపులజనంబు లెల్లఁ గను వేడుక బొందఁగ నంచుఁ బల్కె న
త్తపసి కభీష్టసూచనవిధాయక వాక్యము నభ్రవాణియున్. 1-120

మూలమున నభోవాణి కుంభసంభవుని గోరినది. తెలుఁగున నదభీష్ట సూచనవిధాయక వాక్యముఁ బల్కినది. పిమ్మట సువర్ణముఖర్యావిర్భావమును గోరి యగస్త్యుఁ డొనర్చినతపస్సు వర్ణింపఁబడినది. వ్యాసుఁ డావిషయమును (అధ్యా 32 శ్లో 25) నుండి వర్ణించినాఁడు. తెలుఁగులో నావర్ణనము విపులమే గాదు రుచిరమును. దేవత లగస్త్యునితపస్సుచే వెలువడిన హుతాశనకీలలవలనిబాధ దుస్సహముగాఁ బరిణమింపఁ బ్రహ్మను దన్నివారణార్థము ప్రార్థింప నాతఁ డగస్త్యునకు సాక్షాత్కరించి గంగానయనము సాధించెను. (అథాగస్త్యాశ్రమం ప్రతి చతుర్ముఖాగమనమ్, అథాగస్త్యప్రార్థనయా గంగాం ప్రతి చతుర్ముఖ చోదనా, అథాగస్త్యసమీపే స్వాంశత్వేన గంగాకృతనద్యుత్పత్త్యభ్యుపగమః) ధూర్జటిగ్రంథమున శంకరునియాజ్ఞచే బ్రహ్మ లోపాముద్రావల్లభునకు సాక్షాత్కరించి యాతనియభీష్ట మెఱిఁగి యభ్రగంగానది నఖండగతిఁ బ్రవహింపఁజేసెను. సువర్ణముఖరీనామనివృత్తి రెండుగ్రంథములందును సదృశమే!

సువర్ణ మివ లోకానామ్ భాగధేయా దియం నదీ
నీతా భువ మగస్త్యేన ముఖరీకృతదిఙ్ముఖా 33-6
తస్మాత్ యాస్యతి విఖ్యాతిమ్ సర్వలోకాభినందితామ్
సువర్ణముఖరీనామ్నా ధామ్ని కైవల్యసంపదః 33-7

నావుఁడు దమ్మిచూలి గగనంబుఁ గనంగొనఁగా సువర్ణశో
భావిభవంబుతో బహుళభంగమహాముఖరత్వసంపదన్
దేవనదీర్ఘురంబు ననుదెంచినఁ గాంచి నిరించి తద్గుణ
శ్రీ వెలయంగ సువర్ణముఖరీప్రథ దానికిఁ గల్గఁజేయుచున్. 1-140

అనంతరము వేంకటాచలమాహాత్మ్యమున సువర్ణముఖరీమహిమానువర్ణనము, సువర్ణముఖరీస్నానకాలనిర్ణయము, అగస్త్యతీర్థాదివర్ణనము, సువర్ణముఖరీకల్యాణదీసంగమము వర్ణింపఁబడినవి. తత్ప్రసంగ మాంధ్రమునఁ గానరాదు. పైవివరణముచే నీభాగము రేఖామాత్రముగా నాధారము గలదనియుఁ బెక్కుస్థలముల మూలనిరపేక్షముగాఁ గవి ప్రవర్తించినాఁడనియు వర్ణనములను విస్తరించినాఁడనియు స్పష్టమగుచున్నది. (ఆ 1-108-164)

ద్వితీయాశ్వాసమున భారతీదేవితోఁ గాలధర్మము విచారింపక ధాత మదనకేళీపరవశుఁ డగుటచే నాతనికి ముప్పదివేలరక్కసు లుదయించుటయు వారు వింధ్యాద్రికి నేగి ప్రజలఁ బీడింప సర్వంసహాదేవత చెప్పిన రోషపరవశుఁ డగుటచే నాతని కుగ్రుఁడు జన్మించుటయు వివరింపఁబడినవి. ఉగ్రుఁడు పితాజ్ఞచే నాముప్పదివేలరక్కసులను సంహరించెను. తరువాత కోపించినబ్రహ్మచే దహింపఁబడెను. పై కారణములచేఁ బుత్రహత్యానంతానహైన్యదోషములను బొందినవిధాత వానిఁ బాపుకొనుటకై కాళహస్తి దప మాచరించి ఋభువుని శివునికరుణచేఁబుత్రునిగాఁ బడసెను. (2-1-90). పైకథాభాగమునకు మూల మున్నట్లుగాఁ దోఁచదు. అనంతరము కపటజంగమాకారుఁ డగుగౌరీశుఁడు శ్రీకాళహస్తీశ్వరుఁ డనునామ మేర్పడినపరికారమును వివరించెను. కృతయుగవేళ నొక్కమర్కటకకీటము కాళహస్తీశ్వరాలయమున ననేకతంతుసద్మనిర్మాణముఁ గావించుచుఁ బొద్దులు వుచ్చుచుండెను. శివుఁడు చెలఁదినేమముఁ బరీక్షింప దీపశిఖకీలల నానద్మముల నశింపఁజేసిన నది తద్దీపి

కానలశిఖావిసరంబులఁ గ్రావ యత్నింప నతఁడు సాక్షాత్కరించెను. చెలఁది కోరినట్లు తన తేజములోపలఁ గలిసికొన నైక్య మొసర్చెను. (2-95-103) కథ భిన్నము గాని యీయుదాన్నాథము బసవపురాణమున స్మరింపఁబడినది.

ఇచ్చటఁ దొల్లియు నేనుంగుతోడఁ
జెచ్చెరఁ బోరడే చెలఁది యెట్లనిన
హరుఁ డెండఁ గాలెడి నసుచు నచ్చెలఁది
పరువడిఁ దనమూలు దెరచీరభాతిఁ
దిరిగి వచ్చిన వృక్షతృణగుల్మలతలఁ
బురికొల్పి మీఁదఁ గపోతముల్ దీర్చి
కరువుఁ బ్రతిష్ఠించి గంటము వేది
విరచించి శిఖరంబుఁ గర మొప్ప నిలిపి
ద్వారబంధంబులుఁ దగినవాకిళ్ళు
నారంగగర్భగృహాదులు దీర్చి
యకలంకకరవీరముకుళప్రభాతి
ప్రకటించి దేహళీబంధంబునందు
రమణీయశతపత్రదళాబ్జపంక్తు
లమరుపూజాప్రబంధానేకరచన
గావించి చెలఁది దీర్ఘకాలంబు భక్తి
భావనమై శివుఁ బాయక కొలువ
హరుమీఁదఁ జెలఁది ము న్నల్లినమూలు
గరి యంత నేతెంచి కాంచి కోపించి
"పాయక శివుమీఁదఁ బాదొట్రు వెట్టి
పోయెడు నిది యేమి పురువాకో" యనుచు
ఘనకర్ణచలితసంగతమారుతమున

బొనరినపాదొట్లుఁ బోవంగఁ ద్రోచి
వెండి తాఁ దెచ్చినతుండాంతరమున
నిండాగు మొగలేటినిర్మలాంబువుల
నంబికాధవునకు నభిషేక మార్చి
యింబులఁ గుంభస్థలంబుపైఁ బెట్టి
తెచ్చినకలువల పచ్చఁదామరల
నిచ్చటఁ బూన్చుచు నిటలలోచనునిఁ
గరియును నిట్లు త్రికాలంబు గొలువ
నరుదెంచి చెలఁది దా నాగ్రహం బంది
"కమనీయలీల నాకట్టినగుడియు
నమరుమదీయనిత్యార్చనావలియు
నెట్టికర్మియొ చెర్చి యేఁగెడు నింక
నిట్టిశివద్రోహ మెట్లు సైరింతు"
ననుచు నొక్కెడఁ బొంచికొని యుండ గజము
ననుదెంచి కోపించుచందంబు సూచి
యంతరాంతర మించుకైనఁ దలంప
కంతఁబరిచ్ఛేదియై యుపాయమునఁ
దుండాగ్రమునఁ జొచ్చి తొలుచుచుఁ జెలఁది
దండిమ దేభంబుతల కెక్కి చంపె."

పాల్కురికి సోమనాథునిబసవపురాణము పుట. 82.
వేటూరిప్రభాకరశాస్త్రిగారి పరిష్కరణము.

చెలఁదివృత్తాంతము తరువాత కాలసర్పము నేనుఁగును శివసాయుజ్యము పొందినప్రకారము వివరింపఁబడినది. (ఆ 2- ప 109-160) హస్తి 'మాలూరశాఖలు నాళీకకహ్లారకుముదపుష్పంబులు గోసి తెచ్చి' (2-110) పూజించుచుండెను. ఫణి యేనుఁగుపెట్టినవెల్ల బోఁద్రోచి

మణుల గౌరీవల్లభు నారాధించుచుండెను. ఇరువురకుఁ దీవ్రక్రోధ ముద యించినది. ఆలయమున క్రొకసాఁడు తా మొనర్చినపూజ లేనిచో నా యపకారమును జేసినవానిని శిక్షించుటకో, మడియుటకో సన్నద్ధులై వచ్చిరి.

"తుండాలంబు కరంబు సాఁప ఫణిరాజు న్మెచ్చి నాపూజ భ
ర్గుం డీవేళ ననుగ్రహించె నని యుత్క్రుంగ్రోళ్ళతో నెక్కి యు
ద్దండక్రీడఁ దదీయకుంభకుహరస్థానంబునం ద్రిమ్మరన్
గొండ ల్గూలఁగ నెత్తి మొత్తుకొని దిక్కు ల్మ్రొట్ట గీపెట్టుచున్".

రెండును మరణించి శివసాయుజ్యము పడసినవి. ఈకథ బసవపురాణ మందలి చెలఁడివృత్తాంతముతోఁ గొంతకుఁ గొంత సంవదించుచున్నది.

కన్నప్పకథ తెలుఁగునాట ప్రసిద్ధము. శ్రీనాథుఁడు

"పన్నీట గంధజలమున
సన్నయతిల్లప్రథానుఁ డభిషేకింపన్
గన్నప పుక్కిటనీటన్
గన్నయురోచికము వాయఁ గలకంఠనకున్" భీమఖండము 1-53

అని కన్నప్పవృత్తాంతమును స్మరించినాఁడు. పాల్కురికిసోమనాథుని బసవపురాణమునం దుడుమూరికన్నప్పకథ గలదు. కన్నప్పవృత్తాంతము క్రీ. 1070 నుండి 1108 లోపల రచింపఁబడిన దని చెప్పఁబడుచున్నతమిళగ్రంథ మగుపెరియపురాణమునఁ గలదు. ప్రకృతగ్రంథమునఁ దృతీయాశ్వాసము (ప 1-130) లో నీవృత్తాంత మభివర్ణింపఁ బడినది. కన్నప్ప యనుతిన్నని జన్మభూమివర్ణనము, తిన్నని జననము, తిన్నఁడు విలువిద్య నభ్యసించుట, తిన్నఁడు పరిజనంబులతోఁ గూడి వేటకు వెడలుట యను వర్ణనాత్మకభాగములు బసవపురాణనిరపేక్షములు. (ఆ 3 ప 1-53)

"ఒకవేళఁ దిన్నఁ డాఖే
టకఖేలావ్యసనరతుల డస్సినవాఁ డై
వికచప్రసూనవకుళ
ప్రకరంబులనీడ నొంటిఁ బడి నిద్రింపన్" 3_54

స్వప్నమున శివుఁడు సాక్షాత్కరించి మొగచేటివనిపాపమున శివలింగ మున్న దని వచించెను. ఆతఁడు మేల్కన్నంతలో నొక్కయేకలము లుబ్ధకులయత్నము వారించి యేగుచుండుటఁ గాంచి 'ధనుఃకాండోల్ల సత్పాణియై' దాని వెన్నాడెను.

'అలయించుచుఁ దిన్నఁడు దన
కలలోపలఁ గన్న శివుని గనుఁగొనుదాకన్
జలమునఁ గొని చని యన్యో
కల మప్పు'(3-61)డదృశ్య మయ్యెను.

ఈకల్పనము బసవపురాణమునఁ గనరాదు. తిన్నఁడు శివలింగమునకు సేవఁజేసెను. (65-73) తిన్ననిఁ గని బోయలు దుఃఖించిరి (74-84). బసవపురాణమున వారు పరితపించుట లేదు. తిన్నఁడు శివుని కనుదిన మాహార మొసఁగెను. (85_102) శివబ్రాహ్మణుఁ డాలయమందలి రోఁతలఁ గని చింతించెను. (94-102) శివుఁడు తిన్ననిభక్తిని శివబ్రాహ్మణునకుఁ జూపెను. వారద్విజుఁడు.

"నీకష్టం బది గానీ
నా కాపాపాత్ము జెప్పినం బదిలత్వల్
లేకున్న విడుతుఁ బ్రాణము
నీకై కూ డుగ్గబట్టి నీలగ్రీవా" 3-101
అని తా నూరక యుండినఁ
గని తారాధిపకళాశిఖామణి చేతో
జనితాదరమున నతనికి

విని తాత్పర్యంబు సంభవింపఁగ ననియెన్ 3-102
శరశప పడనేటికి మది
శివగోచర ! నీకు నన్నుఁ జెం చొరఁడు శ్రుతి
వ్యవహారేతరమతమునఁ
దవిలి మహాభక్తిఁ గొలువ దయ పుట్టుటయున్ 3-103
అకిరాతునిపూజ నంగీకరించి
నాఁడేఁ దద్భక్తి నీవును నేఁడు చూతు
గాని నా వెన్కదిక్కునఁ గానకుండ
నడఁగియుండుము తడయక యతఁడు వచ్చు 3-104

బసవపురాణమునఁ దపసితో శివుఁ డీక్రిందివిధముగా వచించినాఁడు.

"అట్లు నేఁడును వాఁడు నరుదెంచె నేని
యెట్లునఁ జంపక యేఁ బోవ ననుచు
వెనుకదిక్కునఁ బొంచికొని నవిరాపమునఁ
దనపొడ నూపక తపసి యున్నెడను
గన్నప్ప దేవునిఘనముగ్ధతయును
సన్నుతభక్తియు సంస్పృహత్వంబుఁ
దపసికిఁ జూపంగఁ దలచి శంకరుఁడు
విపరీతగతిఁ ద్రినేత్రిపరీతమైన
వదనంబు ధరియించి వలపలికంట
నుదకంబు గాఱంగ నున్న యుత్తరిని" పుటలు 82,83.

శ్రీ వేటూరిప్రభాకర శాస్త్రిగారిపరిష్కరణము.

తిన్నఁడు పరమేశ్వరునేత్రరోగమునకుఁ జికిత్సలఁ గావించుట, శివుఁడు తిన్ననికిఁ బ్రత్యక్షమగుట యనునవి బసవపురాణప్రకృతిగ్రంథసాధారణములు. పైవిచారముచేఁ గన్నప్పకథలో ధూర్జటి చేసినమార్పు లల్పము లనియుఁ బ్రధానకథాసంబంధులు గావనియు నెఱుఁగనగును.

తరువాత మధురాపురరాజాస్థానిం గవిశేఖరుండు శివునిచేం గుష్ఠవ్యాధిగ్రస్తుండుగా శపింపంబడి సుబ్రహ్మణ్యుని దయవలనం గాళహస్తీశ్వరు సేవించి తత్సాయుజ్యమును బడయుట వర్ణింపంబడినది. (3-131-220). ఈనత్కీరవృత్తాంతము తిరువిళయాడల్ (Tiruvilayadal Puranam) లోని యాభాగము ననుసరించి యున్నదంట! కావచ్చును. శ్రీవావిళ్ళరామస్వామిశాస్త్రిచేం బరిష్కృతమై యాదిసరస్వతీనిలయముద్రాక్షరశాలలోం గ్రీ. 1884 వ సంవత్సరమునం బ్రకటింపంబడిన హాలాస్యమాహాత్మ్య మనుగీర్వాణగ్రంథమున నత్కీరప్రసంగ మున్నది. పాండ్యదేశమున దుర్భిక్షము గలుగుటచేత 'నాపురిమూల, స్థానహరద్విజుండొకండెం, డేనియుం బోం దలంచిన న్మహేశుండు కరుణాన్' (3-156) పాండ్యభూపతిమీంద శృంగారరసానుబద్ధముగా శ్లోకమును లిఖించి యిచ్చినాండు. గీర్వాణగ్రంథమున బ్రహ్మచారి వివాహమునకొఱకు ధనము గావలె నని యభ్యర్థింపంగా శివుం డట్లొనర్చిన ట్లున్నది. నత్కీరుం డాక్షేపించి శప్తుం డగుట యుభయగ్రంథసాధారణము.

అథ ప్రాహ స నత్కీరః క్రుద్ధాశీవిషసన్నిభః
గంధస్వాభావికో నాఽస్తి కేశ స్యేతి మమోదితమ్ (అ 58 శ్లో 50)
సింధురరాజగమనాధమ్మిల్లబంధంబు సహజగంధం బని యుండుటంజేసి

> కానికి నవ్వుచు నృపసభ
> లో నత్కీరుండు పలికె లోకము నగదే
> పూనుకొని సహజగంధము
> వేసలికిం గల దటన్న వేయుతెఱంగులన్.

(కా. మా. 3-157, 158.)

తరువాతికథలో గీర్వాణగ్రంథమునకు సంబంధము గానరాదు. ఈలీల స్కాందపురాణాంతర్గతహాలాస్యమాహాత్మ్యమున కనుసరణము లగు పచ్చకప్పురపుతిరువేంగళనాథుని చొక్కనాథచరిత్రము మున్నగువాని యందుం గలదు. చతుర్థాశ్వాసమునం దొలుత మధురాపురము వాస

స్థానముగాఁ గలిగినగాణిక్యజలధిమాణిక్య మగుమాణిక్యవల్లి కిరువురు కూఁతు లుదయించి పణ్యధర్మము పట్టుపడక శైవధర్మమును నెఱవేర్చుచుఁ గాళహస్తిని దర్శించి శివునివలన నిశ్శ్రేయసమును బడయుట వర్ణింపఁబడినది. (ఆ 4 ప 1-138) ఊర్ణనాభ గజ వ్యాళములపూర్వజన్మవృత్తాంతము వివరింపఁబడినది. (ఆ 4 ప 139-176) తరువాత తపమ్మునకు మెచ్చి సాక్షాత్కరించినశివుని పార్థుఁడు పాశుపతాస్త్రకైవల్యములను గోరఁగా వాఁడు

"సాయుజ్యసామ్రాజ్యసౌఖ్య మిఁక జన్మంబు
నందునందవు బంధుహరణమునకుఁ
గాంక్షఁ జేసితిగావఁ గలియుగంబున మృగ
హంతవై పుట్టి శైలాటవులకు
నాఖేటకార్థమై యరిగి యన్మనామ్రిప
మగుదివ్యలింగంబు నచటఁ గాంచి
దేహమోహంబు విడిచి సందేహముడిగి ... ...
భక్తి భజియించి శామితపదము గాంతు" 4-197

నని యనుగ్రహించినాఁడు. అతఁడే తిన్నఁడు. తిన్నఁడు పూర్వజన్మమునఁ బృథాతనూజుఁ డనుకల్పనము నవీనము గాని కిరీటి పాశుపతాస్త్రలాభమును గోరి తపస్సుచేయుట ప్రాచీనవృత్తమే. భారతము అరణ్యపర్వము (ఆ 1 ప 300-335) లో నీవస్తుకథనము గలదు. పాశుపతాస్త్రప్రదేశమును మాత్రమే భారతమందుఁ బాండవమధ్యముఁడు వాంఛింపఁ గాళహస్తిమాహాత్మ్యమున ముక్తిరమణీహృదయేశత్వమును గోరినట్లు కల్పింపఁబడినది.

ఈగ్రంథమునకు మూలము కర్తచే నుద్ఘుష్టము గాలేదుగాని యెడనెడఁ గాళహస్తిమహిమము పురాణప్రసిద్ధ మని యాతఁడువక్కాణింపలేకపోలేదు.

ఈచందమ్మునఁ దమ్మిచూలికథ గౌరీశుండు చెప్పంగ ధా
త్రీచక్రేశుఁడు సాక్కి క్రముక్కి యనియెన్ శ్రీకాళహస్తీశతా
ప్రాచుర్యంబు పురాణసిద్ధముగ నెప్పాటన్ జగన్నాయకుం
డాచంద్రార్కముగా ధరించె నివి నా కాద్యంతముం జెప్పవే. 2-91

నటన్నీలకంఠంబును విలసితశివంబును నాశ్రితలూతావాతాశమాతంగ కిరాతంబు నై యేవంకఁ జూచిన శంకరాకారన్మరణకారణంబై పవు న్నతశిలావిలిఖితఖతలంబునుచతుర్భుజచతుర్ముఖశగమఖావధినిర్జరలోచ నాగోచరంబును మునిజనభాగధేయంబును ననపాయిసుఖప్రదాయకం బును బురాణవాణీప్రణీతమహిమంబును గణనాతీతప్రభావంబును నై యురులింగవముల్లానంబు ననుకరించుదక్షిణకైలానంబు కన్నెదుటంబొడ గన్నె. (4–100)

1 శ్రీ కో. పద్మనాభశాస్త్రి, ర. వేంకటసుబ్బయ్యగారలు కాళహస్తి మాహాత్మ్యమునకురచించిన పీఠిక పు 4

2 ... ... మీపెదతాత చాల వన్నుతిఁ గనెఁ గృష్ణరాయల మనోజ్ఞసభ ఆ 1 ప 29.

3 ఆయితిహాసంబునందలి యుత్తరభాగంబునందు భాస్వన్నిరూఢిఁ కాళ హస్తిమహత్త్వకథ నూటయిర్వదియధ్యాయములఁ జెలువమరు చుండు కా. మా. పీఠిక పు 5.

4 కా. మా. పీఠిక పు 5.

5 కా. మా. పీఠిక పు 4.

★

ప్రాచీనకాల శిల్ప చిత్రలేఖనములు

శ్రీ విశ్వనాథ నరసింహం

(సంపుటి 46—5 సంచిక తరువాయి)

మహారాణి యాదంతిములఁ జూచి యత్యంతలజ్జాశోకములనంది హృదయము వ్రీలి మరణించెను. అగజాధిరాజు మఱియొకజన్మమున బుద్ధుఁడై నాఁడు. అసూయాపరురాలగు నారాణికూడ బుద్ధసంఘములో నొక భిక్షుకిగా జననమొంది మనమున శాంతి వహించెను.

వేదయుగమందలి ఋషీశ్వరు లరణ్యమృగముల నెట్టివానినైన సాధుతత్త్వములుగాఁ జేయసమర్థులై యుండిరని మనకు విశదమగును. కణ్వమహాముని ఆశ్రమము వర్ణించుచోటి నన్నయభట్టు

శ్రవణసుఖంబుగా సామగానంబులు
చదివెడు శుకముల చదువు దగిలి
కదలక వినుచుండు కరులును కరికర
శీతలచ్ఛాయ తచ్ఛీకరాంబు
కణముల చల్లని గాడ్పునపడి వానిఁ
జెంది సుఖంబున్న సింహములును
భూసురవ్రవరులు భూతబలుల్ తెచ్చి
పెట్టు నీవారాన్నపిండతతులు
కడఁగి భక్షింప నొక్కటఁ గలసియాడు
చున్నయెలుకలు పిల్లులు నొండు సహజ
వైరివర్గంబులయు సహవాసమపుడు
చూచి మునిశక్తి కెంతేయు చోద్యమంది.

అని వర్ణించెను. ఆరీతిగానే 'సాంచి' యందు నారణ్యమృగము లెల్ల నన్యోన్యసుహృద్భావమున బుద్ధదేవు నారాధించుటకుఁ గలిసికొనుట

చిత్రింపఁబడినది. సాంచి నిర్మాణములలోని కళాసృష్టి హిందూశిల్ప మగును. అందలి వివిధశిల్పవిన్యాససౌందర్యాదుల నెక్కుడుమంది కళావిమర్శకులు వివిధరీతుల స్తుతించిరి.

అప్సరసలఁబోలిన స్త్రీరూపశిల్పంబు లసంఖ్యాకములుగా 'సాంచి' శిల్పమున గాన్పించుటచేతి పాశ్చాత్యపండితులు అజంతాగుహలలోని దేవీమూర్తుల సౌందర్యముచే నాకర్షింపఁబడిన కళావేత్త లాసౌందర్యమూర్తులనే 'సాంచి' స్థూపనిర్మాణమునందు జూపిరని యభిప్రాయపడిరి. మొత్తముమీఁద నారమ్యరమణీరూపకల్పనములు దేవీమూర్తి నర్చించు హైందవసంప్రదాయముగా నెంచవగును.

సాంచీస్థూపమున, శ్రీమహావిష్ణు నవతారమగు బుద్ధభగవానునికి పద్మనిర్మాణచిహ్నము కానిపించుచున్నది. శ్రీదేవి యొక్క జలజముపై నిలచియున్నట్లును ఆమెపై నేన్గులు పవిత్రోదకంబుల నభిషేకించుచున్నట్లును గాంచనగును. మధ్యనున్న శిలానిర్మాణములలోఁగొన్నింట గుంపులుగుంపులుకా జనులును జంతురూపములును గూడ గన్పించును. అచటి రంగము లంతఃపురములో అరణ్యములో నిర్ణయింపరాదు. జాతకకథానిర్మాణము లనేకములు కూడ గోచరించును.

అమరావతి అను శిథిలమైనపట్టణము ప్రాచీనశిల్పకళానిలయము గుంటూరుమండలములో కృష్ణవేణీ పవిత్రప్రవాహమునకు దక్షిణముగా నియ్యది నిర్మింపఁబడెను. అందలి స్థూపనిర్మాణము చాల ప్రఖ్యాతమగును. అందు విశదమగు శిల్పకళానిర్మాణములు బుద్ధభగవానుని జీవితమును తెలియఁజేయుచున్నవి. ఆంగ్లేయులు లండనుపట్టణములోని వస్తుప్రదర్శనమందిరమునకు కొన్ని శిల్పములు నచటనుండి తరలించుకొని పోయిరి. మఱికొన్ని చెన్నపురివస్తుప్రదర్శనమందిరమునందు భద్రపఱుపఁబడినవి. ఆశిల్పనిర్మాణకాలము హియానుత్సాంగు అను చైనాయాత్రికుని కాలముతోను అరబ్బీభూగోళశాస్త్రజ్ఞుఁడగు 'రహీ' అనువాని కాలముతోను సమముగా నిర్ణయింపఁబడినది.

బౌద్ధమతి మీ దేశమున నశించినతరువాత నాస్థలము శైవమతావలంబకుల క్షేత్రస్థలముగాఁ బరిగణింపబడుచున్నది. అమరావతిలోని శిల్పనిర్మాణములవలన భూగర్భశాస్త్రజ్ఞులు విశదీకరించిన యంశములనేకము లున్నవి. దక్షిణద్వారమున కొన్ని త్రవ్వటముల భూగర్భశాస్త్రజ్ఞులు సాగించిరి. శిథిలములయిన కట్టడముల పునాదులు నిటు కనోడలు, చలువరాతి నిర్మాణములు గూడ బయల్వెడలినవి. అయిననవి యున్నియును శిథిలము లయినవి. దక్షిణద్వారమునొద్ద నొకచిన్న స్థూప మున్నది. లోహనిర్మాణములయిన కొన్ని స్వరూపము లచటనుండి త్రవ్వి తీయఁబడినవి. ఆస్వరూపములు బుద్ధునిసంపూర్ణాకారము లగుటలో సందేహ మేమియును లేదు. ఆస్థూపనిర్మాణమునకుఁ జుట్టును పరిదక్షిణభూమి మూఁడడుగుల యారంగుళముల వెడల్పుగ నున్నది. ఆస్థూపసమీపమున హెచ్చుజనసమ్మర్ద ముండినట్లు నిదర్శనములు కానవచ్చుచున్నవి. అమరావతిని దర్శించిన కవు లెందఱో ప్రాచీనవైభవమును గూర్చి యుచ్చైస్స్వరంబున గాన మొనర్చిరి. ఈనాఁడుకూడ నట్టి యుద్రేకము గూర్చుచున్న శిల్పరచనాకౌశలంబు లాబౌద్ధమతవ్యాప్తి గలకాలమున నెంతహెచ్చుగ నుండెనో చెప్ప నలవికాదు. విభవ సం॥ శ్రావణ 'భారతి' మాసపత్రికలో శ్రీ వం. వెంకటసుబ్బయ్యశాస్త్రి గారీ రీతిని నుడివిరి.

"బుద్ధహృదయమ్మువలె స్వచ్ఛములును మిన్నుల
స్నిగ్ధములునైన శశికాంతిశిలలు ప్రాచ్య
శిల్పవిద్యానరస్వతీస్మృతు లివెల్ల
వ్యక్తపఱచెడు నీపూర్వవైభవమ్ము."

"ఇది బుద్ధాకృతి యుట్టిశాంతిరస మెందే గల్గినన్ దానికి
య్యది గా నొప్పు జనుఃస్థల న్నిమ్నచ్ఛట నాయంశన్ను రంజిల్లుచు
న్నది యుద్ధంబునఁ దన్నుఁ దాను గని యానందంబున న్మగ్న నె
మ్మదితోఁ జేతులుఁ గాళ్ళు దుర్బలములై మానక్ స్వకీయక్రియల్"

బాఘ్ చిత్రములు.

పురాణములలోఁ బ్రాచీనభూపాలకుల సౌధవర్ణనములలోఁ జిత్రశాల లుండుట విదితము. కావున నాయాసౌధములలోఁ గొన్ని యగారములు చిత్రకళారచనల భద్రపఱచుటకై ప్రత్యేకింపఁబడె నని మనకుఁ దెలియుచున్నది. ఆయాకోటలు, సౌధములును గాలవిలీనమై పోవుటచే నాచిత్రశాలలలో నెట్టిచిత్రములుండియుండెనో మనకు తెలియరాకున్నది. అయినను మహావేశులగు కళావేత్తలును భౌతికసౌఖ్యములఁ బరిత్యజించిన సన్యాసులును ఏకాంతములగు పర్వతగుహారములలో నిర్మించిన శిల్పములేమి, చిత్రరచనలేమి, యెండవానల కెదురుపడనందున నేటికింగూడ నిలిచియున్నవి. అట్టివానిలో నజంతాశిల్ప చిత్రనిర్మాణములఁగూర్చి యీవఱకు వివరింపఁబడినది.

గ్వాలియరు సంస్థానమున అజ్మేరాజిల్లాలోని 'బాఘ్' అను గ్రామమునందలి చిత్రరచనలఁగూర్చి క్రీ. శ. తలిసెట్టి రామారావుగారు విభవభాద్రపద 'భారతి' మాసపత్రికలో ముచ్చటించిరి. చిత్రరచన బరిశీలించిన నాచిత్రములు అయిదారు శతాబ్దములనాటి 'అజంతా' రచనలఁ బోల్కి వహించియున్నవి. బాఘ్ విహారములు తొమ్మిది. అవియన్నియుఁ గలసియుండక సుమారు ఏనువందల గజముల పర్వతభాగము నాక్రమించియున్నవి. అందలి రెండవవిహారమును పాండవులవిహార మందురు. కొంతిభాగము శిథిలమయినను పద్మము, వ్యాఘ్రము మున్నగుచక్కని శిల్పనిర్మాణము లం దుండె నని తెలియుచున్నది. ద్వారదేశమున పరివారసహితుఁడైన బుద్ధభగవానుని యాకృతి కలదు. 'హాత్తిఖాగా' అను నేనుఁగుల చావడి మూఁడవవిహారము. అది మిగుల విశాలమై భిక్షుకుల నివాసముకొఱకు ప్రత్యేకించఁబడినట్లున్నది. కొంతభాగ మిందు శిథిలము. కొలఁదిగా బుద్ధవిగ్రహములందు గనపడును. నాల్గవవిహారమునందుఁ జిత్తరువులుండుటచేతగానోవు రంగ్ మహాలు అని పిలుచుచు

న్నారు. అది విశాలమై శిల్పసౌందర్యమున నాకర్షణీయముగానున్నది. మిగిలిన విహారములలోఁ జెప్పఁదగిన విశేషములు లేవు. ఏడు, ఎనిమిది, తొమ్మిది విహారములు శిథిలములు. మొకటి విహారమునఁగూడ శిథిలభాగములు మిగిలినవేకాని శిల్పవిన్యాసములు కానరావు.

సనాతనహైందవచిత్రకారులును శిల్పులునుగూడ గజనిర్మాణమును చక్కఁగా నొనర్చియుండిరి. ఈవిషయమున అజంతా సాంచీ మొదలగు చిత్రనిర్మాణములకు బాఘ్ చిత్తరువులు తుల్యములుగా నున్నవని తెలియనగును. అందు గుఱ్ఱపురౌతుల తరువాత ఆరేన్గులును మూఁడశ్వచిత్రములును కలవు. ఒక దంతావళముపై పురుషశ్రేష్ఠుఁ డొకఁ డధిరోహించిన ట్లున్నది. పుష్పాలంకృతమగు శిరోవేష్టనము కూడ నాతని శిరమునం దమరింపఁబడినది. హస్తము పద్మాలంకృతమై యున్నది. సమీపమున నొక చామరధారియగు సేవకుఁడు కలఁడు. మఱియొకఁడు ఛత్రమునుబట్టిన ట్లూహింపనగు.

అచటి చిత్రములు విశేషముగఁ బ్రపంచవ్యవహారమునకు సంబంధించినవిగా నున్నవి. హల్లీసకనృత్యము, ఉత్సవము మొదలగునవి నిదర్శనములు. విహారములయం దిట్టిలౌకికచిత్రరచనకు మహాయానబౌద్ధమతము కొంత సాయపడి యుండవచ్చును. అజంతా చిత్తరువులవలె నీచిత్రరచనలలోఁగూడ రేఖావిన్యాస మత్యంత రమ్యము. చిత్రనైశాల్యమునందు బాఘ్ అజంతాను మించె ననవచ్చును. హల్లీసకమునందు నాట్యము, సంగీతము, చిత్రరచన అను మూఁడు కళలును కలసి యుండుటచే నాచిత్రములు సౌందర్యవిరాజితస్త్రీమూర్తులతోఁ గూడిన కళాగుచ్ఛము లన నగును. ఈచిత్తరువులఁ దిలకించిన సనాతనహిందువులతోఁ గలసి మెలఁగినట్లు మన మానందించి పరవశుల మగుదుము. వారి సాంఘిక మతదీక్షలు మనల నాకర్షించును.

అశోకచక్రవర్తి కాలములో శిల్పనిర్మాణప్రశస్తి మిగుల వృద్ధి జెందినది. మొట్టమొదట స్తూపనిర్మాణమునందు శిల నుపయోగించుట ప్రారంభమగుట యాకాలమునం దగుట శిల్పచరిత్రమున నాకాలము ముఖ్యఘట్టమగును. జగద్విఖ్యాతమగు సారనాథ్ స్తూపస్తంభము నాల్గు సింహముఖములు గల్గి మధ్యమున చక్రమునం దాలుకొని యున్నది. చక్రము నలువైపులను నాలు జంతురూపములు గజాశ్వసింహ పుంగవము లున్నవి. స్తంభములు చక్కని నగిషీపనిగలిగి యున్నవి.

మఱియు బారాబార్ కొండలలో అశోకుని కాలమునాటి శిలామంటపములు కనుగొనఁబడినవి. ఆకొండలలో 'సుదామ' గుహయందు వలయాకారముగల మహాలును దానిని అనుసరించిన చిన్నమహాలును ప్రక్కద్వారప్రదేశములతో గూడియున్నవి. ఆయశోకుని స్తూపనిర్మాణమే ప్రస్తుతజాతీయచిహ్నమగు ధర్మచక్రముగా మనప్రభుత్వమువారు స్వీకరించిరి. గయాక్షేత్రమున నొక ప్రత్యేకదేవాలయము బోధివృక్షమునకు సంబంధించిన నిర్మాణ మున్నది.

పద్మాకార గోపురములు.

పద్మాకారమగు గోపురనిర్మాణము హైందవశిల్పనిర్మాణములలోఁ గానంబడు సాధారణదృశ్యము. కావ్యసృష్టియందును చిత్రరచనలయందును గూడ పద్మములను పద్మపత్రములను పేర్కొనుటయుఁ జిత్రించుటయు విదితవిషయములు. సూర్యోదయ సూర్యాస్తమయముల వర్ణించునపు డీపద్మములఁ గూర్చి వర్ణించుట సువ్యక్తము. మఱియుఁ బరమేశ్వరుని పాదపద్మములని నుడువుట పోఁడిమిగా నెంచబడుచున్నది. శ్రీమహావిష్ణువు దేవాయతనముల మొదలు పేదవారి పూరిగుడిసెలవఱకు నన్నింటియందు నీయాకారమే కానవచ్చును.

ఈగోపురనిర్మాణములందు మొట్టమొదట వంచిన వెదురుబద్దల నుపయోగించినట్లు తెలియును. ప్రాచీనహైందవస్థాపనిర్మాణములందు

నీవెనురుబద్దలు వాడఁబడినట్లును మధురానగరిలోని పురాతన జైనస్థాపనిర్మాణమునందు నీపద్ధతియే అనుసరింపఁబడినట్లు తెలియును. పారశీకులు పద్మగోపురనిర్మాణవిధానమును హిందూపద్ధతి ననుకరించిరనుట యెన్నఁదగిన విషయము.

హైందవు లుదయించు సూర్యదేవు నుపాసించువారై ప్రపంచ పద్మముగాఁ బ్రహ్మాండముగా నామహానీయు రూపించి గ్రీవమునందుఁ బద్మదళంబులఁ బొందుపఱచి మహాపద్మమును కిరీటముగా నుంచుట సంప్రదాయము. నిర్మాణచాతుర్యముగా నీపద్మాకారములు ప్రాచీనహైందవశిల్పులచే వాడఁబడెననియు, తరువాత నాయావిధానములు విదేశములలో అరేబియా పర్షియాలలో మసీదుల నిర్మించునపు డుపయోగింపఁబడెననియు, తదుపరి ఇస్లాముమతము హిందూదేశమునందుఁ బ్రవేశించిన వెనుక పాదుషాలమసీదుల నిర్మాణమునందుఁగూడ నాయాపద్ధతులు సంధింపఁబడెననియు విస్పష్టమగుచున్నది.

సిగీరియా చిత్రములు.

సింహళమునందలి సిగీరియా చిత్రరచనలు చాలవఱకు అజంతా చిత్రకరులపద్ధతుల యనుసరణముగాఁ గానవచ్చును. అంతఃపురకాంతల సమూహము- కశ్యపుఁడను రాజునకు సంబంధించిన రాణులును వారి చెలికత్తెలునై యుండవోపు- దేవాలయమునకు పూజాద్రవ్యములతో నేగుచుండునది యొక దృశ్యము. ఆ దేవాలయము వెనుక నీరదము లనేకములు నిర్మింపఁబడినవి. ఆయాకాంతామణుల హస్తవిన్యాసములు హావవిలాసంబులుంగూడ నత్యంతరమ్యములుగా నుండుటంబట్టి యారచనలొనర్చిన చిత్రకారు లతినిపుణమతు లని యూహింపవలెను. ఇం దజంతాలోని కళావిన్యాసము లేకాక చీనా జపాను దేశములలోని చిత్రరచనావినోదములుకూడ కాన్పించుచున్నవి.

ప్రాచీనశిల్పచిత్రలేఖనములలో మతసాంఘికభేదములఁ జిత్రరచనల విభాగించుట పరిపడదు. భూపాలకులును వారిరాణులును భగవదంశసంభూతులైనట్లు వారితో సంబంధబాంధవ్యములుకూడ నున్నట్లును వారి యుద్దేశ్యములు. (నావిష్ణుః పృథివీపతిః) అను సంప్రదాయముకూడ మిగుల ప్రాచీనమయినది. అట్టి చక్రవర్తులు మానవశరీరములతోడ స్వర్గలోకమునకు రాకపోకలు సాగించుచుండినట్లు వివరణములుండుటచే లౌకిక వైదికభేదము లాయాచిత్రికళానిర్మాణములలో సమ్మిశ్రితములగుట సహజముగనే కాన్పించును.

రాజపుత్ర యుగము

శిల్పలక్షణమునందు 'దేవానాం ప్రతిబింబాని కుర్యాత్ శ్రేయస్కరాణిచ సలక్షణం మర్త్యబింబం న హి శ్రేయస్కరం సదా' అని చెప్పఁబడినది. దేవతల ప్రతిమానిర్మాణము శ్రేయస్కరమనియు, సలక్షణములైనను మానవరూపనిర్మాణము శ్రేయస్కరము కాదనియు పూర్వుల మతము. మఱియు నవలక్షణములతో గూడినను దేవతాశిల్పములు సలక్షణమైన మానవశిల్పములకంటె శ్రేయస్కరము లని వారి యుద్దేశము. అట్టియెడ వేదయుగమునందుగాని బౌద్ధయుగమునందుగాని దేవతారూపకల్పనలకే ప్రాధాన్యము ప్రబలినదనుటలో నాశ్చర్యము లేదు. ఆయుగములలో శిల్పచిత్రకారులకును వారి యిచ్ఛవచ్చినరూపముల నిర్మించు స్వాతంత్ర్యము లేదని చెప్పనగును. అట్టి కట్టుబాటులకు లోనయిన శిల్పదేవతతరువాతి కాలమున నొకింత స్వేచ్ఛ వహించిన దని తెలియనగును.

కడచిన బౌద్ధయుగమునందు కేవలమతప్రచారమే ప్రధానాశయముగాఁ గొనినవాటిశిల్పులును చిత్రకారులును తదన్యములగు రూపనిర్మాణము లొనరించుటకుఁ దగిన యదను కుదురలేదు. బౌద్ధమతమునందుత్సవముల కెచ్చోటను సమయము లేక యుండెను. కఠోరనియమ

బద్ధులగుచు విహారములలోని సన్యాసులు కాలము పుచ్చుచుండిరి. ఇహలోకసుఖంబుల హేయములుగాఁ బరిత్యజించి సాంసారికసుఖంబులనెల్ల కల్లలని త్రోచివైచి శిరోముండనకాషాయాంబరాదిలక్షణముల నింద్రియనిగ్రహముతో నిరంతరము నిర్వాణము నభిలషించుట సన్యాసుల కావాసు ముఖ్యాశయము. వారు నిరంతర పరచింతానిమగ్నులగుచుండిరి. ఇతరులఁ గూడ వారు బోధనాదికములచే సన్మార్గవర్తనులఁ జేయుట వారిముఖ్యవిధులలో నొకటి.

కాలక్రమమున బౌద్ధమతము క్షీణించినది. హిందూమతము విజృంభించినది. కఠోరనియమసూత్రములచే గాసిలియున్న ప్రజానీకములు హిందూమతమునందు ననేక దేవతోత్సవములఁ బ్రారంభించిరి. బౌద్ధమతసంఘర్షణమువలన హిందువు లించుక మార్పులతోఁ బ్రవర్తింపఁ దొడంగిరి. ఉత్సవాదుల యూరేగింపులలో దేవతావిగ్రహము లనేక రూపములు తాల్చి పురాణములఁ బ్రోదిపొందించి హిందువు లనేకవిధముల ప్రజలహృదయము లాకర్షించిరి. ఉత్తమపురుషరూపములతో దేవతావిగ్రహము లుండవలెనను నాశయము వృద్ధినొందుటచేఁ జిత్రలేఖనముకంటె శిలాప్రతిమానిర్మాణము హెచ్చుగా సంకల్పింపఁబడెను. విగ్రహప్రతిష్ఠాదులును దేవాలయనిర్మాణములును వివిధరీతుల బ్రబలెను.

మఱియు హిందువులలో శైవవైష్ణవభేదము లుండుటచే వారొకరిపై నొకరు స్పర్ధవహించి యెవరిదేవతాలయముల వారే శిల్పముల నిర్మించుకొన మొదలిడిరి. వారిపోటీలవలననే వివిధములగు శిల్పనిర్మాణచాతుర్యములు హిందూదేశమున బయల్వెడలినట్లు తెలియుచున్నది. 'స్పర్ధయా వర్ధతే విద్యా' అను నార్యోక్తి విశదముకదా. దేవాలయశిల్పనిర్మాణవ్యగ్రులగు కళాసాధకులలో చిత్రరచన కుంటువడిన దనవచ్చును. దేవాలయసింహద్వారప్రాకారములనుండి గర్భగృహములోని కేగువఱకు నెచ్చటచూచినను శిల్పుల నిర్మాణకౌశలము గాన్పించును. ఆరీతి

శిల్పరచనల కామోదము చేకూరినప్పటికిని చిత్రరచన కేవల మడుగం
టలేదు. బౌద్ధయుగమున నంతప్రఖ్యాతిఁగడించిన చిత్రకళ ఒక్కసారిగా
నెట్లు నశించును? కొలదిమార్పులతో నజంతాగుహారణ్యవాసినులైన
యపరూపసౌందర్యవతులగు నారీమణులు రాజపుత్రులకాలమున నారా
జులయంతఃపురసౌధకుడ్యంబుల నలంకరింపఁదొడంగిరి.

ఆకాలమున శిల్పోపాసకుల యాదర్శాభిప్రాయములును మనోభా
వనూతనప్రవృత్తులును వేఱుతీరునఁ బరిణమించినవి. నూతనాభివృద్ధియు
నూతనవికాసమును నూతనసౌందర్యవిన్యాసములును మొలకలెత్తి ప్రోది
వహించినవి. అయినను నట్టి నూతనత్వమెల్ల హైందవప్రాతిపదికపైనే
యాధారపడెను. రాజపుత్ర చిత్రరచన లనేకవిధముల అజంతాకుడ్య
చిత్రములం బోలియున్నవి. కాని పరిమాణంబున నంతటి సువిశాలంబు
లుగాక అంతటి సౌందర్యవంతములును గాక హ్రస్వపరిమాణములతో
భిన్నభిన్నములగు కోమలత్వములతో సమరియుండెను. నాటికళలో
నాధ్యాత్మికపరిశీలనాన్వేషణములకంటె ఐహికసౌఖ్యపరిపోషణోల్లాసం
బులు కానుపించును. ప్రాచీనచిత్రరచనాపద్ధతులు మార్పుఁజెందకున్నను
రంగులలో నధికసౌకుమార్యము గల్గునట్లును మానవాకారనిర్మాణ
ములు సున్నితములుగను విషయలాలసములుగను మనోహరములుగను
గన్పట్టు చిత్రరచనగా సాగుచుండెను.

పరాక్రమౌదార్యాదిగుణములును సహసోద్రేకాదులును గల్గు
రాజపుత్రయువతీమణులు మీరాబాయి, పద్మిని మొదలగువా రాకా
లమున నుండిరి. రాజపుత్రస్థానమంతయుఁ గోటలతోఁ బేటలతో కుడ్య
ప్రాకారములతో కుట్టిమప్రాంగణములతో నిండియుండెను. మోహ
నాంగియగు సౌందర్యవతి శీలరక్షణమునకై ప్రాణములనైన పణముగా
నొడ్డి ప్రాభవము వెలార్చు రాజపుత్రయువతుల వీరగాథలు వీనుల విం
దొనర్చును. అట్టితఱి స్త్రీదేవతోపాసనము వైదికయుగమునందును,

స్త్రీసౌందర్యవిశేషశిల్పచిత్రలేఖనములు బౌద్ధయుగమునందలి అజంతా మున్నగు చిత్రరచనలయందును గన్పించురీతి రాజపుత్రయుగమున సుందరమూర్తులగు స్త్రీల యాకారచేష్టితాదులు చిత్తరువులం దత్యంతరమ్యముగా రచింపఁబడినవి. స్త్రీల నున్నతస్థానమునందుంచి గౌరవప్రపత్తులఁ జూపుట సంప్రదాయకముగా ననుసరింపఁబడినది. సౌందర్యవతుల రూపశిల్పనలలోఁ జాలభేదములు కాన్పించును. వారిశరీరముల వివిధభంగిమలు, కటాక్షవీక్షణములు విస్ఫారితనయనంబులు సవరిమితోదర మేదురంబులగు హస్తవిన్యాసంబులు నున్నతవక్షోరుహంబుల నొప్పులును, హ్రస్వమధ్యంబుల యధికశోభలును, కలక్వణనకాంచీ నూపురనాదంబుల వ్యక్తీకరణంబులును, చికురజాలంబుల చిక్కునొక్కులును భూషణాద్యలంకారంబుల భూరివైభవంబును ననేకవిధంబుల వ్యక్తమగుచుండును. అనాటిచిత్తరువులు ఆనందానుభూతి కవలంబములగునే కాని యువిశీతికరములు కావు.

తరువాత స్త్రీరూపచిత్రము లించుక మార్పు వహించినవి. ఆదర్శప్రాయములగు సందచందములతో విశాలవీక్షణములతో శోభాసౌకుమార్యములతో గర్వముతో కూడినవాయికామణులచిత్రరూపములు విలసిల్లుచుండెను. వారియుడుపులు పాదపర్యంతములుగా నుండుటయు నప్పుడప్పుడు మగవారిలాగులవంటి పొడుగులాగుల ధరించుటయుగూడ జూడనగును. రాజపుత్రయుగము నాటి చిత్రలేఖనముగూర్చి తెలిసికొదగు నిదర్శనము లధికముగా నలవడకున్నను కొలది జైన గ్రంథముల యముద్రిత మాతృకలంబట్టియు 'వసంతవిలాస' మనఁబడు గుజరాతీగ్రంథమునందలి చిత్తరువుల మూలమునను నాటి చిత్రరచనల పద్ధతులు కొంత తెలియునవకాశమున్నది. వానివలన చిత్రించనా సంప్రదాయములును నాటి యాచారములును గూడ తెలియుచున్నవి.

వసంతవిలాసమను గ్రంథములోని చిత్తరువులు శ్లోకభావముల

వ్యక్తీకరించు చిత్రరూపములు కావు. అనంతములగు ప్రేమవిధానములును ఆమనివిలాసములును చిత్రరచనల గాన్పించును. ప్రాచీన చిత్రరచనావిధానమునందలి భావప్రాదుర్భావ మిందు పొందుపఱచబడినది. రంగుల రామణీయకత యిందలి రచనావైశిష్ట్యముగా నెంచనగును. తరుగుల్మలతాదులును వివిధపుష్పకోరక ప్రకరంబులును నీలశ్యామలసితాసితవర్ణశోభిత నీరదంబులును చిత్రరచనలో గానవచ్చుట విశేషభావపూరితమగును. అయ్యది కేవల ప్రకృతి ననుకరించుటకాదు. నూతనవిధానములచేత భౌతికాధ్యాత్మిక భావముల సమ్మిశ్రిత మొనరించు విశేషనైపుణ్యము నీరాజపుత్రయుగమునందలి ప్రత్యేక చిహ్నమగును. చిత్రరచనకు నూతనత్వమాపాదించిన రాజపుత్రుల కాలమునాటి శిల్పరచనములు హిందూదేశమన్నియెడల వ్యాపించెను. అటనట దేశకాలపాత్రముల కనువయిన మార్పులతో రాజపుత్ర చిత్రరచనా విధానము త్తరమున హిమాలయపర్వతముల వఱకును దక్షిణమున విజయనగరము తంజావూరు మైసూరులవఱకును వ్యాపించెనను సంశయము తద్విషయ వైశిష్ట్యమును జాటుచున్నది.

మఱియు కొన్ని పర్వతప్రదేశములలో శివలీలలఁ జిత్రించుట సంప్రదాయ సిద్ధమయినది. రాజపుత్రస్థానమునందలి సమతలప్రదేశములందు శ్రీకృష్ణుని లీలావిలాసములఁజిత్తరువులకనునైన విషయములుగాఁ గళోపాసకులచే గ్రహింపఁబడెను. శైవచిత్రంబులలో నుమాదేవి శివార్చనము ఆమె ముగ్ధమోహనవదనము, ఆమెకడ నిరువురు చెలికత్తెలు పూజాద్రవ్యములు, దూరమునందున్న వృక్షాదులు, పర్వతము, ఆకాశమేఘములు సగము కాన్పించు చంద్రబింబము తదితర ప్రకృతిసౌందర్యమునుగల చిత్రమెవ్వరి నాకర్షింపదు? అట్టి చిత్రరచనలలోఁ గాళిదాసాది మహాకవుల కావ్యములందుఁ జిత్రింపఁబడిన రూపవిన్యాసములు భావవిశేషములును సమగ్రముగాఁ జిత్రరూపము వహించినట్లుతోచును.

ఆరీతిగనే శ్రీకృష్ణుని లీలలకు సంబంధించు చిత్రములుకూడ అహ్లాదజనకములు. జననకాలమునందే కారాగారమునఁగల్గిన విడ్డూరములు, వసుదేవుఁడు బాలునెత్తికొనిపోవునపుడు యమునానది మార్గమిచ్చుట, శ్రీకృష్ణుని బాల్యక్రీడలు, గోపికలాతని మోహనమురళీ వినాదమున నాకర్షింపఁబడుట, పిన్నయగు శ్రీకృష్ణుఁడు కంసాదిరాక్షసులను ఖండించుట మొదలగువిషయములన్నియుఁ జిత్రరచనలకు విశిష్టవిషయముల నమకూర్చుచుండెను.

ప్రణయ సామ్రాజ్యపట్టభద్రులగు నాయికానాయకుల హావభావ విలాసవిభ్రమములును ప్రకృతిసౌందర్య ప్రభా భాసమానంబులగు నదీ పర్వత గుహాముఖంబులు మున్నగువానిని చిత్రించుటకూడ నీయుగ ప్రత్యేకలక్షణముగాఁ జూపట్టును. కాళిదాసాది మహాకావ్య ప్రపంచ నిర్మాతల దృశ్యకావ్యములలోని రంగంబులను — మేనకా విశ్వామిత్రుల ప్రణయానుబంధము, శకుంతలాజననాదికములు, ఊర్వశీ రమణి రమణీయశీలము, కణ్వమహాముని యాశ్రమ ప్రశాంతి సౌందర్యము, మున్నగునవియును ప్రబంధములనఁబడు శ్రవ్యకావ్యంబుల నాయికానాయకుల యన్యోన్య ప్రేమాదికములును దమయంతీ వనవిహారము, రాజహంసతోడి సంభాషణలు స్వయంవరఘట్టములు, దేవేంద్రాదులు నలుని శీలపరీక్షణ మొనర్చుట మున్నగునవియును — మఱియు రాధాకృష్ణుల లీలావిహారములు గీతగోవిందాది కావ్యంబుల వ్యక్తమగు భావనావిశేషములును చిత్రకారులచేఁ జిత్రింపఁబడినవి. రాజపుత్ర యుగమునందలి చిత్రకారులు పురాణ దేవతామూర్తులఁ జిత్రించునపుడు వారి వాహనములగు వృషభము, గరుడపక్షి, మహిషము, మూషకము, హంస, మయూరము మొదలగు జంతుపక్షి విశేషంబులఁ జిత్రించుట మిగుల మనోహరము.

రాగమాలాపరంపరలనఁబడునవి రాజపుత్ర చిత్రలేఖనములో నొక ప్రత్యేకశాఖయగును. కష్టసాధ్యమైన మనోభావములను చిత్తవృత్తులను రూపొందించునట్లు చిత్రించిన రాజపుత్ర చిత్రకారులను కళావిమర్శకులు స్తుతించియున్నారు. మనుష్యుల చిత్తవికారములు, ప్రకృతిపరిణామములు, సంగీతములోని తియ్యందనము వీనిని చిత్తరువులఁ జిత్రకారులు నిర్మించిరి. అందు ముఖ్యములైనవి 'రాగరాగిణి' నాయికానాయకులనఁబడు చిత్రరూప పరంపరలు. సంగీతమందలి రాగములలోని శాస్త్రీయమునకును రాగిణీ చిత్రరూపముల భావవ్యక్తీకరణమునకును గలసంబంధ మెట్టిదని విమర్శకులు తర్కించియున్నారు. కళలో భావవ్యక్తీకరణముండును గాన కళలోని భావవిశేషంబుల మఱియొక కళాముఖంబున వ్యక్తపఱచవచ్చునని సిద్ధాంతము చేయఁబడెను. అట్టి చిత్రకళావిశేషంబు లుత్పన్నములగుటకు సంస్కృతము మొదలగుసారస్వతములలోని భావవ్యక్తీకరణము లగుట విస్పష్ట విషయము. పామర జనగీతములు జానపదుల జావళీలు, భక్తిభావ విలసితములగు తత్త్వగేయములు, మున్నగునవి యీ శతాబ్దములలో ప్రబలముగా నుండెను. సాధుపుంగవులు తత్త్వసంగీతములఁ బాడుచుఁ బ్రజలకానందమునను కూర్చుచుండిరి.

మఱియు మహానుభావులగు త్యాగరాజాదులు ఏయే సమయముల కేయే రాగములావశ్యకములో గుర్తించినవారై యారాగముల నాలపించుచు రాగానుగుణభావముల నుత్పత్తిచేసెడివారని తెలియుచున్నది. అట్టి సంగీతములో నిమిడియున్న విశేషశక్తినే రాగిణీచిత్రములలో నాచిత్రకారులు వ్యక్తమొనర్చిరి. 'తోడి' రాగమును తీసికొని దానికి చిత్రరచన మొనరించిరి. యౌవనవతియగు స్త్రీరూపము శ్వేతవసనపరివృతమై కర్పూరకస్తూరివాసన లలముకొనుచుండ హస్తముల వీణా వాద్యమును పూలమాలను ధరించియున్నట్లు చిత్రింపఁబడెను.

[సశేషము]

द्रष्टव्यं=रूपम् ; दर्शनं=चक्षुः; द्रष्टा=विज्ञानम्, एषां त्रयाणां मध्ये द्विशो द्विशः संसर्गो नास्ति । चक्षुषा रूपस्य, चक्षुषा विज्ञानस्य, विज्ञानेन रूपस्य परस्परं संसर्गो नास्ति । एवं त्रयाणामप्येषां युगपत्संसर्गोपि नास्ति॥१॥

यथा च द्रष्टव्यदर्शनद्रष्टॄणां द्विशः सर्वतश्च संसर्गाभावः—

एवं रागश्च रक्तश्च रञ्जनीयश्च दृश्यताम् ।
त्रैधेन शेषाः क्लेशाश्च शेषाण्यायतनानि च ॥२॥

रागेण रक्तस्य रञ्जनीयस्य च संसर्गो नास्ति । एवं रक्तेन रञ्जनीयस्यापि संसर्गो नास्ति । त्रयाणामप्येषां युगपत्संसर्गोपि नास्ति । एवं त्रैधेन त्रिप्रकारेण द्वेषादिक्लेशानामपि द्वेषद्विष्टद्वेषणीयादिना परस्परं संसर्गो नास्ति। तथैवायतनानामपि श्रोतृ, श्रोत्र, श्रोतव्यानां परस्परं संसर्गो नास्तीति वेदितव्यम्॥२॥

यथा चैषां संसर्गो न घटते, तथा प्रतिपादयन्नाह—

अन्येनाऽन्यस्य संसर्गः तच्चान्यत्वं न युज्यते ।
द्रष्टव्यप्रभृतीनां यन्न संसर्गं व्रजन्त्यतः ॥३॥

लोके अन्येनाऽन्यस्य संसर्गो दृष्टः, यथा क्षीरोदकयोः। यदि द्रष्टव्यप्रभृतीनां क्षीरोदकवत्परस्परमन्यत्वं स्यात्तदा एतेषां संसर्गस्स्यात् । तच्चान्यत्वमेतेषां नास्ति यस्मात्तस्मादेतेषां संसर्गोपि नास्तीति भावः ॥३॥

किंच—

न च केवलमन्यत्वं द्रष्टव्यादेर्न विद्यते ।
कस्यचित्केन चित्सार्धं नान्यत्वमुपपद्यते ॥४॥

कार्यकारणभावस्थितानां द्रष्टव्यप्रभृतीनामेव केवलमन्यत्वं न सम्भवति । किंतु कार्यकारणभावरहितानां घटपटादीनामप्यन्यत्वं नोपपद्यते ॥४॥

यथा चैतेषां द्रष्टव्यप्रभृतीनां परस्परतोऽन्यत्वं न सम्भवति, तथा प्रतिपादयन्नाह—

अन्यदन्यत्प्रतीत्यान्यन्नान्यदन्यदतोऽन्यतः ।
यत्प्रतीत्य च यत्तस्मात्तदन्यन्नोपपद्यते ॥५॥

अन्यत्पटाख्यं वस्तु, अन्यद्घटाख्यं वस्तु प्रतीत्यान्यद्भवति । अतोऽन्यत उक्त

प्रकारातिरिक्तेन प्रकारेण अन्यदन्यदिति न भवति। परस्परं भेदव्यवहार एव नास्तीति भावः। यद् घटाख्यं वस्तु प्रतीत्य यत्पटाख्यं वस्तु अन्यदित्युच्यते भवता, तत्पटाख्यं वस्तु तस्माद् घटाख्याद्वस्तुनोऽन्यदिति नोपपद्यते। परस्परसापेक्षत्वात्। वक्ष्यति चैतत्– प्रतीत्य यद्यद्भवति न हि तावत्तदेव तत्। न चान्यदपि तत्तस्मात्" इत्यादिना ॥५॥

ननु पटादन्यो घटः पृथक्तया सिद्धः, तं घटमपेक्ष्य पटोऽन्यः किं न स्यादिति चेदत्रोच्यते—

यदन्यदन्यदन्यस्मादन्यस्मादप्यृते भवेत्।
तदन्यदन्यदन्यस्मादृते नास्ति च नाऽस्त्यतः ॥६॥

यदेतदन्यत्= घटाख्यं वस्तु; अन्यस्मादृतेऽपि= पटाख्यं वस्त्वन्तरेणापि पटमनपेक्ष्येति यावत्। अन्यस्मात्पटादन्यद्भवेच्चेत्तदा पटनिरपेक्षस्यैव केवलघटस्य पटादन्यत्वं गृह्येत। यथा पटनिरपेक्षं घटस्वरूपं गृह्यते, एवं पटनिरपेक्षं पटादन्यत्वमपि घटस्वरूपग्रहणदशायां गृह्येतेति भावः। नचैवं, तस्मात्तदन्यत्= घटाख्यं वस्तु; अन्यस्मादृते = पटनिरपेक्षं सत्; अन्यत् = पटादन्यन्नास्ति। अतो वस्त्वन्तरसापेक्षमन्यत्वं नास्तीति भावः ॥६॥

नन्वन्यत्वं नाम सामान्यविशेषः, तच्च यत्र समस्ति तत्र परस्परापेक्षामन्तरेणैव द्वयोरर्थयोः परस्परमन्यत्वं गृह्यत इतिचेदिदं कल्प्यमानमन्यत्वमन्यस्मिन्वा कल्प्यते? अनन्यस्मिन्वा? उभयथापि नोपपद्यत इत्याह—

नान्यस्मिन्विद्यतेऽन्यत्वमनन्यस्मिन्न विद्यते।
अविद्यमाने चाऽन्यत्वे नास्त्यन्यद्वा तदेव वा ॥७॥

अन्यस्मिन्नान्यत्वं विद्यत इति न युक्तम्। कुतः? अन्य इति व्यपदेशसिद्ध्यर्थमन्यत्वं कल्प्यते भवता। स च व्यपदेशोऽन्यत्वकल्पनात्प्रागेवाऽन्यस्मिन्सिद्ध इत्यन्यस्मिन्नन्यत्वकल्पना न सम्भवति। किंचान्यत्वविशिष्टे अन्यत्वकल्पने अन्यत्वद्वयांगीकारप्रसङ्गोऽपि दुरुद्धरः। एवमन्यस्मिन्नन्यत्वं न सम्भवति।

अनन्यस्मिन्नप्यन्यत्वं न विद्यते। कुतः? अनन्यत्वान्यत्वयोर्विरोधाद्युगपदेकत्र सम्भवाऽयोगात्। एवमुक्तनीत्या अन्यत्वेऽविद्यमाने अन्यदिति वा, अनन्यदिति वा न शक्यते वक्तुमिति भावः ॥७॥

इदानीं प्रकरणार्थमुपसंहरन्नाह—

न तेन तस्य संसर्गो नान्येनान्यस्य युज्यते।
संसृज्यमानं संसृष्टं संस्रष्टा च न युज्यते ॥८॥

इह दर्शनादीनां परिकल्प्यमानस्संसर्गः किमेकस्मिन्परिकल्प्यते, उताऽन्यस्मिन्? उभयथापि न सम्भवति। कथम्? तेनैव तस्य संसर्ग इति न सम्भवति। संसर्गस्य द्विनिष्ठत्वात्। नाप्यन्येनाऽन्यस्य संसर्ग इति शक्यते वक्तुम्। प्रागुक्तदिशा अन्यस्यैवाभावात्। तदेवं संसृज्यमानं, संस्रष्टा, संसर्गश्च नास्ति परमार्थत इति वेदितव्यम् ॥८॥

इति सुबोधिनीव्याख्यासहितमाध्यमिककारिकासु
संसर्गपरीक्षा नाम चतुर्दशं प्रकरणम्।

सुबोधिनीव्याख्यासहित-

माध्यमिककारिकासु,

स्वभावपरीक्षानाम पञ्चदशं प्रकरणम्।

ननु विद्यत एव भावानां स्वभावः, तन्निष्पादकहेतुप्रत्ययोपादानात्। उपादीयन्ते च बीजाविद्यादयो हेतुप्रत्यया अंकुरसंस्कारादीनां निष्पादकाः। इति चेदत्रोच्यते- भावानामंकुरसंस्कारादीनां स्वभावो यद्यस्ति, किमिदानीं विद्यमानस्य हेतुप्रत्ययैः प्रयोजनम्, इति प्रतिपादयन्नाह—

न सम्भवः स्वभावस्य युक्तः प्रत्ययहेतुभिः।
हेतुप्रत्ययसम्भूतः स्वभावः कृतको भवेत् ॥१॥

प्रत्ययहेतुभिः स्वभावस्य सम्भवो न युक्तः। विद्यमानस्य हेतुप्रत्ययैः प्रयोजनं नास्तीति प्रागेवोक्तत्वात्। ननूत्पादात्पूर्वं कस्यचिद्भावस्य स्वभावोऽस्ति। किं तर्हि पूर्वमविद्यमानस्यैव स्वभावस्य हेतुप्रत्ययान्प्रतीत्य पश्चादुत्पादो भविष्यतीति चेत्तत्राह- स्वभावो यदि हेतुप्रत्ययसम्भूतस्तर्हि कृतकस्स्वभावो भवेदित्याशयः ॥१॥

ननु इष्यत एव हेतुप्रत्ययसम्भूतस्य स्वभावस्य कृतकत्वम्, कृतकत्वाभ्युपगमाच्च कृतकत्वप्रसङ्गो नाऽस्माकं दोष इति चेदत्रोच्यते—

स्वभावः कृतको नाम भविष्यति कथं पुनः ।
अकृत्रिमः स्वभावो हि निरपेक्षः परत्र च ॥२॥

स्वभावः कृतकश्चेति असङ्गतार्थमेतत् । अकृतकः स्वभाव इति लोके प्रसिद्धिः । तस्मादितरनिरपेक्षः अकृत्रिमएव धर्मः स्वभावो भवितुमर्हति, न कृत्रिम इति भावः । नन्वग्नेरौष्ण्यं स्वभाव इति लोके प्रसिद्धम् । तच्चौष्ण्यमन्यविनाभूतमग्निप्रत्ययहेतुभिररणिनिर्मन्थनादिभिरग्निना सहोत्पन्नं कृतकं, एवमपि तदग्नेस्स्वभाव एव । तस्मात्कृतकोपि स्वभावोऽस्तीति चेन्नैवम् । यदग्नेरौष्ण्यं स्वभाव इति लोके प्रसिद्धं तत्कृतकत्वादेवाग्नेस्स्वभावो न भवितुमर्हति । लोकस्त्वविद्याविपर्यासितो निस्स्वभावमेव भावजातं सस्वभावं गृह्णाति । विगताऽविद्यातिमिरावदातप्रज्ञाचक्षुषां मतमवलम्ब्येदमुच्यते । नास्ति स्वभावो भावानामिति । नन्वौष्ण्यं हेतुप्रत्ययसम्भूतत्वेन कृतकत्वादग्नेः स्वभावो न भवतीत्युक्तम् । कोऽसौ स्वभावः, किं तस्य लक्षणमित्यत्राह— अकृत्रिम इति । यो धर्मो हेतुप्रत्ययनिरपेक्षः, कृतकश्च न भवति स धर्मः स्वभाव इत्युच्यते । यद्यपि तादृशो धर्मो नास्ति । अत एव निस्स्वभावा भावा इत्युक्तम् । तथापि श्रोतॄणामुत्त्रासपरिहारार्थं संवृत्त्या तदस्तित्वमङ्गीकृत्य भगवतोक्तं सर्वं स्वलक्षणमिति ॥२॥

ननु स्वभावो नास्ति भावानामित्युक्तम् । तथापि परभावोऽस्ति तदप्रतिषेधात् । सति च परभावे स्वभावोप्यस्ति । स्वभावं विना परभावाप्रसिद्धेरिति चेदत्रोच्यते—

कुतः स्वभावस्याभावे परभावो भविष्यति ।
स्वभावः परभावस्य भाव एव हि कथ्यते ॥३॥

लोके स्वभाव एव कश्चित्स्वभावान्तरापेक्षया परभाव इति कथ्यते । यथाऽग्नेरौष्ण्यं स्वभावः, सलिलस्वभावापेक्षया परभावो भवति । तथा च यश्च परभावस्सोप्यन्यस्य स्वभाव एव भवति । एवं च यदा स्वभावो नास्ति, तदा परभावः कथं सिद्ध्यति । स्वभावसापेक्षो हि परभावः ॥३॥

इदानीं प्रकरणार्थमुपसंहरन्नाह—

न तेन तस्य संसर्गो नान्येनान्यस्य युज्यते।
संसृज्यमानं संसृष्टं संस्रष्टा च न युज्यते ॥८॥

इह दर्शनादीनां परिकल्प्यमानस्संसर्गः किमेकस्मिन्परिकल्प्यते, उताऽन्यस्मिन्? उभयथापि न सम्भवति। कथम्? तेनैव तस्य संसर्ग इति न सम्भवति। संसर्गस्य द्विनिष्ठत्वात्। नाप्यन्येनाऽन्यस्य संसर्ग इति शक्यते वक्तुम्। प्रागुक्तदिशा अन्यस्यैवाभावात्। तदेवं संसृज्यमानं, संस्रष्टा, संसर्गश्च नास्ति परमार्थत इति वेदितव्यम् ॥८॥

इति सुबोधिनीव्याख्यासहितमाध्यमिककारिकासु
संसर्गपरीक्षा नाम चतुर्दशं प्रकरणम्।

सुबोधिनीव्याख्यासहित-

माध्यमिककारिकासु,

स्वभावपरीक्षानाम पञ्चदशं प्रकरणम्।

ननु विद्यत एव भावानां स्वभावः, तन्निष्पादकहेतुप्रत्ययोपादानात्। उपादीयन्ते च बीजाविद्यादयो हेतुप्रत्यया अंकुरसंस्कारादीनां निष्पादकाः। इति चेदत्रोच्यते- भावानामंकुरसंस्कारादीनां स्वभावो यद्यस्ति, किमदानीं विद्यमानस्य हेतुप्रत्ययैः प्रयोजनम्, इति प्रतिपादयन्नाह—

न सम्भवः स्वभावस्य युक्तः प्रत्ययहेतुभिः।
हेतुप्रत्ययसम्भूतः स्वभावः कृतको भवेत् ॥१॥

प्रत्ययहेतुभिः स्वभावस्य सम्भवो न युक्तः। विद्यमानस्य हेतुप्रत्ययैः प्रयोजनं नास्तीति प्रागेवोक्तत्वात्। ननूत्पादात्पूर्वं कस्यचिद्भावस्य स्वभावोऽस्ति। किं तर्हि पूर्वमविद्यमानस्यैव स्वभावस्य हेतुप्रत्ययान्प्रतीत्य पश्चादुत्पादो भविष्यतीति चेत्तत्राह- स्वभावो यदि हेतुप्रत्ययसम्भूतस्तर्हि कृतकस्स्वभावो भवेदित्याशयः ॥१॥

ननु स्वभावपरभावौ न स्तः । तथापि भावस्तावदस्ति । तदप्रतिषेधादित्याशङ्क्य निराकरोति—

स्वभावपरभावाभ्यामृते भावः कुतः पुनः ।
स्वभावः परभावश्च सति भावे हि सिद्ध्यति ॥४॥

भावो हि परिकल्प्यमानस्स्वभावो वा परभावो वा स्यात् । यदा पूर्वोक्तरीत्या स्वभावपरभावौ न स्तः तदा भावोपि कथं सेत्स्यति । स्वभावपरभावभावानां परस्परसापेक्षत्वात्स्वभावपरभावयोरभावे भावोपि नास्तीति भावः ॥४॥

ननु प्रतिषिद्धत्वाद्भावो नास्ति । तथाप्यप्रतिषेधादभावो भवितुमर्हतीत्याशङ्क्य निराकरोति—

भावस्य चेदप्रसिद्धिरभावो नैव सिद्ध्यति ।
भावस्य ह्यन्यथाभावमभावं ब्रुवते जनाः ॥५॥

इह यदि भावो नाम कश्चित्स्यात्तस्यान्यथाभावादभावोपि भवेत् । लोके घटादयो वर्तमानावस्थातः प्रच्युता अन्यथाभावमापन्ना अभावशब्दवाच्या भवन्ति । यदात्वमी घटादयो भावरूपत्वेनासिद्धास्तदाऽविद्यमानस्वभावानामेषां कुतोऽन्यथाभावः? तदभावे कथमभावस्सिद्ध्येदिति भावः ॥५॥

तदेवं स्वभावपरभावभावाभावेष्वनुपपद्यमानेष्वप्यविद्यातिमिरोपहतनयनतया विपरीतप्रज्ञान्प्रत्याह—

स्वभावं परभावं च भावं चाभावमेव च ।
ये पश्यन्ति न पश्यन्ति तत्त्वं ते बुद्धशासने ॥६॥

तथागतवचनव्याख्यानाभिमानितया पृथिव्याः काठिन्यं स्वभावः, वेदनायाः विषयानुभवः स्वभावः, विज्ञानस्य विषयविज्ञप्तिस्स्वभाव इति स्वभावं भावानां ये वर्णयन्ति, अन्यद्विज्ञानमन्यद्रूपमन्यैव वेदनेति परभावं च ये वर्णयन्ति, वर्तमानावस्थायां विज्ञानादिकं भावत्वेन ये वर्णयन्ति, तदेव विज्ञानादिकमतीततामापन्नमभावत्वेन च ये वर्णयन्ति ते परमगम्भीरस्य प्रतीत्यसमुत्पादस्य तत्त्वं न जानन्ति । यस्मादुक्तोपपत्तिभिर्भावानां स्वभावपरभावादिकमेवानुपपन्नमित्यावेदितं प्राक् ॥६॥

यस्मादेतानि स्वभावपरभावभावाभावदर्शनानि युक्तिविरुद्धत्वादतात्त्विकानि तस्मात्—

कात्यायनाववादे तु अस्ति नस्तीति चोभयम् ।
प्रतिषिद्धं भगवता भावाभावविभाविना ॥७॥

भावाभावौ विशेषेण भावयितुं शीलमस्येति भावाभावविभावी । यथावस्थितभावाभावस्वरूपाऽविपरीतदर्शी भगवानेक एव बुद्धः । तेन च भगवता कात्यायनाववादसूत्रे, तत्र हि 'अस्तीति काश्यपायमेकोन्तः, नास्तीति काश्यपायमेकोऽन्तः, अनयोर्द्वयोरन्तयोर्यदन्तरा तदरूप्यमनिदर्शनमप्रतिष्ठमनाभासमविज्ञप्तिकमनिकेतमिदमुच्यते काश्यपमध्यमा प्रतिपत्, मध्यमाप्रतिधर्माणां भूतप्रत्यवेक्षा" इति अस्तीति, नास्तीति चोभयं प्रतिषिद्धमिति भावः ॥७॥

नन्वग्न्यादीनामस्तित्वाभ्युपगमे को दोष इति चेद्यद्यग्न्यादीनामस्तित्वं स्वभावः स्यात्तेषामन्यथात्वं न कदापि स्यादित्याह—

यद्यस्तित्वं प्रकृत्या स्यान्न भवेदस्य नास्तिता ।
प्रकृतेरन्यथाभावो न हि जातूपपद्यते ॥८॥

यद्यग्न्यादेर्भावस्य प्रकृत्या=स्वभावः; अस्तित्वं स्यात्तदाऽस्य स्वभावतो विद्यमानस्य नास्तिता=अन्यथाभावो; न भवेत् । हि यस्मात्प्रकृतेः स्वभावस्याऽविक्रियस्य विद्यमानस्य अन्यथाभवो जात्वपि नोपपद्यते खलु ॥८॥

ननु घटादीनां विद्यमानत्वस्य, अन्यथाभावस्य चोपलम्भादुभयमपि भविष्यतीत्याशङ्क्य निराकरोति—

प्रकृतौ कस्य वा सत्यामन्यथात्वं भविष्यति ।
प्रकृतौ कस्य वाऽसत्यामन्यथात्वं भविष्यति ॥९॥

नन्वविद्यमानप्रकृतिकस्य खपुष्पादेरन्यथाभावाभावाद्विद्यमानप्रकृतिकस्यैव घटादेरन्यथाभावोऽभ्युपगन्तव्यः । तथा दर्शनादिति चेन्न, प्रकृतेरन्यथयितुमशक्यत्वात्प्रकृतौ सत्यां कस्यापि भावस्यान्यथाभावो न सम्भवति । दर्शनं तु अविद्यातिमिरोपहतचक्षुषामप्रमाणमेव । एवमसत्यां च प्रकृतावन्यथाभावः कस्य

स्यात्। अन्यथाभावधर्मिणः स्वभावाविष्टस्य भावस्यैवाऽभावात्। तस्मात्कस्यापि स्वभावाऽन्यथाभावौ क्वापि न सिद्ध्यत इति भावः ॥९॥

तदेवं प्रकृतावविद्यमानायां, सर्वधर्मेष्वविद्यमानेषु, तदन्यथात्वस्य चाऽभावे, यो हीदानीमस्तित्वं, नास्तित्वं च भावानां परिकल्पयति, तस्यैतदवश्यं भवतीत्याह—

अस्तीति शाश्वतग्राहो नास्तीत्युच्छेददर्शनम्।
तस्मादस्तित्वनास्तित्वे नाश्रीयीत विचक्षणः ॥१०॥

अस्तीति भावानामस्तित्वग्रहे शाश्वतदर्शनप्रसङ्गः। नास्तीति भावानां नास्तित्वग्रहे उच्छेददर्शनप्रसङ्गः। तदेतदुभयमपि स्वर्गापवर्गमार्गान्तरायत्वान्महानर्थकरम्। तस्मान्मुमुक्षुर्विचक्षणः तदुभयमपि नाश्रीयेतेति भावः ॥१०॥

कस्मात्पुनर्भावाभावदर्शने सति शाश्वतोच्छेददर्शनप्रसङ्ग इति चेदुच्यते—

अस्ति यद्धि स्वभावेन न तन्नास्तीति शाश्वतम्।
नास्तीदानीमभूत्पूर्वमित्युच्छेदः प्रसज्यते ॥११॥

स्वभावस्यानपायित्वाद्यदस्ति तत्सदाप्यस्त्येव। न कदापि नास्तीति भावस्याऽस्तित्वाभ्युपगमे शाश्वततत्त्वदर्शनमापद्यते। पूर्वं वर्तमानस्वभावं भावस्वरूपमभ्युपेत्य, पश्चाद्विनष्टत्वात्तन्नास्तीत्यभ्युपगच्छत उच्छेददर्शनं प्रसज्यते। भावाभावद्वयदर्शनप्रसङ्गो यावत्तावत्संसार इति मुमुक्षुभिरेतद्दर्शनद्वयपरिहारेण मध्यमा प्रतिभा अवसेया। माध्यमिकदर्शने एवास्तित्वनास्तित्वदर्शनद्वयप्रसङ्गो नास्ति न दर्शनान्तरेषु ॥११॥

इति सुबोधिनीव्याख्यासहितमाध्यमिककारिकासु
स्वभावपरीक्षानाम पञ्चदशं प्रकरणम्।

———

माध्यमिककारिकासु,

बन्धमोक्षपरीक्षानाम षोडशं प्रकरणम् ।

ननु विद्यत एव भावानां स्वभावः । संसारसद्भावात् । इह संसरणं संसारः । गतगत्यन्तरगमनमिति यावत् । यदि स्वभावो नास्ति तर्हि गतगत्यन्तरगमनरूपस्संसारो न स्यात् । तस्मादस्ति भावानां स्वभाव इति चेदुच्यते—

संस्काराश्चेत्संसरन्ति न नित्यास्संसरन्ति ते ।
संसरन्ति च नाऽनित्याः सत्वस्यैष समः क्रमः ॥१॥

तत्र तावत्संस्कारास्संसरन्तीत्युक्तौ किं ते नित्यास्संसरन्ति? उताऽनित्याः? तत्र निष्क्रियत्वान्नित्यानां गत्यन्तरगमनरूपं संसरणं न सम्भवति । अथाऽनित्यास्संसरन्तीत्यपि न युक्तम् । अनित्यानामुत्पादसमनन्तरमेव विनष्टत्वादविद्यमानानां तेषां संसरणासम्भवात् । नन्वनित्या अपि संस्कारा हेतुफलभावेन सन्तानेन प्रवर्तमानास्संसरन्तीति चेन्नैवम् । यच्च कार्यमुत्पद्यते तस्य वा, यच्च कारणं नष्टं तस्य वा संसारो नास्ति । तयोर्गमनागमनयोरभावात् । वर्तमानसंस्कारव्यतिरेकेणातीतानागतयो नष्टा जातत्वेनाविद्यमानत्वाच्च न तयोः संसारः । अपि च पूर्वस्मात्क्षणादुत्पद्यमान उत्तरः क्षणः विनष्टाद्वा, अनष्टाद्वा, नश्यमानाद्वा उत्पद्यत इति वक्तव्यम् । यदि नष्टादुत्पद्यते, तर्हि वह्निदग्धादपि बीजादंकुर उत्पद्येत । अथाऽनष्टात्तदा अविकृतादपि बीजादंकुरोदयस्स्यात् । नष्टाऽनष्टव्यतिरेकेण नश्यमानस्यैवाभावान्नश्यमानादपि न कार्योत्पत्तिः । तदेवं कार्यकारणभावस्यैवाभावा कुतस्सन्तानसिद्धिः । कस्य वा संसरणम् । ननु संस्कारा न संसरन्ति, किंतु सत्वं संसरति । सत्वं नाम चित्तमिति चेत्तत्राह— सत्वेप्येष समः क्रम इति । किमिदं सत्वं नित्यं संसरति, उताऽनित्यमिति विचारणे संस्कारपक्षोक्तो दोषोऽत्रापि सम इति ॥१॥

अत्राह—संस्काराणां सत्वस्य च संसरणे यदि दोषप्रसक्तिस्तर्हि तयोर्मास्तु संसारः, आत्मनस्तु संसारो भवितुमर्हति । स हि स्कन्धेभ्यः संस्कारेभ्यः सत्त्वाच्च विलक्षणः । स च संसरतीति चेदत्रोच्यते—

ఆంధ్రసాహిత్యపరిషత్ప్రచురణములు

1.	అకారాద్యముద్రితగ్రంథసూచిక	0- 8-0
2.	అమరకోశము-జయంతి రామయ్యపంతులుగారు	1- 0-0
3.	అఱవదేశమునందలి ఆంధ్రవాఙ్మయము-ఆ. ఉమాకాంతముగారు	0- 4-0
4.	ఆర్యభాషావిభాగము	0- 8-0
5.	ఆంధ్రధాతుమాల	1- 0-0
6.	ఆంధ్రసాహిత్యపరిషద్వృత్తాంతము	0- 8-0
7.	ఆంధ్రకౌముది-గణపవరపు వేంకటపతికవి	0-12-0
8.	ఆంధ్రశబ్ద చింతామణి—ఎలకూచి బాలసరస్వతి	0-12-0
9.	ఆధునికాంధ్రవాఙ్మయవికాసవైఖరి-జ. రా. పంతులు	1- 8-0
10.	ఉత్తరరామచరిత్రము-జ. రా. పంతులు	1- 0-0
11.	ఉన్మాదసహస్రము (పిచ్చి వేయివిధములు) కొత్తపల్లి సూర్యారావు	0-12-0
12.	ఉషాపరిణయము — పసుపులేటి రంగాజమ్మ	1- 4-0
13.	కవిజనోజ్జీవని—సమస్యలు-శ్రీకోటి రఘునాథ తొండమాన్	0- 4-0
14.	కవిజనాశ్రయము	0-10-0
15.	కావ్యాలంకారచూడామణి—పాఠభేదములు	0- 8-0
16.	,, చూడామణి 8-9 ఉల్లాసములు—విన్నకోట పెద్దన్న	0- 8-0
17.	కాళిందీ కన్యాపరిణయము-అహోబలపతి (ప్రథమభాగము)	1- 0-0
18.	డిటో (ద్వితీయభాగము)	0- 8-0
19.	చంద్రభానుచరిత్రము—తరిగొప్పుల మల్లనకవి	1- 0-0
20.	చంపూరామాయణము (ఆంధ్రము) జ. రా. పంతులు	1- 0-0
21.	,, ఋగ్వేదకవి వెంకటాచలపతి	1- 0-0
22.	చాటుధారాచమత్కారసారః-(సంస్కృతము)	0- 8-0
23.	జ్ఞానప్రసూనాంబికా శతకము	0- 4-0
24.	జైమినిభారతము-సముఖము వేంకటకృష్ణప్పనాయకుడు	1- 8-0
25.	జ్యోతిశ్శాస్త్రసారము-కపిస్థలం కృష్ణమాచార్యులుగారు	0- 8-0
26.	నమస్కారములు-కొత్తపల్లి సూర్యారావు	0- 4-0
27.	నారసింహపురాణము-హరిభట్టారకుడు	1- 0-0
28.	సూత్రాంధ్ర వ్యాకరణము-చిన్నయసూరి	0-12-0
29.	నీతిపద్యముక్తావళి-బద్దెన	0-12-0

30.	నీతిభవనము	0- 4.0
31.	పరిషత్పుస్తకభాండాగారము 2వ భాగము	1- 0-0
32.	,, 3వ భాగము	1. 0.0
33.	ప్రాకృతభాషోత్పత్తి-శ్రీమాన్ మే. వెం. రమణాచార్యులుగారు	0.12.0
34.	బాలభారతము-(అగస్త్యకృతమునకుఁ దెలుఁగు)	1. 8-0
35.	మన్నారు దాసవిలాస నాటకము-రంగాజమ్మ	0-12-0
36.	యుద్ధమల్లుని బెజవాడ శిలాశాసనము	1. 0.0
37.	రసాభరణము-అనంతకవి	0.12.0
38.	రసార్ణవాలంకారము—ప్రకాశవర్షకవి	0. 8-0
39.	రఘునాథ రామాయణము (ప్రథమ భాగము)	0.12.0
40.	రజతోత్సవసంపుటము (ఆంధ్రసాహిత్యపరిషత్తు)	1- 8.0
41.	రాయవాచకము-విశ్వనాథనాయని స్థానపతి	1. 0.0
42.	రాధికాసాంత్వనము-సముఖము వేంకటకృష్ణప్పనాయకుఁడు	1. 0.0
43.	రెడ్లనాఁటి రెండు శాసనములు	0. 8.0
44.	లక్షణసారసంగ్రహము	1? 0-0
45.	విప్రనారాయణ చరిత్రము-చదలవాడ మల్లన్న	1- 0.0
46.	లౌకికన్యాయవివరణము-శ్రీమాన్ మే. వెం. రమణాచార్యులు గారు	0.12.0
47.	శతకసముచ్చయము (మొదటిభాగము)	1- 0.0
48.	,, (ద్వితీయభాగము)	1. 0.0
49.	శాసనపద్యమంజరి (మొదటిభాగము)	1. 0.0
50.	,, (ద్వితీయభాగము)	0. 8-0
51.	శివరాత్రిమాహాత్మ్యము-శ్రీనాథమహాకవి	1. 4.0
52.	షోడశకుమార చరిత్రము-వెన్నెలకంటి అన్నమయ్య	1. 0.0
53.	సర్వేశ్వర శతకము-యథావాక్కుల అన్నమయ్య	0. 4-0
54.	స్వప్నవాసవదత్త-భాసకృతి కనువాదము	1. 6.0
55.	సాంబోపాఖ్యానము-రామరాజు రంగప్పరాజు	1. 0.0
56.	సింహాసనద్వాత్రింశిక-కొఱవి గోపరాజు	1- 0.0
57.	,, (ద్వితీయభాగము)	1. 0.0
58.	ఈశావాససంహిత	0. 8.0
59.	ప్రాస్తావిక పద్యావళి	0- 8.0
60.	42-వార్షికమహాసభ-వ్యాసములు- 250 పుటలు	1- 8.0